ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఎడివిటి ఫీచర్ - శ్రీకాళహస్తి

43వ వార్షికోత్సవ

ప్రత్యేక సంచిక

మంగళవారం -8-2023



అక్షర సమరమే దీక్షగా మున్ముందుకు..!

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి. ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది.





పత్రికా రంగంలో వీరేశలింగం కొత్త ఒరవడి..!



పత్రికారచనలోనూ వీరేశలింగానికి కొత్త ఒరవడే! వివేకవర్ధని పత్రిక ద్వారా అవినీతిపరులపై యుద్ధం సాగించి వారిని హడలెత్తించాడు. సంఘంలోని ఇతర దురాచారాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి పత్రికను ఆయుధంగా వాడుకున్నాడు. 1881 డిసెంబరు 11న తమ ఇంట్లో మొట్టమొదటి వితంతు వివాహం చేశాడు. ఈ పెళ్ళి పెద్ద ఆందోళనకు దారి తీసింది. పెళ్ళికి వెళ్ళినవాళ్ళందరినీ సమాజం నుంచి వెలి వేశారు. అయినా, పట్టువదలని వీరేశలింగం తరువాతి కాలంలో సుమారు 40 వితంతు వివాహాలు జరిపించాడు. మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన జరిపిన పోరాటం చిరస్మరణీయం, ఇప్పటికీ అనుసరణీయం. ఆయన కాలక్షేపం కోసం చేసిన రచన ఒక్కటీ లేదు. అన్నీ సంఘ సంస్కరణ, ఉద్ధరణ కోసమే!

తెలుగు నాట మూఢాచారాలు, కులమత భావబేధాలూ, కుతర్క కుహనా విలువలూ రాజ్యమేలుతున్న నాటి తరుణంలో-ప్రచండ భాస్కరుడిలా ప్రభవించాడు వీరేశలింగం. పుట్టటమే సంఘసంస్కరణ కోసం పుట్టాడా అన్నట్టు జీవితమంతా ఆ దిశగా అవిరళమైన, అసామాన్యమైన కృషి చేశాడు. ఎవరు నిరసించినా, ఎందరు అవహేళన చేసినా పట్టించుకోలేదు. తాను చేస్తున్నది సమాజానికి మేలు చేసేదని బలంగా నమ్మాడు. అదిలింపులకు, బెదిరింపులు తలవొంచలేదు. అసలు సిసలు కార్యవాదిగా ముందుకు దూసుకుపోయాడు. దెయ్యాలు లేవని నిరూపిం చటం కోసం బాల్యంలోనే శ్మశానాన్ని సందర్శించిన గుండెధైర్యం తనది. పుస్తకం కొనేంత డబ్బు చేతిలో లేనప్పుడు- పూర్తి సొమ్ము సమకూరేదాకా దుకాణంలోనే కూచొని వసు చరిత్రను చదివిన జిజ్ఞాస తనది. జీవితాంతం అదే ఒరవడి.

వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో ఏట బడిలో చేరి, బాల రామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం వంటివి నేర్చుకున్నాడు. పన్నెండో ఏట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుంచి అన్ని తరగతుల్లో ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో ఏట ఎనిమిదేళ్ల రాజ్యలక్ష్మమ్మతో బాల్యవివాహం జరిగింది. పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేశాడు. చదువుకునే రోజుల్లో కేశవ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు వంటి వాటి వల్ల ప్రయోజనం లేదని, దయ్యాలు, భూతాలు వంటివి లేనేలేవని చిన్నప్పుడే బలంగా నమ్మేవాడు.

1867లో పెదనాన్న మరణంతో ప్రభుత్వోద్యోగంలో చేరాలని ప్రయత్నించాడు. కానీ లంచం ఇవ్వనిదే ఉద్యోగం రాదని తెలిసి, ఆ ప్రయత్నం విరమించాడు. కొన్నాళ్లు న్యాయవాద వృత్తి ఆసక్తి చూపినా, అందులోనూ అవినీతి, అబద్ధాలూ ప్రబలంగా ఉన్నాయని భావించి, అదీ మానుకున్నాడు. ఆఖరికి బోధనా వృత్తిని స్వీకరించాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చేయడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని పత్రికను ప్రారంభించాడు. 'సంఘంలోని అవకతవకలను ఎత్తిచూపడం, దురాచారాల నిర్మూలన, ప్రభుత్వ వ్యవస్థలో ప్రబలంగా ఉన్న అవినీతిని ఎత్తిచూపి, అవినీతిపరులను సంఘం ముందు పెట్టడం' లక్ష్యాలుగా పత్రిక నడిపాడు. ఎంతోమంది అవినీతిపరుల బాగోతాలను సోదాహరణంగా బయటపెట్టి, ఇన్వెస్టిగేషన్ జర్నలిజానికి కూడా ఆయనే తొలి అడుగు వేశాడు. తరువాత హాస్య సంజీవిని అనే హాస్య పత్రికను ప్రారంభించాడు. తెలుగులో మొట్టమొదటి ప్రహసనాన్ని ఈ పత్రికలోనే ప్రచురించాడు. కందుకూరి ఇటు సంఘ సంస్కరణకు, అటు సాహిత్య సృజనకూ సమ ప్రాధాన్యం ఇచ్చి, ఎంతో సేవ చేశారు. అనేకనేక రంగాల్లో ఆయన ప్రజ్ఞాశాలి, కార్యవాది. అందుకనే తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా పేరొందాడు. చెప్పటం కన్నా చేయటమే పనిగా పెట్టుకున్న మహా మనీషి ఆయన. స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కోసం పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు. అన్ని కులాల పిల్లలూ ఒకేచోట కూర్చొని విద్యాభ్యాసం చేసే మార్పుకు శ్రీకారం చుట్టాడు. అంటరాని కులాలుగా సమాజం దూరం పెట్టిన వారికి చదువు చెప్పడంతో పాటు పలకాబలపం, పుస్తకాలూ సమకూర్చారు. అప్పటి సమాజంలో బాలికలకు చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేస్తే- వారు కాపురాలకు పోకముందే భర్తలు మరణిస్తే- వితంతువులై అనేక కష్టనష్టాలు ఎదుర్కొనేవారు. వారికి మరొక వివాహం నిషిద్ధం. అది దురాచారమని చెప్పటమే కాదు; ఎన్నో సాహసాలకు తెగించి, విమర్శలకు తలొగ్గి వితంతు పునర్వివాహాలకు పూనుకున్నాడు వీరేశలింగం. తొలుత ఆయన వెంట నడిచిన మిత్రులు అనేకమంది తరువాత తప్పుకున్నారు. అప్పటి కుల కట్టుబాట్లకు జడిచి, వెనక్కు మళ్లారు. అయినా, వీరేశలింగం వెనుదిరిగి చూడలేదు. కుల బహిష్కరణను ఎదుర్కొన్నాడు. సామాజిక వెలిని బేఖాతరు చేశాడు. వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే దుష్ప్రచారం ఎంత చేసినా చలించలేదు. ఒకానొక దశలో వితంతు పునర్వివాహాలు చేస్తున్నప్పుడు- ఊళ్లో అందరూ సహాయ నిరాకరణ చేసినా- పనులన్నీ ఆయనా, ఆయన జీవసహచరి రాజ్యలక్ష్మమ్మ చక్కబెట్టారు. గోదావరి నది నుంచి నీళ్లు మోసి వీరేశలింగం సదాశయాన్ని నెరవేర్చటంలో రాజ్యలక్ష్మమ్మ అడుగడుగునా తోడుగా నిలిచారు.

ఆంధ్రదేశంలో ఆయనే బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజసేవ కోసం 1905లో హితకారిణి సమాజం నెలకొల్పి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశాడు. తెలుగు పండితుడిగా 25 ఏళ్ల పాటు పాటు రాజమండ్రిలో, ఐదేళ్ల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో పనిచేశాడు. 130కి పైగా గ్రంథాలు రాశాడు. అనేక సాహిత్య ప్రక్రియలకు ఆయనే ఆద్యుడు. తొలి తెలుగు నవల రాజశేఖర చరిత్రను రాశాడు. అప్పటివరకూ కథల్లో దేవుడో, రాజాధిరాజులో కథానాయకులైతే - రాజశేఖర చరిత్రలో సామాన్యుడే కథానాయకుడు. ప్రహసనాలు పేరిట సమాజంలో మూఢాచారాలను, దురాచారాల ను దుయ్యబట్టారు. తన రచనలతో ఛాందసవాదుల వాదనలను పూర్వపక్షం చేస్తూ, ఆధునిక ఆలోచనాపరుల్లో చైతన్యం నింపారు. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. పిల్లల కోసం వాచకాలు తయారు చేశాడు. ఆయన వెలువరించిన ఆంధ్ర కవుల చరిత్ర ప్రత్యేక ఖ్యాతి గడించింది. ఆయన ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉన్నా- ఎక్కడా ఏ విషయంలోనూ జాప్యం చేసి ఎరగడు. పగటివేళ సంఘ సంస్కరణ, రాత్రుళ్లు గ్రంథరచన చేసేవాడు.

సమాజం మార్పు కోరే ప్రతి ఒక్కరికీ వీరేశలింగం జీవితం ఒక పాఠ్యపుస్తకం. ఉన్న సమాజాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నప్పుడు యథాతథవాదులు, స్వార్థపరులూ అనేక రూపాల్లో ఆటంకాలు కల్పిస్తారు. అపప్రథలకు గురి చేస్తారు. అయినా, లక్ష్యపెట్టకముందుకు వెళ్లటమే- కార్యశీలుర లక్షణం. అదే వీరేశలింగం జీవిత సందేశం. **- సాహితి**

ప్రజలతో 'ప్రజాశక్తి'





'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000వ దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మథుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనులకు బాసటగా నిలుస్తోంది.

భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. ముమ్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

(బి.తులసీదాస్)

ప్రజాశక్తి తొలి సంపాదకుడు మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎస్. ద్వారకనాథరెడ్డి
శ్రీకాళహస్తి తహసీల్దారు
రూప్‌చంద్
శ్రీకాళహస్తి డిప్యూటీ తహసీల్దారు
విజయ
వి.ఆర్.ఓ రాజీవ్‌నగర్, శ్రీకాళహస్తి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
సురేంద్ర రెడ్డి
వ్యవసాయాధికారి, తొట్టంబేడు మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
సబ్ ట్రెజరీ కార్యాలయం
తొట్టంబేడు మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఆర్ డబ్ల్యు ఎస్ (డిఇఇ) కార్యాలయం
శ్రీకాళహస్తి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రొ।। షేక్ జుబేర్
(ఎస్.ఎస్.పి) ట్రావెల్స్
శ్రీకాళహస్తి.
సెల్ : 7997932904
8142367316
పి. ఖాదర్ వల్లి
SSP TRAVELS

సంక్షేమ వారధి..సేవే పరమావధి..!

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

"అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఓ వైపు..సమాజ సేవ మరో వైపు" నాణేనికి రెండు వైపులా అన్న చందాన సాగుతోంది శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాలన. ఓ వైపు వారధిగా నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూనే ఇంకో వైపు సమాజ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు. పుణ్యక్షేత్రం, అధ్యాత్మిక పట్టణం శ్రీకాళహస్తి పేరులోని ఆ పవిత్రతను, ప్రత్యేకతను మరింత ఇనుమడింపజేసేందుకు కంకణం కట్టుకున్నారు. మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన తొలినాళ్లలోనే స్వర్ణముఖి నది ప్రక్షాళనకు నడుంకట్టారు. మొత్తం రూ.24 కోట్లతో నది ప్రక్షాళన, కరకట్ట సుందరీకరణ పనులు చేపట్టారు. స్వర్ణముఖి ప్రాజెక్టు పనులు పూర్తయితే ముక్కంటి క్షేత్రం ఆధ్యాత్మికంగానూ, పర్యాటకంగానూ అభివృద్ధి చేసేందుకూ, తద్వారా శ్రీకాళహస్తిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు భగీరథ ప్రయత్నం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఆయనకు ఆయనే సాటని నిరూపించుకున్న ఘటనలు కోకొల్లలు. సాగునీరు లేక అల్లాడిపోతున్న తొట్టంబేడు మండల తెలుగు గంగ కాలువ ఎగువ ప్రాంత రైతులకు తన సొంత నిధులు రూ.1.50 కోట్లు వెచ్చించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరందించి రెండు కార్లు పంటలు పండేలా చేయడం అందుకో ఉదాహరణ. బొజ్జల 30 యేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని తాను నాలుగేళ్లలోనే చేసి చూపానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చెప్పడం వెనక ఈ కింద కనబరిచిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చూస్తే అతిశయోక్తి కాదేమోననిపిస్తుంది.

అభివృద్ధి కార్యక్రమాలు

- రూ.100 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లానులు. తద్వారా చేపట్టే ఈ ప్రాజెక్టు వల్ల కొత్త డార్మిటరీలు, విశ్రాంతి గదులు ఏర్పడతాయి. శివం-శివం(1.50 కిలోమీటర్లు) రోడ్డును పూర్తి చేయడం ద్వారా భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తొలగనున్నాయి.
- రూ.55 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్టీపీ ప్లాంట్, సబ్‌మిరబుల్ డ్యామ్‌ల నిర్మాణం. వీటి వల్ల స్వర్ణముఖిలో నీటి నిల్వ, మురుగునీటి శుద్ధి చేయడం ద్వారా నదీ పరీవాహ ప్రాంత రైతులకు సాగునీరందించే వెసులుబాటు కలుగుతుంది.
- రూ26.5 కోట్ల వ్యయంతో గిరిప్రదక్షిణ రోడ్డు. స్వామీ అమ్మవార్ల గిరిప్రదక్షిణ మార్గంలో అడ్డంకులు అధిగమించేందుకు 18 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశారు.
- రూ.25 కోట్లతో దక్షిణ కైలాస ధామం నిర్మాణం. ఎన్నో యేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న హిందూ శ్మశాన వాటిక నిర్మాణానికి రూ.25 కోట్ల వ్యయంతో దక్షిణ కైలాస ధామం పేరిట నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం రూ.2 కోట్ల వ్యయంతో ఎలక్ట్రానిక్ బర్నింగ్ ఫ్లాంట్ పనులు పూర్తయ్యాయి. శ్మశాన వాటిక రెండో దఫా పనులకు తాను ప్రకటించిన కోటి విరాళ మొత్తాన్ని ఎమ్మెల్యే అందజేయనున్నారు.
- రూ.25 కోట్ల వ్యయంతో హస్తకళల కళాశాలను స్థానిక ఏపీటూరిజం వద్ద ఏర్పాటు చేస్తున్నారు.
- రూ.12 కోట్లతో ఏరియా ఆసుపత్రి విస్తరణ. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు రూ.12 కోట్ల వ్యయంతో రెండో అంతస్తు పనులు పూర్తయ్యాయి. త్వరలో 150 పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది.
- పలు గ్రామాల్లో రూ.6.66 కోట్లతో దేవాలయాల నిర్మాణం.
- గ్రేడ్-2లో శ్రీకాళహస్తి మున్సిపాల్టీని గ్రేడ్-1లోకి తీసుకురావడం.
- ఇల్లు లేని నిరుపేదలకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 25 వేల ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించడం. ఇళ్ల నిర్మాణాలు పలు దశల్లో ఉండటం.
- ఎస్సీ, ఎస్టీల చెరువులను రూ.20 కోట్లతో అభివృద్ధి.
- గుత్తివారిపల్లి నుంచి రేణిగుంట ఎయిర్ పోర్టు వరకు రూ.23 కోట్ల వ్యయంతో వంతెన, తారు రోడ్డు నిర్మాణం.
- రౌతు సూరమాల-ఆలత్తూరు మధ్య రూ.25 కోట్ల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం.
- శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు వేయించడం.
- పీఎంజీఎస్‌వై పథకం కింద నియోజకవర్గంలో 7 రింగ్ రోడ్లు 45 కిలోమీటర్ల మేర పూర్తి.
- రూ.20 కోట్ల వ్యయంతో శ్రీకాళహస్తి-ముచ్చివోలు రోడ్డు పనులు పూర్తి.
- రూ.14 కోట్ల వ్యయంతో శ్రీకాళహస్తి పట్టణ నాలుగు మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటు.

సేవా కార్యక్రమాలు

- రూ.1.50 కోట్ల తన సొంత ఖర్చుతో తొట్టంబేడు మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు. తద్వారా 12 వేల ఎకరాలకు సాగునీరు.
- 17 యేళ్లుగా స్వామీ అమ్మవార్ల కల్యాణోత్సవంలో ఒక్కటయ్యే పెళ్లి జంటలకు (సుమారు 17 వేల జంటలు) తాళిబొట్లు పంపిణీ.
- కరోనా కష్టకాలంలో రూ.5 కోట్లు తన సొంత ఖర్చులతో నియోజకవర్గ ప్రజలకు నిత్యావసర సరుకులు, కోవిడ్ కిట్లు పంపిణీ.
- ముస్లింలకు రంజాన్ తోఫా
- నిరుపేదలు చనిపోతే వారి అంత్యక్రియలకు రూ.10 వేలు సాయం.
- పెళ్లి చేసుకునే ముస్లిం జంటలకు మేనమామ కానుకగా డబుల్ కాట్ మంచం, బీరువా, టీవీ వితరణ.
- చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ.
- నిరుద్యోగ యువతకు ఆటోలు పంపిణీ.
- విద్యార్థినీ, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ.
- పేద విద్యార్థులకు కార్పోరేట్, ప్రైవేటు స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ.
- వికలాంగులకు ట్రై సైకిళ్లు, కృత్రిమ అవయవాలు వితరణ.
- క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సహకాలు.
- జాబ్ మేళాల ద్వారా ఇప్పటి వరకు 1450 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు.
- నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమలలో 16 వేల మంది స్థానిక యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పన.
- మునీశ్వర్ అనే బాలుడి శస్త్ర చికిత్సకు రూ.17 లక్షలు ఆర్థిక సాయం.
- పదికి పైగా రక్తదాన శిబిరాలు.



పూర్తయిన గిరిప్రదక్షిణ రోడ్డు



కోవిడ్ సమయంలో నిత్యావసరాల పంపిణీ



ముస్లిం జంటలకు పెళ్లి కానుక



బంగారు తాళిబొట్లు పంపిణీ

లాజిస్టిక్స్ సంస్థల హబ్‌గా 'శ్రీసిటీ'

భారత ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' విధానం వలన తయారీ రంగంతోపాటు వివిధ సంబంధిత రంగాలు విస్తత స్థాయిలో అభివద్ధి చెందుతున్నాయి. అటువంటి విభాగాల్లో లాజిస్టిక్స్ పరిశ్రమ గణనీయంగా పెరుగుతున్నది. సరఫరా గొలుసులో లాజిస్టిక్స్ సేవలను అందించే సంస్థలు, తయారీ, ఎగుమతి, దిగుమతి వ్యాపారాల నిర్వహణలో కీలకమైన పాత్రను పోషిస్తాయి. లాజిస్టిక్స్ సంస్థలు అన్ని ఉత్పాదక రంగాలకు, ప్రత్యేకించి ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్.ఎం.సి.జి) పరిశ్రమకు ప్రధాన సేవలను అందిస్తాయి. తమ కస్టమర్ పరిశ్రమల ఉత్పత్తులను జాగ్రత్తగా నిల్వ చేయడం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు ఆ వస్తువులను సకాలంలో సురక్షితంగా రవాణా చేయడం వంటి సేవలను నిర్వహిస్తాయి.

ఈ కోవలో లాజిస్టిక్స్ సంస్థల కేంద్రంగా శ్రీసిటీ వేగంగా అభివద్ధి చెందుతోంది. దేశ, విదేశాలకు చెందిన రెండు వందలకు పైగా ప్రముఖ తయారీ సంస్థలు, వివిధ పారిశ్రామిక రంగాలలో వివిధ వస్తువులను ఉత్పత్తి చేస్తూ, శ్రీసిటీని 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మేటిగా నిలిపాయి.



నిట్సు లాజిస్టిక్స్




సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమ

ముఖ్యంగా ఆటోమొబైల్, ఏసీ, ఎఫ్.ఎం.సి.జి, ఆహార పానీయ, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమలకు కేంద్రంగా శ్రీసిటీ అవతరించింది. ఆయా పరిశ్రమలకు నమ్మకమైన లాజిస్టిక్స్ సేవలను అందించేందుకు పలు ప్రముఖ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ (3పిఎల్) సంస్థలు శ్రీసిటీలో తమ శాఖలను ఏర్పాటు చేశాయి. సమీపంలో జాతీయ రహదారి, రైలు, నౌకా, విమాన రవాణా వసతులతో మంచి స్థాన ప్రయోజనం కలిగిన శ్రీసిటీని తమకు అత్యంత అనుకూల ప్రదేశంగా ఈ సంస్థలు ఎంచుకుంటున్నాయి. దీంతో పాటు, ప్రపంచ స్థాయి మౌళిక వసతులు, సరఫరాదారులు, వినియోగదారులు ఒకే ప్రదేశంలో ఉండటం వంటి వివిధ అంశాలు ఇక్కడి వ్యాపార అనుకూల పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తున్నాయి. .


లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ కోసం ప్రత్యేక జోన్

పెరుగుతున్న భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, శ్రీసిటీలో లాజిస్టిక్స్ అండ్ వేర్ హౌసింగ్ పరిశ్రమల స్థాపనకు అనువుగా, 250 స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో 250 ఎకరాలు, దేశీయ పారిశ్రామిక జోన్‌లో 250 ఎకరాలను ప్రత్యేకంగా ఎల్ అండ్ డబ్ల్యు జడ్ జోన్ ఏర్పాటు చేసి, అవసరమైన అన్ని మౌళిక వసతులు ఏర్పరిచారు. శ్రీసిటీ పరిశ్రమలకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలోని ఇతర తయారీదారులకు సైతం నిల్వ, పంపిణీ ఇతర లాజిస్టిక్స్ సేవలను ఈ జోన్ అందిస్తున్నది.

ప్రముఖ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ (3పిఎల్) సంస్థలు

ప్రపంచ వ్యాప్తంగా లాజిస్టిక్స్, గిడ్డంగుల అవసరం పెరగడంతో ప్రముఖ సంస్థలైన సిద్ధార్థ లాజిస్టిక్స్, నిట్సు లాజిస్టిక్స్, ఇండోస్పేస్, కోల్డ్‌మ్యాన్, టి.సి.ఐ, మింమ్‌కో, డి.ఎఫ్.ఎస్, కెర్రీ ఇండెవ్ శ్రీసిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. ఈ కంపెనీలన్నీ ఉత్తమ సేవలను అందిస్తున్నాయి. ఆధునిక పరికరాలతో నిర్వహణ, ర్యాకింగ్ సిస్టమ్‌లను కలిగి వుండి అధునాతన సాంకేతికతతో ఉష్ణోగ్రత-నియంత్రిత వేర్‌హౌసింగ్ అండ్ లాజిస్టిక్ సేవలను అందిస్తున్నాయి. తయారీదారులకు ఉత్పత్తి డిమాండ్లకు అనుగుణంగా, అదనపు గిడ్డంగి వసతులను 3పిఎల్ సంస్థలు ఏర్పరచుకుంటారు. తయారీ నుండి వినియోగం వరకు ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను అందిస్తారు. వారు స్టఫింగ్, డి-స్టఫింగ్, కార్గో అగ్రిగేషన్, కస్టమ్ క్లియరెన్స్, సార్టింగ్, లేబులింగ్, ప్యాకేజింగ్ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తారు. మొత్తంగా దాదాపు 7,50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పైన పేర్కొన్న సేవలు అందుబాటులో వున్నాయి. గమనించదగ్గ ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ సంస్థలన్నీ నూటికి నూరు శాతం మురుగునీటి రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ కొరకు హరిత కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.

సిద్ధార్థ లాజిస్టిక్స్ కు 'అతిపెద్ద దిగుమతిదారు' అవార్డు



కోల్డ్ మెన్ లాజిస్టిక్స్ పరిశ్రమ

శ్రీసిటీకి చెందిన సిద్ధార్థ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 'అతిపెద్ద దిగుమతిదారు' అవార్డు దక్కింది. ఏడాదిలో సిద్ధార్థ లాజిస్టిక్స్ రూ. 1.47 లక్షల కోట్ల దిగుమతులతో పాటు రూ. 16,293 కోట్ల దిగుమతి సుంకం చెల్లించింది. సిద్ధార్థ లాజిస్టిక్స్ 2014లో శ్రీసిటీలో తన యూనిట్‌ను ప్రారంభించింది. ఇది వివిధ విదేశీ, స్వదేశీ కంపెనీలకు చెందిన డిఫెన్స్ ఏరోస్పేస్, బంగారు లోహాలు ఇంకా పలు ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పిస్తూ పెద్దఎత్తున దిగుమతులు, ఎగుమతులు నిర్వహిస్తుంది.

అత్యాధునిక గిడ్డంగి, కోల్డ్ స్టోరేజీ సామర్థ్యాలను కలిగి ఉండి, సరఫరా గొలుసును క్రమబద్ధీకరించడం, మధ్యవర్తుల పాత్రను తగ్గించడం వంటి చర్యలతో శ్రీసిటీలోని 3పిఎల్ ప్రొవైడర్లు విస్తరిస్తున్న గిరాకీకి అనుగుణంగా, సకాలంలో, సమర్థవంతమైన సేవలను అందిస్తున్నాయి.

(వళిగళం గోపి, తిరుపతి బ్యూరో)


కెర్రీ ఇండేవ్





- పూర్తి కావొస్తున్న స్టేజ్-2 పనులు
- పర్మినెంట్ క్యాంపస్‌లోకి తరగతులు

శాస్త్ర, శాంకేతిక, సైద్ధాంతిక జ్ఞాన కేంద్రంగా...

రాష్ట్రానికే తలమానికం.. తిరుపతి ఐఐటీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుపతి ఐఐటీ రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తోంది. నవ్యాంధ్రకు మొదటి ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీగా ఖ్యాతి గడిస్తోంది. చెన్నయ్ ఐఐటీ సహకారంతో 2015-16లో తిరుపతి ఐఐటిని ప్రారంభించగా అనతికాలంలోనే స్వయం ప్రతిపత్తితో ముందుకు దూసుకుపోతోంది. దేశవ్యాప్తంగా కేవలం 23 ఐఐటీలు మాత్రమే ఉండగా అందులో తిరుపతికి ఐఐటీ దక్కడం గర్వకారణం. అది కూడా ఏర్పేడు వద్ద ఐఐటీ ఇన్సిస్ట్యూట్‌ను నెలకొల్పడం మూలానా శ్రీకాళహస్తి నియోజకవర్గం జాతీయ ఖ్యాతిని కూడగట్టుకుంటోంది. హిల్ వ్యూ ప్రాంతంలో విశాలమైన 520 ఎకరాల భూమిలో నెలకొల్పుతున్న ఐఐటీ తిరుపతి పనులు శరవేగంగా సాగుతున్నాయి. రెండు దశల్లో పూర్తి కానున్న ఐఐటీ పనులు స్టేజ్-1 ఏ ట్రాన్సిట్ పర్మినెంట్ పనులు 2019లో పూర్తి కాగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు రమేష్ ఫొఖ్రియాల్, రాష్ట్ర విద్యాశాఖామాత్యులు ఆదిమూలం సురేష్‌లు స్టేజ్-1 ఎ ట్రాన్సిట్ క్యాంపస్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. 2019 ఆగస్టు-13న మొదటి స్నాతకోత్సవాన్ని జరుపుకోగా మొదటి విద్యాసంవత్సరంలో ప్రవేశించిన 104 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. వీరిలో 75 మంది పేరెన్నికైన ఐఐటీ కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించగా, మిగిలిన వారు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసిస్తుండటం గమనార్హం. అదేవిధంగా కోవిడ్ కారణంగా 2019, 2020 విద్యా సంవత్సరానికి సంబంధించిన రెండు, మూడు స్నాతకోత్సవాలను 2021లో నిర్వహించగా, 4, 5, 6 స్నాతకోత్సవాలను ఈ ఏడాదిలో నిర్వహించనున్నట్లు డైరక్టర్ సత్యనారాయణ తెలిపారు. జేఈఈ అడ్వాన్స్ పరీక్షల ప్రామాణికంగా బీటెక్, ఎంటెక్, ఎంఎస్‌సి, పిహెచ్‌డీ విభాగాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం బీటెక్‌లో ప్రవేశాలకు ఇన్సిస్టూట్ ఆహ్వానం పలుకుతోంది. కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులు నడుస్తున్నాయి. అదేవిధంగా సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాల్లో తొమ్మిది పీహెచ్‌డీ కోర్సులను ఐఐటీ ద్వారా నడపనున్నారు. ప్రస్తుతం బీటెక్, ఎంటెక్, ఎంఎస్‌సీ, పీహెచ్‌డీ విభాగాల్లో మొత్తం 1600 మంది ఐఐటీయన్లు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో 17 శాతం మహిళా విద్యార్థినులుండటం గమనార్హం.



ఐఐటీ తిరుపతి ముఖ ద్వారం



అందమైన హిల్‌వ్యూతో హాస్టల్ భవనాలు

2024 నాటికి పనులు పూర్తి

తిరుపతి ఐఐటీ పనులు 2024 నాటికి పూర్తి చేయాలని యాజమాన్యం భావిస్తోంది. స్టేజ్-2 పనులకు గాను కేంద్రం రూ.1100 కోట్లు మంజూరు చేసింది. 2024 నాటికి అన్ని పనులు పూర్తవుతాయని డైరక్టర్ సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే స్టేజ్-2 పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. అన్ని తరగతులు పర్మినెంట్ క్యాంపస్‌లలో జరుగుతున్నాయి. తిరుపతి చదలవాడ ఇన్సిస్టూషన్‌లో నడుస్తున్న తాత్కాలిక తరగతులను కూడా ఏర్పేడు వద్ద ఉన్న పర్మినెంట్ క్యాంపస్‌లకు మార్పు చేశారు. మూడో జనరేషన్‌లో భాగంగా 2015-16 ఏడాదికి దేశవ్యాప్తంగా మంజూరైన ఆరు ఐఐటీల్లో తిరుపతి ఐఐటీ ఒకటి. అయితే ఆ ఆరు ఐఐటీల్లో పూర్తి స్థాయి పర్మినెంట్ క్యాంపస్‌లో తరగతులు నిర్వహిస్తున్న ఏకైక ఐఐటీగా తిరుపతి ఐఐటీ నిలుస్తోంది.



300 మంది భోజనం చేసేలా విశాలమైన డైనింగ్ హాలు

అది తమకెంతో గర్వకారణమని డైరక్టర్ సత్యనారాయణ తెలిపారు. తిరుపతి ఐఐటీని దాదాపు 530 ఎకరాల్లో నిర్మాణం చేస్తున్నారు. ప్రస్తుతం 1600 మంది విద్యార్థులకు, 115 మంది అధ్యాపకులకు ఐఐటీ ఆశ్రయం ఇస్తోంది. అదేవిధంగా 2024 నాటికి పూర్తి స్థాయిలో ఐఐటీని విస్తరింపచేసి 2500 మంది విద్యార్థులు, 250 మంది అధ్యాపకులు, 275 మంది ఇతరత్రా సిబ్బందికి అవకాశాలు ఇవ్వనున్నట్లు ఐఐటీ తిరుపతి డైరక్టర్ సత్యనారాయణ తెలిపారు. మరో రెండు మూడు దశాబ్దాల అనంతరం పరిస్థితులకు తగ్గట్లుగా క్యాంపస్ విస్తరణ మరింత పెరుగుతుందని ఆయన అన్నారు.

పూర్తి సాంకేతికతతో క్యాంపస్ నిర్మాణం:

తిరుపతి ఐఐటీ క్యాంపస్ పూర్తి శాస్త్ర సాంకేతికతతో రూపుదాల్చుకుంటోంది. జీవవారణ శాస్త్రానికనుగుణంగా జీఎఫ్ఆర్జీ ఫ్యానెళ్లను భవన నిర్మాణాలకు ఉపయోగిస్తున్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతినకుండా చర్యలు చేపడుతున్నారు. పర్యావరణ సమతుల్యతను పాటించేలా నిర్మాణాలు చేపట్టినందుకు గాను తిరుపతి ఐఐటీ గ్రిహా, హడ్కో అవార్డులు కూడా అందుకుంది. గ్రౌండ్ ఫ్లోర్‌తో సహా 3 అంతస్తులతో కూడిన ఐదు హాస్టళ్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో హాస్టల్‌లో 150 మంది విద్యార్థులు ఉండే అవకాశం ఉంటుంది. 120 సీట్ల సామర్థ్యం ఉన్న స్టూడియో బేస్డ్ తరగతి గది, కంప్యూటర్ సైన్స్ ప్రయోగశాల, స్టాఫ్ రూమ్, రెండు వైద్యశాలలు, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రయోగపు శాలలు అందుబాటులోకి వచ్చాయి. కీలక సిబ్బందికి నాలుగు అపార్ట్‌మెంట్ బ్లాక్‌లు, ప్రధాన కార్యాలయ భవనం, ఔట్, ఇండోర్ క్రీడా మైదానం, ఆధునిక వంటగది, 500 కేవీఏ విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా ఐఐటీ తిరుపతి క్యాంపస్‌లో రూపుదిద్దుకున్నాయి.

నిధుల కొరత లేదు: సత్యనారాయణ, తిరుపతి ఐఐటీ డైరక్టర్

తిరుపతి ఐఐటీ నిర్మాణానికి నిధుల కొరత లేదు. చేస్తున్న ప్రతి పనికీ కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. ప్రస్తుతం స్టేజ్-2 పనులు పూర్తి కావచ్చాయి. 2024 నాటికి అన్ని పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. థర్డ్ జనరేషన్ ఐఐటీల్లో తిరుపతి ఐఐటీకి పూర్తి స్థాయి శాస్వత క్యాంపెస్‌లు ఉండటం, అందులోనే తరగుతులు జరుగుతుండటం నిజంగా గర్వకారణం.

ఐఐటీ క్యాంపస్ పరిసరాలు



'ఆపద్బాంధవుడు' శోభన్‌బాబు

ప్రజాశక్తి-తొట్టంబేడు: పిలిస్తే పలికే మనస్తత్వం ఆయనది..అన్నా అంటే నేనున్నానంటూ పేదలకు అండగా నిలబడే వ్యక్తిత్వం తనది..ఆపదలో ఉన్నానంటే ఆపద్భాందవుడయ్యే హృదయం ఆయనది. వైసీపీలో యువనాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మండలంలోని తాటిపర్తికి చెందిన శోభన్‌బాబునాయుడు ఆ పార్టీనిఅధికారంలోకి తెచ్చేందుకు బియ్యపు మధుసూదన్‌రెడ్డితో కలిసి శక్తివంచన లేకుండా కృషి చేశాడు. పార్టీకి చేసిన సేవలకు గాను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి శోభన్‌బాబు నాయుడు సతీమణి చెంచులక్ష్మికి ఎంపీటీసీ స్థానం ఇచ్చి గౌరవిచ్చింది. తాటిపర్తికి చెందిన శోభన్‌బాబునాయుడు యువ ప్రాయం నుంచి సామాజిక సేవా కార్యక్రమాల వెంట చురుగ్గా ఉండేవాడు. తమ పంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తనవంతు సాయమందించడం అలవాటుగా చేసుకున్నాడు. ఈ క్రమంలోనే వైసీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి నాయకత్వాన్ని మెచ్చి ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ కంచుకోటగా ఉన్న తాటిపర్తిలో వైసీపీకి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషి చేశారు. తద్వారా మధుసూదన్‌రెడ్డి గెలుపుకు కృషి చేశారు. ఆయన కృషిని మెచ్చిన గాను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎంపీటీసీ స్థానాన్ని బహుమతిగా ఇచ్చారు. 2024 ఎన్నికల్లో సైతం తాటిపర్తి పంచాయతీలో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాననీ, పేదల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యమని శోభన్‌బాబునాయుడు అన్నారు.



కాపులకు కొలువులిచ్చి ప్రాధాన్యత

బుల్లెట్ జయశ్యాం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కాపులను అక్కున చేర్చుకుని ఆదరించే వ్యక్తి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అని ట్రస్టుబోర్డు సభ్యుడు, వైసీపీ పట్టణ విభాగం అధ్యక్షుడు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ అన్నారు. శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో కాపులకు అత్యంత ప్రాధాన్యతినిచ్చి కొలువులు కట్టబెట్టిన ఏకైక వ్యక్తిగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిలిచిపోతారని కొనియాడారు. ఒక్క కాపునేతలనే కాకుండా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేయగలిగిన ధక్షత ఆయనకుందని కీర్తించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కాపులకు అన్యాయం జరుగుతోందనీ, నామినేటెడ్ పదవుల్లో వారి ప్రాధాన్యత కానరావడం లేదని పదే పదే బాధపడేవాళ్లమని చెప్పుకొచ్చారు. అయితే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కాపులకు అత్యున్నత స్థానం కల్పించి నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని అన్నారు. ప్రతిష్టాత్మక ట్రస్టుబోర్డు ఛైర్మన్ కాపు వ్యక్తి అనీ, తనకూ ట్రస్టుబోర్డు పదవి దక్కిందని గుర్తు చేశారు. ఒకానొక దశలో కాపులకు గాకుండా స్థానికేతరుడికి ముక్కంటి పీఠం అప్పగించేందుకు వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకోగా, ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కాపులకిచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఒప్పించి, ఆ జీవోను వెనక్కినెట్టిన వ్యక్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన సారథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాపు సామాజికవర్గం అన్ని విధాలా ఆనందంగా ఉందనీ, వచ్చే ఎన్నికల్లో కాపులంతా ఎమ్మెల్యే బియ్యపుమధు వెంటే ఉంటారని స్పష్టం చేశారు.



'మట్టి' వాసన వీడని గట్టి మనిషి

'గల్లా రామచంద్ర నాయుడు'



రిటైర్మెంట్ తర్వాత పూతలపట్టు మండలం 'పేటమిట్ట' గ్రామంలో నివాసముంటున్న అమర్ రాజా పరిశ్రమల వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు గారిని పలకరించడానికి వారి ఇంటికి ఇటీవల మా పార్టీ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు పెనుమల్లి మధు గారు, జిల్లా కార్యదర్శి నాగరాజు, నేను కలిసి వెళ్ళాం. 88 సంవత్సరాల నిండైన విగ్రహం... అదే ఆప్యాయత... ఏమాత్రం చురుకుదనం తగ్గలేదు... ఎదురుగా వచ్చి ఆప్యాయంగా పలకరించారు. ఇంట్లోకి తీసుకువెళ్లారు. తేనీటి సేవనం తర్వాత రామచంద్ర నాయుడు గారు తన జీవన ప్రస్థానాన్ని వివరించారు. భోజనానంతరం... ఇంత దూరం వచ్చారు... మా ఊరు చూద్దురు... రండని మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తను పుట్టి, పెరిగిన ఊరు, తను నిర్మించిన పరిశ్రమలు, స్కూలు, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర సంస్థలన్నీ దగ్గరుండి చూపారు

ప్రతిచోట, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరిస్తూ, వారి సిబ్బందికి మమ్మల్ని పరిచయం చేస్తూ, మా ప్రశ్నలకు సమాధానం చెబుతూ 88 సంవత్సరాల వయసులో మూడున్నర గంటలపాటు కంటిన్యూగా మాతో ఉన్నారు. ఈ వయసులో ఇంతటి ఓపిక, సత్తువ ఎలా ఉన్నాయని 76 సంవత్సరాల వయసున్న మా మధుగారు నాయుడి గారిని ప్రశ్నించారు. పనిలోనే నాకు విశ్రాంతి ఉందని నవ్వుతూ సమాధానమిచ్చారు.

రామచంద్ర నాయుడు గారితో నాకు 25 ఏళ్ళుగా పరిచయం ఉంది. ఆయన ఒక 'విజ్ఞాన గని' ఏ విషయమైనా సమగ్రంగా మాట్లాడగలిగిన సామర్థ్యం కలిగిన మనిషి. అధ్యయనశీలి, ఆయనతో మాట్లాడినంత సేపు అనేక విషయాలు మనం నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. ఎక్కువ సందర్భాల్లో ఆయనతో సంభాషించినా, వారి గురించి లోతుగా తెలిసిన విషయాలు తక్కువే. ఇతరులు చెబుతున్నప్పుడు విన్న విషయాలు మినహా స్వయంగా తన జీవన ప్రస్థానం గురించి వారే చెప్పినప్పుడు ఒకింత ఆశ్చర్యం కలిగింది. ఈ భేటీలో తెలుసుకున్న విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఒక మనిషి ఇంతలా చేయగలరా? ఇన్ని విజయాలు అందుకోగలరా? అనే అనుమానం కలుగుతుంది. వారు చెప్పిన విషయాల్ని మీతో వివరంగా పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ వ్యాసం రాస్తున్నాను.



చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో 'పేట మిట్ట' అనేది ఒక కుగ్రామం. 25 ఇండ్లు కూడా లేని ఒక మారుమూల గ్రామంలో గంగులప్ప నాయుడు, మంగమ్మ దంపతులకు జన్మించిన సంతానం రామచంద్ర నాయుడు. పేటమిట్ట లో హైస్కూల్ చదువు చదివిన మొట్టమొదటి వ్యక్తి ఈయనే. ఈ చదువు కోసం ఏడు మైళ్ళునడిచి స్కూలుకు వెళ్లేవారు. కాలేజీ చదువులకు ఇదే రకంగా కష్టపడ్డారు. పశువులు మేపటం నుంచి వ్యవసాయ పనులు చేయడం వరకు అత్యంత సామాన్యుడిగా జీవనం సాగించారు. స్వాతంత్ర సమరయోధుడు తవనంపల్లె మండలం 'దిగువమాఘం'కు చెందిన రాజగోపాల్ నాయుడు గారి కుమార్తె గల్లా అరుణకుమారిని వీరు వివాహం చేసుకున్నారు. రాజగోపాల్ నాయుడు తనకు ఎంతో స్ఫూర్తి నిచ్చారని చెబుతారు.

అమెరికాలో మంచి ఉద్యోగాన్ని, సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలి 49 సంవత్సరాల వయసులో... తన నేలకు ఏదో చేద్దామన్న పట్టుదలతో తిరిగి చిత్తూరు జిల్లాలో రామచంద్ర నాయుడు అడుగు పెట్టారు. ఎందుకు కొరగాని బీడు భూములను ప్రభుత్వం నుంచి పొంది 1984వ సంవత్సరంలో తిరుపతి కరకంబాడిలో కనీసం ఫోన్ సౌకర్యం కూడా లేని ప్రాంతంలో అమరరాజా పరిశ్రమని ప్రారంభించారు. తన అత్త అమరావతి, మామ రాజగోపాల్ నాయుడుల పేర్లు కలిసేలా అమరరాజను వారు స్థాపించారు. పరిశ్రమ ప్రారంభం నుంచి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నిలబెట్టారు. ప్రస్తుతం కరకంబాడి పరిశ్రమలో 6,800 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దేశ విదేశాల్లో తమ ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ, తన ప్రస్థానాన్ని విస్తరింప చేసుకుంటూ ఆయన పారిశ్రామిక రంగంలో బలమైన శక్తిగా ఎదిగారు. తన పరిశ్రమలలో ఉద్యోగులు స్థానికులే ఉండాలని నిర్ణయించుకోవటం వీరి ప్రత్యేకత.



ఆఖరుకు సాంకేతిక నైపుణ్యతను సైతం... ఏమీ తెలియని వారికి నేర్పించి, విదేశాలకు పంపి ట్రైనింగ్ ఇప్పించి మరీ స్థానికులను వినియోగించుకున్నారు. ఎంత ఇబ్బంది ఏర్పడినా బయటి వాళ్లను తీసుకొని రాలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. తరువాతి కాలంలో తనకు జన్మనిచ్చిన పేట మిట్టలో ప్లాస్టిక్ ఉపకరణాల తయారీ కేంద్రం, బోల్టులు, నట్లు తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 1100 మందికి ఇక్కడ ఉపాధి కల్పించారు. తనలాగా తన గ్రామస్తులు చదువు కోసం ఇబ్బంది పడకూడదని 'మంగళ్ విద్యాలయాన్ని' స్థాపించారు. తన తల్లి మంగమ్మ, తండ్రి గంగులప్ప నాయుడుల పేర్లు కలిసి వచ్చేలా మంగళ్ విద్యాలయాన్ని ప్రారంభించారు. మంగళ్ సీబీఎస్ఈ విద్యాలయంలో ప్రస్తుతం 2300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఇక్కడ చదువు చెబుతున్నారు. సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారు. అమ్మాయిలకు హాస్టల్ వసతి ఉంది. 'పేటమిట్ట' చుట్టుపక్కల 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల ప్రజలకు ఈ విద్యాలయం ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఇలాంటి స్కూళ్లే మరో రెండు కరకం బాడిలో, దిగువమాఘంలో నిర్వహిస్తూ ఉండడం విశేషం.

ఈ ఊర్లోనే 'మల్టీ స్కిల్' టెక్నీషియన్ సెంటర్ ఉంది. ఈ కేంద్రంలో పదవ తరగతి ఫెయిల్, పాస్ అయినవారికి ప్రతినెలా 70 నుంచి 80 మందికి అడ్మిషన్లు ఇస్తున్నారు. మూడు సంవత్సరాలపాటు ట్రైనింగ్ ఉంటుంది. స్టైఫండ్ ఇస్తున్నారు. ట్రైనింగ్ పూర్తయిన తర్వాత వీరికి తమ పరిశ్రమలలోనే ఉపాధి కల్పిస్తున్నారు. వద్దనుకున్న వారు బయట కూడా ఉపాధి పొందవచ్చు. 15 దేశాలు, దేశీయంగా కోయంబత్తూర్ లోని జీడి నాయుడు పిఎస్ జి కళాశాల, టీవీ సుందరం మోటార్స్ లాంటి అత్యున్నత స్కిల్ సెంటర్లను పరిశీలన చేసి ఈ కేంద్రాన్ని రూపొందించారు. ఐటి చెన్నైలో సైతం లేని సౌకర్యాలు ఇక్కడ ఉండటం చూసి ఐఐటి తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ గతంలో ప్రశంసించారు. ఇలాంటి మరొక కేంద్రాన్ని దిగువమాఘంలో ప్రారంభిస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఉద్యోగులుగా అమరరాజలో స్థిరపడటమే కాకుండా ప్రతి ఏడాది పది బందాలుగా ఏర్పడి అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటూ తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారు. వీరికి అవసరమైన విమాన టికెట్లు, రాను, పోను ఖర్చులు మొత్తం పరిశ్రమ నుంచే భరిస్తున్నారు. ఇప్పటికే జపాన్, చైనా, ఫిలిప్పీయన్స్, ఇండోనేషియా, సింగపూర్ తదితర దేశాల్లో వీరు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించి అవార్డులు గెలుచుకున్నారు. గత ఎన్నో ఏళ్లుగా పోటీలలో ప్రథమ స్థానం పొందుతూనే ఉన్నారు.

తన అత్తగారి ఊరు దిగువమాఘంలో అమరరాజా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమని ప్రారంభించారు. ఇందులో 85 శాతం మహిళలే ఉంటారు. 400 మందికి పైగా పని చేస్తున్నారు. తేనెపల్లి వద్ద 'గల్లా ఫుడ్స్' పరిశ్రమలో 'పల్ప్' (పండ్ల గుజ్జు) పరిశ్రమ నడుస్తున్నది. 45 దేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు చేస్తున్నారు. ఇందులో 300 మంది పనిచేస్తున్నారు. కోకా- కోలా సంస్థ 'మాజా' డ్రింక్ ఇక్కడే తయారవుతుంది. ఇక్కడి మంగళ్ ఇండస్ట్రీలో 600 మంది పని చేస్తున్నారు. బంగారుపాళెం నూనుగుండ్లపల్లి వద్ద అమర్ రాజ గ్రోత్ కారిడార్ లో ప్లాస్టిక్ కాంపోనెంట్ పరిశ్రమతో పాటు, ద్విచక్ర వాహనాలకు బ్యాటరీ తయారీ యూనిట్, ఇన్వర్టర్లకు బ్యాటరీ యూనిట్, యూపీఎస్ లకు బ్యాటరీ తయారీ యూనిట్, 4 చక్రాల వాహనాలకు బ్యాటరీ తయారీ యూనిట్లు రెండు, కాలుష్య నివారణకు బ్యాటరీ ప్లేట్ల తయారీ యూనిట్లు ఉన్నాయి. 5800 మంది ఇక్కడ పనిచేస్తున్నారు.

1984లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తిరుపతి కరకంబాడిలో పరిశ్రమ ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. నాటి నుంచి నేటి వరకు ఎవరు అధికారంలో ఉన్నా ఈ యాజమాన్యానికి సహకరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే వీరి పట్ల సానుకూలంగా వ్యవహరించడం లేదని అర్థం అయింది. ఈ కారణంగా పదివేల కోట్ల పెట్టుబడి, పదివేల మందికి ఉపాధి కల్పించే భారీ పరిశ్రమ తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాకు తరలిపోయింది. విద్యుత్ వాహనాలకు సెల్స్, బ్యాటరీలు తయారు చేసే ఈ పరిశ్రమ చిత్తూరు జిల్లాలో ఉండి ఉంటే ఇక్కడి వారికి ఎంతగానో ఉపయోగపడి ఉండేది. ప్రభుత్వాధినేత మూర్ఖత్వం కారణంగా పరిశ్రమ తరలిపోవడం బాధాకరం.


అలాగే బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమ తమిళనాడు రాష్ట్రంలోని రాణీపేటలో ప్రారంభించారు. 200 మంది ఇక్కడ పని చేస్తుంటారు. ఇవన్నీ ఒక ఎత్తయితే రామచంద్ర నాయుడు తన సొంత ఊరు 'పేటమిట్ట' ప్రజలకు చేసిన సాయం మరువలేనిది. ఒకనాడు కరెంటుకు కూడా నోచుకోని కుగ్రామం... నేడు పట్టణంగా మారిపోయింది. సొంతంగా పంచాయతీ ఏర్పడింది. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అన్ని హంగులు కల్పించడంతో పది పడకల ఆసుపత్రిగా మారింది. ఆసుపత్రి అంటే తెలియని పేటమిట్ట గ్రామానికి చుట్టుపక్కల 50 గ్రామాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు.

ఈ చిన్న గ్రామంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారు. ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు ఉన్నాయి. మంచి స్కూలు ఉంది. ఆలయం, కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుతున్నది. 24 గంటలు మంచినీళ్లతో ఆ గ్రామ రూపురేఖలే మారిపోయాయి...తాను పుట్టిన ఇంటిని రామచంద్ర నాయుడు చూపుతూ గల్లా కుటుంబీకులు 16 మంది ఈ ఇంట్లోనే పురుడు పోసుకున్నారని ఓ పాత పాడుబడ్డ ఇంటిని చూపారు. ఆ ఇంటిని పదిలపరుస్తూ ఓ జ్ఞాపకంగా మార్చబోతున్నట్టు చెప్పారు.

గ్రామం చుట్టూ... నీటి వధాను అరికట్టడానికి, వర్షపునీటిని సైతం వినియోగించుకోవడానికి చెక్ డ్యామ్ లను నిర్మించారు. పైన పేర్కొన్నవి.. ఏవీ... ప్రభుత్వానికి సంబంధం లేకుండా తమ సొంత నిధులతో గ్రామానికి నాయుడు ఖర్చు చేశారు. 'పేటమిట్ట' లోని ప్రతి ఇంటిలో ఇప్పుడు ఉద్యోగులు, ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులు, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు, చదువుకుంటున్న వారు అనేకమంది ఉన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఒక ఉన్నత స్థానానికి ఎదిగిన ఓ మనిషి .... చేసిన కృషి ఫలితంగా 'పేటమిట్ట' గ్రామం అంతర్జాతీయంగా ప్రశంసలు పొందుతున్నది. ఈ ఫలితాలను చూస్తుంటే తనకు ఎంతో సంతోషం కలుగుతుందని రామచంద్ర నాయుడు గారు చెప్పుకొచ్చారు.

వేలకోట్ల పారిశ్రామిక సామ్రాజ్యానికి అధిపతిగా...మాజీ మంత్రికి భర్తగా...ఓ పార్లమెంటు సభ్యుడికి తండ్రిగా...కించిత్ గర్వం కూడా ఎక్కడా ఆయనలో తొణికిసలాడదు. పైగా.... పేటమిట్టకు మేము వెళ్లే సమయానికి 'పండుగాడ'ని తన చిన్ననాటి స్నేహితునితో రామచంద్ర నాయుడు ముచ్చటిస్తున్నారు. తనకంటే వయసులో చిన్నయినా.. పండూ అనే పెద్దాయన ఈయనకంటే పెద్ద మనిషిలా కనిపించారు. ఏమీ చదువుకోని 'మామూలు మట్టి మనిషిలా' ఉన్న ఆయనతో ఈయన ఎంతో ఆత్మీయంగా మాట్లాడటం కనిపించింది. తను ఏ స్థాయిలో ఉన్నా తన మట్టి వాసనను మర్చిపోకుండా ఇప్పటికీ ప్రతిరోజూ వాకింగ్ కు వెళ్లటం... తన చిన్ననాటి స్నేహితులతో మాట్లాడటం... ప్రతి ఇంటితో సంబంధం కలిగి ఉండడం... వాకింగ్ కి వెళ్లి తమ 'పశువులు కొట్టం' దగ్గర కాలక్షేపం చేసే గల్లా రామచంద్ర నాయుడు లాంటి మనుషుల అవసరం ఈ సమాజానికి ఎంతగానో ఉంది...

(కందారపు మురళి, సిపిఎం నేత, తిరుపతి)





నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే



ప్రజాశక్తి-తొట్టంబేడు : మండలంలో పేద వాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తొలి విడత, రెండో విడత కలిసి 43 ఎకరాల్లో 1480 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మం జూరు చేశారు. ప్రజా ప్రతినిధులను దగ్గర పెట్టుకొని వారి సమక్షంలో అధికా రుల ద్వారా నిరుపేదలను గుర్తించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇంటి స్థలాలు మంజూరు చేసి సొంత ఇల్లు నిర్మిస్తున్నారు. దాదాపు మండలం లో 70 శాతం పైగా జగనన్న ఇళ్ల నిర్మా ణాలు పూర్తయినట్లు అధికారులు తెలుపు తున్నారు. నిలువ నీడ లేకుండా ఉండిన నిరుపేద గుండెల్లో వైసీపీ నిలిచిపో యిందని ఎమ్మెల్యే తెలిపారు.












పేదలకు అందుబాటులో

బొల్లినేని..!



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: ఒకప్పుడు పంచాయతీలో ఎవరికి కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకొచ్చే వ్యక్తి ఇప్పుడు నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నాను అంటూ ముందుకొచ్చే మొట్టమొదటి వ్యక్తి రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు. దొరస్వామి నాయుడు, లీలావతమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో మొదటివాడు జగన్నాథం నాయుడు. ఈయన 1972 మార్చి 19వ తేదీన రాచగున్నేరి గ్రామంలో జన్మించారు. ఈయన విద్యాభ్యాసం ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఆయన స్వగ్రామమైన రాచగున్నేరి ప్రాథమిక పాఠశాలలో, 6 నుంచి 7 వరకు కాపుగున్నేరి పాఠశాలలో, 8 నుంచి 10 వరకు శ్రీకాళహస్తి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించారు. ఈయన తండ్రి దొరస్వామినాయుడు ఒక మిలటరీ అధికారి అయినప్పటికీ ఈయన చిన్న వయసు నుంచే ఎవరిపైనా ఆధారపడకుండా 18 ఏళ్లకే తిరుపతిలో సొంతంగా చిన్నపాటి దుకాణంతో తన వ్యాపారం ప్రారంభించి నేడు శ్రీకాళహస్తి పట్టణంలోని వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. ఈయనకు భార్య కళావతి.. కుమారుడు తారకరామారావు ఉన్నారు. చిన్న వయసు నుంచే జగన్నాథం నాయుడుకు పేద ప్రజలన్నా.. కష్టపడి పనిచేసి బతికే వారన్నా ఎంతో గౌరవం. అటువంటి వారికి తన వంతు సాయం చేయాలన్న ఆలోచన కలిగి ఉన్న వ్యక్తి. పేద ప్రజలకు అండగా ఉండాలన్నా.. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నా రాజకీయాల్లో ఉంటే ఎన్నటికీ పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం కలుగుతుందనే ఆలోచనతో 2013లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున రాచగున్నేరి సర్పంచ్‌గా పోటీ చేసి ఎవరూ ఊహించని మెజార్టీతో విజయం సాధించారు. సర్పంచ్‌గా పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. నియోజకవర్గంలో సుమారు 50 దేవాలయాలకు పైగా నిర్మాణాలకు తనవంతు ఆర్థిక సాయం అందించి తన దైవ భక్తిని చాటుకున్నారు. తన సొంత ఖర్చుతో రాచగున్నేరి, చటర్జీ నగర్, బ్రహ్మంగారిమఠం, ఎస్టీ కాలనీ చుట్టుపక్కల గ్రామాలకు సుమారు రోజుకు 15 వేల లీటర్ల మంచినీటిని ఉచితంగా అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. గత ఏడాది పొడవునా అన్నదానం చేస్తున్నారు.

















తాగునీటిపై ప్రత్యేక దృష్టి



సర్పంచ్ వెంకటేశ్వర్లునాయుడు



ప్రజాశక్తి-తొట్టంబేడు: పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు లింగమ నాయుడుపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయుడు అన్నారు. పంచాయతీ ఏర్పడ్డనాటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారా యని, అయినా ఎవరూ తాగునీటి సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం చూపలేదన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హయాంలో పంచాయతీలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవచూపారంటూ కొనియాడారు. పంచాయతీలోని దొమ్మరపాళెంకు తాగునీటి సమస్య వెక్కిరిస్తోందన్నారు. పాలకులు మారుతున్నారే తప్ప పరిష్కారం మాత్రం చూపలేదన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఏడు బోర్లు వేశామని గుర్తు చేశారు. అయినా నీరు పడకపోవడంతో తన సొంత బోరు నుంచి తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి దొమ్మరపాళెం వాసులకు తాగునీటిని అందిస్తున్నామని చెప్పారు. పైపులైన్ ఏర్పాటుకు మండల గ్రాంట్ నుంచి నిధులు మంజూరయ్యేలా ఎమ్మెల్యే చొరవచూపారన్నారు. పంచాయతీ వ్యాప్తంగా రూ.10 లక్షలతో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. కజారియా సహకారంతో లింగమనాయుడుపల్లికి ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రూ.1.50 లక్షలు ఖర్చు చేసి వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. నిత్యం పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామంలో మొదటి దఫా కింద 50 జగనన్న ఇళ్లు మంజూరు కాగా.. 25 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. రెండో దఫా కింద మరో 40 ఇళ్లు రానున్నాయని వివరించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సహకారంతో లింమగనాయుడుపల్లి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు.



బహుముఖ ప్రజ్ఞాశాలి.. 'కయ్యూరు'



కళా, భాషా సేవకుడిగా రాణింపు

బహుముఖ ప్రజ్ఞాశాలి కయ్యూరు.. వృత్తి ఉపాధ్యాయుడు, ప్రవృత్తి కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడుగా కయ్యూరు బాలసుబ్రమణ్యం సాహిత్యంతో తెలుగు భాషా సేవ చేస్తున్నారు. అలతి పదాలతో, సరళంగా ఆబాల గోపాలానికి అర్థమయ్యే భాషతో, తనదైన శైలి అక్షరాలతో తెలుగుతల్లికి కవన నీరాజనం చేస్తున్నారు. ఆయన రాసిన బాలకిరణాలు, మనో కెరటాలు, అక్షర సమరం కవితా సంపుటిలు అందరి మన్ననలను పొందాయి.

తొట్టంబేడు మండలంలోని దిగువ సాంబయ్యపాలెం ప్రాథమికపాఠశాలలో సెకండరీగ్రేడు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బాలు వివిధ కార్యక్రమాలలో పిల్లలచే తెలుగు తల్లి, కవుల వేషాధారణలతో తెలుగు భాషా వైభవాన్ని పిల్లల్లో కల్పిస్తున్నారు. ఆకాశవాణి రేడియో కార్యక్రమంలో అనేకసార్లు కవితలను పఠనం చేస్తూ అందరి ప్రశంసలను పొందాడు. అనేక కవి సమ్మేళనాలలో పాల్గొంటూ తెలుగు భాషపై మమకారాన్ని చాటి చెపుతున్నారు. ఎమ్.ఎ. తెలుగు లిటరేచర్ చేసిన ఈయన పిల్లలో తెలుగు భాష, కళల పట్ల మక్కువ పెంచడానికి "బాలరంజని" సాహితీ సాంస్కృతిక చిత్తూరు జిల్లా శాఖను ఏర్పరచి ముందు తరాలకు తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేసేందుకు కృషి చేస్తున్నారు. 500 పైగా కవితలు, 20 కథలు వివిధ పత్రికలలో అచ్చై అందరి మన్ననలను పొందాయి. అంతేకాక ఉపాధ్యాయ రంగంలో ఆయనందించిన ఉత్తమ సేవలకు గాను జిల్లా విద్యాశాఖ నుండి రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. మిమిక్రీ, వెంట్రిలాక్విజంతో వందల కార్యక్రమాలతో 'మిమిక్రీ బాలు' గా అందరిచే ప్రశంసలందుకున్నారు. చిన్నారులచే చిత్రాలు గీయిస్తాడు. పద్యాలు, కథలు చెప్పిస్తూ ,నాటికలు వేయిస్తూ, పిల్లల్లో దేశ భక్తిని రగిలిస్తూ అటు సాహిత్య సేవలో, ఇటు కళా సేవలో రాణిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్నారు. పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.





అందుకున్న పురస్కారాలు

1.సహస్ర కవిమిత్ర - తెలుగు కవితా వైభవం(హైదరాబాదు)
2.ఉగాది పురస్కారం -తెలుగు రక్షణ వేదిక(హైదరాబాదు)
3.బాలమిత్ర పురస్కారం -బాలరంజని(గుంటూరు)
4.సాహితీ శిరోమణి -శ్రీ వరసిద్ధి కళాక్షేత్రం(చిత్తూరు)
5.తెలుగు భాషా పురస్కారం -తెలుగు సాహితీ సాంస్కృతి సంస్థ(పలమనేరు)
6.సంక్రాంతి పురస్కారం -స్పందన సంస్థ(పూడి)
7.కుప్పం రెడ్డమ్మ పురస్కారం -చిత్తూరు
8. భగవాన్ బుద్ధ -కేంద్ర దళిత సాహిత్య అకాడమి(న్యూ డిల్లీ)
9.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-చిత్తూరు జిల్లా
10.మిమిక్రీ బ్రహ్మ,మిమిక్రీ ప్రపూర్ణ -శ్రీ వరసిద్ధి కళాక్షేత్రం(చిత్తూరు)
11. కళారత్న, గురుదేవోభవ -వే ఫౌండేషన్(తిరుపతి)
12.బహుముఖ ప్రజ్ఞాశాలి -పీపుల్స్ యూత్ ఆర్గనైజేషన్(చిత్తూరు)
13. జ్యోతిరావు పూలే పురస్కారం -తిరుపతి
14.అక్షర క్రాంతి పురస్కారం -హైదరాబాద్
15.బాల సాహితీ మిత్ర -తిరుపతి
16.ఆచార్య పురస్కారం -రాజ మహేంద్రవరం
17.సాహితీ ప్రవీణ -తిరుపతి
18.సి.నారాయణ రెడ్డి పురస్కారం-కరీంనగర్
19.ఎ.పి.జె.అబ్దుల్ కలాం పురస్కారం -తిరుపతి
20.కాళోజి పురస్కారం
21.పింగళి వెంకయ్య పురస్కారం

- ఎ.కామేష్, శ్రీకాళహస్తి

అందరి సహకారంతో తొట్టంబేడును అభివృద్ధి చేస్తా

మండలాధ్యక్షురాలు ఉన్నం నిర్మల

ప్రజాశక్తి- తొట్టంబేడు: విమర్శలకు వివాదాలకు చోటు లేకుండా అన్ని విధాలా అభివద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవనాయుడు అన్నారు. పొయ్యి పంచాయితీ నుంచి ఎంపీటీసీగా ఎన్నికై ఆమె ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని 27 పంచాయతీల అభివద్ధిపై దష్టి సారిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సహకారంతో తొలిసారి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో మండలాన్ని అభివద్ధి చేయకుండా ఆయా గ్రామాల్లోని సమస్యలను ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నాయకులు వదిలేస్తారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మండలాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ దళిత, గిరిజన కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి కాలనీలను అభివద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని అన్ని విధాలా అభివద్ధి చేసేందుకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి సూచనలతో చక్కని ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. మండల కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల సమస్యలను పరిష్క రిస్తామన్నారు. జగనన్న పాలనలో గ్రామాలన్నీ అభివద్ధి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వమే సచివాల యాలను ఏర్పాటు చేసి 90 శాతం సమస్యలను



పరిష్కరిస్తుందని తెలిపారు. ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన తొలిసారి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. అవినీతికి చోటు లేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ముఖ్యంగా దళితవాడల అభివద్ధికి సర్పంచులు, ఎంపీటీసీలతో చర్చించి వెంటనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చియ్యవరం, ఇలగనూరు, శివనాదపాలెం, సాంబయ్యపాలెం వంటి పంచాయతీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రానున్న రోజుల్లో మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే సలహాలతో మండలాన్ని జిల్లాలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు.



71 ఏళ్ల అసెంబ్లీ..

చరిత్రకు సాక్ష్యం..'శ్రీకాళహస్తి'

- ఆధ్యాత్మికంగా.. రాజకీయంగా ప్రత్యేకత
- ఏపీకి తొలి ముఖ్యమంత్రినిచ్చింది..శ్రీకాళహస్తినే..
- వారసత్వానికి పెద్దపీట..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నిత్యం శివనామస్మరణలతో మార్మోగే శైవ క్షేత్రం..ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం..వాయులింగేశ్వరుడి కొలువుదీరిన సద్యోముక్తి క్షేత్రం..శివుడి కోసం కంటినే దానం చేసిన కన్నప్ప నడయాడిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తికి ఆధ్యాత్మికంగానే కాకుండా రాజకీయంగానూ..మహా చరిత్ర ఉంది. చోళ రాజులు, పాండ్య రాజులు, యాదవులు, విజయనగర మహాసామ్రాట్టులు పాలించిన నేల. క్విట్ ఇండియా ఉద్యమం, మహాత్ముడి పిలుపుమేరకు సత్యసాధన పురజన సంఘ స్వాతంత్ర్య ఉద్యమాలు ఇక్కడనుంచే పుట్టాయి. స్వాతంత్ర్యం అనంతరం రైతు ఉద్యమాలు, కమ్యూనిష్టు ఉద్యమాలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవయ్యనుఅందించిన ఘనత శ్రీకాళహస్తికే దక్కుతుంది. శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడి ఈ సాధారణ ఎన్నికల అనంతరం 68 యేళ్లు పూర్తి చేసుకుంది. శ్రీకాళహస్తి అసెంబ్లీకి మొత్తం 19 సార్లు ఎన్నికలు నిర్వహించగా ఎనిమిది సార్లు కాంగ్రెస్, ఒకసారి కాంగ్రెస్ ఐ, ఏడు సార్లు టీడీపీ, రెండు సార్లు ఇండిపెండెంట్లు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైసీపీ విజయదుంధుబి మోగించింది.

ఏపీకి తొలి ముఖ్యమంత్రినిచ్చిన నేల



బలరామిరెడ్డి

స్వాతంత్ర్యం అనంతరం ఉమ్మడి తమిళనాడు నుంచి ఏపీ విడిపోయిన అనంతరం 1952లో శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడింది. 1952లో నిర్వహించిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అద్దూరు బలరామిరెడ్డి తన సమీప ప్రత్యర్థి టీవీరావు(కేఎల్‌పీ)పై గెలుపొంది శ్రీకాళహస్తి అసెంబ్లీకి తొలి ఎమ్మెల్యే అయ్యారు. అయితే అనంతపురంలో పోటీ చేసిన నీలం సంజీవరెడ్డి తన బంధువు నాగిరెడ్డి చేతిలో ఓటమి పాలు కావడంతో 1953లో అద్దూరు బలరామిరెడ్డి రాజీనామా చేశారు. అనంతరం ఏర్పడ్డ ఉప ఎన్నికల్లో నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేసి పీసీఎస్‌నాయుడు(ఇండిపెండెంట్)పై గెలుపొందారు. అనంతరం ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. 1954లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో సింగారయ్య కాంగ్రెస్ తరపున పోటీచేసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి సోమయ్యపై గెలుపొందారు. తిరిగి 1955లో జరిగిన ఎన్నికల్లో నీలం సంజీవరెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి సీపీఐ అభ్యర్థి బీవీరెడ్డిపై గెలుపొందారు. ఇలా రెండు సార్లు శ్రీకాళహస్తి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన నీలం సంజీవరెడ్డి ఏపీకి తొలి ముఖ్యమంత్రిగా, లోక్ సభ స్పీకర్‌గా, రాష్ట్రపతిగా పలు అత్యున్నత పదవులను అధిరోహించడం గమనార్హం.

వారసత్వానికే పెద్దపీట



నీలం సంజీవరెడ్డి

'శ్రీకాళహస్తి రాజకీయాలు గెలిస్తే..దేశ రాజకీయాలు గెలవచ్చన్నది నానుడి'. ఇక్కడ నాయకులు, ప్రజలు రాజకీయ చతురులని పేరు. ఈ నేపథ్యంలోనే అనంతపురానికి చెందిన నీలం సంజీవరెడ్డి శ్రీకాళహస్తిలో పోటీ చేసి ఎమ్మెల్యేగా పోటీ చేయడం, ఆపై ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం గమనార్హం. 1962 ఎన్నికల తర్వాత వారసత్వ రాజకీయాలే శ్రీకాళహస్తిని శాసిస్తూ వస్తున్నాయి. 1962 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అద్దూరు బలరామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి కమ్యూనిస్టు నేత వెంకటప్పయ్యపై గెలుపొందారు. 1967లో బొజ్జల గంగసుబ్బరామిరెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి బలరామిరెడ్డి(కాంగ్రెస్)పై గెలుపొందారు. 1972 ఎన్నికల్లో బలరామిరెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గంగసుబ్బరామిరెడ్డిపై గెలుపొందారు. 1974లో ఉప ఎన్నిక అనివార్యం కావడంతో బలరామిరెడ్డి కుమారుడు దశరథరామిరెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఇండిపెండెంట్ అభ్యర్థి గౌతు లచ్చన్నపై గెలుపొందారు. 1978 ఎన్నికల్లో కాంగ్రెస్‌ఐ తరపున పోటీ చేసిన సుబ్రమణ్యంనాయుడు జనతాపార్టీ అభ్యర్థి తాటిపర్తి చెంచురెడ్డిపై గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో దశరథరామిరెడ్డి టీడీపీ తరపున పోటీ చేసి ఇండిపెండెంట్ అభ్యర్థి తాటిపర్తి చెంచురెడ్డిపై గెలుపొందారు. అప్పుడు ఏర్పడ్డ రాజకీయ సంక్షోభంలో సీఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేయడంతో ఓ సామాన్యుడు సత్రవాడ మునిరామయ్య టీడీపీ టిక్కెట్టుపై పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చెంచురెడ్డిపై అనూహ్యంగా గెలుపొందారు. 1988లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన చెంచురెడ్డి టీడీపీ అభ్యర్థి శ్రీరామమూర్తిపై గెలుపొందారు. 1989 ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి చెంచురెడ్డిపై గెలుపొందారు. 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గోపాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి చదలవాడ కృష్ణమూర్తిపై గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి సత్రవాడ మునిరామయ్యపై గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికల్లో తన శిష్యుడు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్సీవీనాయుడు చేతిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(టీడీపీ) ఓడిపోయారు. 2009లో జరిగిన ఎన్నికల్లో ఎస్సీవీనాయుడు(కాంగ్రెస్)పై గెలిచి బదులు తీర్చుకున్నారు.




మధుసూదన్‌రెడ్డి



బొజ్జల గంగ సుబ్బరామిరెడ్డి



బొజ్జల గోపాలకృష్ణారెడ్డి



చెంచురెడ్డి



దశరథరామిరెడ్డి



సత్రవాడ మునిరామయ్య



ఎస్సీవీ నాయుడు



ఉన్న సుబ్రహ్మణ్యంనాయుడు

72వ ఏట ఎమ్మెల్యే ఎవరో..?

2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డిపై విజయం సాధించి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిపై వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి చారిత్రక విజయం సాధించారు. దాదాపు 40 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొంది శ్రీకాళహస్తి అసెంబ్లీ ఫలితాల్లో అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. తద్వారా 2014 ఎన్నికల్లో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకున్నారు. వచ్చే ఏడాది(2024)కి శ్రీకాళహస్తి అసెంబ్లీ చరిత్రకు 72 ఏళ్లు నిండుతాయి. మరి 72వ ఏట శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థానానికి కాబోయే ఎమ్మెల్యే ఎవరనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే(వైసీపీ) బియ్యపు మధుసూదన్‌రెడ్డి మరో సారి విజయం సాధించి తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటారా..? లేక గత ఎన్నికల్లో మధుసూదన్‌రెడ్డి చేతిలో ఓడిన ప్రతిపక్ష నేత(టీడీపీ) బొజ్జల సుధీర్‌రెడ్డి 2024 ఎన్నికల్లో విజయం సాధించి బదులు తీర్చుకుంటాడా..? అన్నది వేచి చూడాలి మరి. ప్రస్తుత శ్రీకాళహస్తి రాజకీయ పరిస్థితుల్లో వీరిరువురికి గెలుపు అంత సులభమేం కాదు. నియోజకవర్గంలో అత్యధిక ఓట్లున్న వన్నెకుల క్షత్రియులను, కాపులను, ఎస్సీలను సిట్టింగ్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పదువులిచ్చి తనవైపు తిప్పుకోగా, ప్రతిపక్ష నేత సుధీర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకుని శ్రీకాళహస్తి రాజకీయాల్లో కాక రేపారు. ఇక మరో ప్రత్నామ్నాయ రాజకీయ పార్టీలుగా ఉన్న బీజేపీ, జనసేనలు తమ అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో బరిలోకి దింపుతాయా..? వారు గెలుస్తారా..? అన్నది అంత సులభంగా తేలే అంశం కాదు. మరి శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థానానికి కాబోయే ఎమ్మెల్యే ఎవరనేది తెలుసుకోవాలంటే 2024 ఎన్నికల వరకు ఆగాల్సిందే మరి.

మనసున్న నేత వాసుదేవనాయుడు



ప్రజాశక్తి-తొట్టంబేడు

పిలిస్తే పలికే మనస్తత్వం ఆయనది..అన్నా అంటే నేనున్నానంటూ పేదలకు అండగా నిలబడే వ్యక్తిత్వం తనది.. రాజకీయాలు, రాగాద్వేషాలకతీతంగా న్యాయం పక్కన నిలబడే నైజం ఆయనకే సొంతం. రాజకీయ నాయకుడిగా, కాంట్రాక్టర్‌గా, సామాజిక సేవా కార్యకర్తగా నిరంతరం ప్రజల్లో ఉంటాడు..ఆయనే తొట్టంబేడు మండలం వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఉన్నం వాసుదేవనాయుడు. మండలంలోని పొయ్య గ్రామానికి చెందిన ఉన్నం వాసుదేవనాయుడు నిరంతరం ప్రజా సేవకుడిగా సేవలందిస్తున్నారు. మనసున్న నేతగా ప్రజాదరణ పొందారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు అండగా నిలుస్తున్నారు. దాదాపు 35 యేళ్ళుగా రాజకీయాల్లో ఉన్నా ఎప్పుడూ రాజకీయ పదవులు ఆశించని వ్యక్తి. ఆసాంతం వైసీపీ అండగా నిలబడ్డ నిఖార్సయిన కార్యకర్త. మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై అభిమానంతో జగన్ కొత్తగా ఏర్పాటు చేసిన వైసీపీలో చేరారు. అప్పటి నుంచి అలుపెరగని సైనికుడిలా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయినా టీడీపీ కంచుకోటగా ఉన్న తొట్టంబేడులో మార్పు తీసుకురాగలిగారు. ఆ తదనంతరం మరింత పట్టుదలగా పనిచేసి 2019లో వైసీపీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి నమ్మిన భంటుగా టీడీపీ కంచుకోటను బద్దలు కొట్టి కీలక ఆధిక్యం రావడానికి పాటుపడ్డారు. పేరుకు అధికారపార్టీలో ఉన్నా ఆయన సాధారణ వ్యక్తిగానే చెలామణి అవుతారు. పార్టీకి ఆయన చేసిన సేవలకు గాను ఆయన సతీమణి ఉన్నం నిర్మలమ్మను ఎంపీపీ పదవితో సత్కరించారు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి. పార్టీలతో సంబంధం లేకుండా సమస్యంటూ ఎవ్వరొచ్చినా వారికి న్యాయం చేస్తూ ముందుకెళ్లడం ఆయన నైజం. అధికారం శాస్వతం కాదనీ, చేసిన మంచే శాస్వతమన్న మనస్తత్వం ఆయనది. ఆ మంచితనాన్నే కొందరు అలుసుగా చేసుకుని పార్టీలో ఆయన అస్థిత్వాన్ని దెబ్బతీయాలని చూసినా ఎక్కడా తొణకలేదు..బెణకలేదు. ఆ క్రమంలో స్వయానే ఎమ్మెల్యేతోనే విబేధాలొచ్చినా ధైర్యంగా నిలబడి తన నిజాయితీని నిరూపించుకున్నారు. పార్టీ పట్ల తనకున్న వీరాభిమానాన్ని చాటుకున్నారు. చివరకు నియోజకవర్గ అధినేతకు దగ్గరయ్యారు.





అభివృద్ధి పథంలో తొట్టంబేడు

- ప్రజల గుండెల్లో నిలిచిన ఎమ్మెల్యే



ప్రజాశక్తి -తొట్టంబేడు: గత 30 ఏళ్లుగా అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నడూ రైతులకు శాశ్వత పరిష్కారం చూపడంలో శ్రద్ధ తీసుకోలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఆయన ఆలోచన మొత్తం నియోజకవర్గాన్ని అభివద్ధి చేసే దిశగా పనిచేస్తున్నారు. రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో వెనకంజ వేసేది లేదంటూ పేర్కొంటున్నారు . ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలంలో ఎన్నికల సమయంలో పాదయాత్ర చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూ దన్‌రెడ్డికి రైతులు తమ సమస్యలు విన్నవించుకున్నారు. అయితే ఆయన వారి సమస్యలను అలా వినడం.. ఇలా వదిలేయ డం అనుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానా లను తూచా తప్పకుండా ఆయన మండలం లోని రాంపట్లపల్లి, కొండరాజుపల్లి, కాస రం, పిల్లమేడు, లింగమనాయుడుపల్లి, కొత్త కన్నలి ,పెద్ద కన్నలి, కన్నలి, సింగమాల, కొమ్మన గుంట , పొయ్యి నుంచి పరిసర గ్రామాలకు తొట్టంబేడులో ఉన్న తెలుగు గంగ కాలువతో చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకంతో నీటిని అందిస్తామని అప్పట్లో ఇచ్చిన మాటను గెలిచిన వెంటనే నిలబె ట్టుకున్నారు. రూ.60 లక్షలతో తన సొంత నిధుల వెచ్చించి ఎత్తు పోతల పథకాన్ని పూర్తిచేసి పాదయాత్ర ద్వారా ప్రారంభించి ఆయా గ్రామాలకు నీరు అందించి అన్నదాతల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఇక రాంబట్లపల్లి చెరువు రెండు కోట్లతో ఎత్తిపోతల పథకంతో నీరు అందించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజలు వారి సమస్యను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం గమనార్హం.













స్పందన వినతులకు సత్వర పరిష్కారం



ప్రజాశక్తి-తొట్టంబేడు: ప్రతి సోమవారం స్పందనలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు మండల తహశీల్దార్ సుధీర్‌రెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో 11 వేలకు పైగా అర్జీలకు పరిష్కారం చూపామంటూ హర్షం వ్యక్తం చేశారు. మండలంలో రెవెన్యూ సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది సాయంతో సమస్య ఏదైనా రోజుల వ్యవధిలో పరిష్కారమయ్యేలా ప్రతి సోమవారం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నెలకొన్న భాగ పరిష్కార సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియ ప్రారంభమైందని, ఇప్పటి వరకు 9 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా.. రైతులకు ధ్రువీకరణ పత్రాలు త్వరలో అందజేయనున్నట్లు చెప్పారు. అయితే భూముల రీసర్వేపై కొందరు రైతులకు అవగాహన లేకపోవడంతో అడ్డుకుంటున్నారని, ఒకసారి రీ సర్వే ప్రక్రియ పూర్తయితే మన భూమి వివరాలు మన చేతుల్లోనే ఉంటాయన్నది రైతులు గ్రహించాలన్నారు. రాడార్ వ్యవస్థతో చేపడుతున్న ఈ సర్వే కారణంగా రైతుకు తన భూమి హద్దులు, పద్దులు అన్నీ పక్కాగా తెలుస్తాయని, ఎలాంటి అపోహలకు పోకుండా రీ సర్వేకు సహకరించాలని సూచించారు. మ్యుటేషన్ల ప్రక్రియ సాగుతోందని, అన్ని అధారాలుంటేనే ఫైళ్లు ముందుకు కదులుతాయని స్పష్టం చేశారు. ప్రతి పేదోడి సొంతింట కల పేరిట నిర్మితమవుతున్న జగనన్న కాలనీలకు రెవెన్యూశాఖ తరపున సంపూర్ణ సహాయ సహకారాలందిస్తున్నామని, స్థల సమీకరణ, మౌలిక వసతుల కల్పనలో భాగస్వాములవుతున్నట్లు వివరించారు. జగనన్న హౌసింగ్ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు విషయంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా పొజిషన్ సర్టిఫికేట్లను రోజుల వ్యవధిలోనే అందజేస్తున్నామని వివరించారు.

చలం నిత్య సంచలనం..!

సామాజిక రుగ్మతలకు 'చలం' చికిత్స

బతికినంతకాలం ఒకరికి ఉపయోగపడటం మానవత్వం..మరణించినా కూడా పరులకు ఉపయోగపడటం దైవత్వం..సూర్యచంద్రులున్నంత వరకు మనిషికి మరణం లేదు..పంచభూతాలున్నంత వరకు మనిషి ఆశయాలకు చావేలేదు..అన్న సిద్ధాంతాలను నమ్మిన వ్యక్తి డాక్టర్ ఏబీవీ చలం. ఫ్యూడల్ వ్యవస్థ బలంగా ఉన్న ఆరోజుల్లో కులవివక్ష, వెట్టిచాకిరి, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడి డాక్టర్ చలం..నిత్య చలనమయ్యారు..ఓ సంచలనమయ్యారు.


ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్ట ప్రాంతానికి చెందిన డాక్టర్ చలం పూర్తి పేరు అంజూరు భక్తవత్సలం. 1939 డిసెంబర్ 24వ తేదీన కృష్ణమనాయుడు, చెంచుబత్తెమ్మ దంపతులకు జన్మించారు. వీరిది సంపన్నుల కుటుంబం. హెచ్‌ఎం బీఎస్ చదివి హోమియో వైద్యాన్ని ఎంచుకున్నారు. విద్యార్థి దశనుంచే అభ్యుదయ భావాలున్న వ్యక్తి కావడంతో త్వరగానే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఒక వైపు వైద్య వృత్తిని కొన సాగిస్తూ.. మరోవైపు ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. రెండుగ్లాసుల విధానం, అంట రానితనం, నాస్తికత్వం, కులవివక్షకు వ్యతిరేకంగా తన ఇంటి నుంచే ఉద్యమాన్ని ప్రారంభించాడు. ఇంటిల్లిపాది దైవ చింతనలో బతికినా చలం మాత్రం భౌతికవాదాన్ని సమర్థించారు. ఈ క్రమంలో ఆయన క్షత్రియ సామాజికవర్గానికి చెందిన ఇంద్రాణిని పెద్దలనెదురించి కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి నలుగురు సంతానం. వీరు కూడా సీపీఎంలో సభ్యులుగా కొనసాగుతున్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. తన తోబుట్టువులు, సంతానానికి సైతం ఆదర్శ వివాహాలు చేయించారు.



కమ్యూనిస్టుగా ఉద్యమాలు:

1964లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)లో చీలిక ఏర్పడినప్పుడు డాక్టర్ చలం సీపీఎం వెంట నిలిచారు. 70వ దశకం వరకు శ్రీకాళహస్తి పట్టణంలో ఉంటూ..వైద్య వృత్తిని కొనసాగిస్తూ ఎర్రజెండా నీడలో ప్రజా సమస్యలపై పోరాడారు. ముఖ్యంగా బీడీ కార్మికులు, చేనేత, ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఆయన పోరాటాలు చేశారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ ఏర్పడ్డాక శ్రీకాళహస్తి రేట్ పేయర్స్ అసోసియేషన్ స్థాపించి ఉద్యమం చేశారు. అనంతరం 1970లో హైదరాబాదులోని సనత్ నగర్‌లో స్థిరపడ్డారు. వైద్య వృత్తిని వదిలి కార్మిక యూనియన్లకు ప్రతినిధిగా పోరాడారు. అనంతరం సనత్ నగర్‌లో హోమియో ప్రైవేటు ప్రాక్టీస్ మొదలుపెట్టి అతి తక్కువ ఫీజులతో ప్రజలకు వైద్యం అందించారు. అప్పట్లో అక్కడ ప్రభుత్వ ఈఎస్ఐ ఆసుపత్రి మాత్రమే ఉండేది. ఆ పరిస్థితుల్లో ఆసుపత్రి నడిపి డాక్టర్ చలంగా గుర్తింపు తెచ్చుకున్నారు. పోరాటాలను వృత్తిగా..వైద్యాన్ని ప్రవృత్తిగా మార్చుకున్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సీపీఎం తరపున కార్పోరేటర్‌గా పోటీ చేసి ఓ పర్యాయం ఓడిపోయారు. ఈఎస్ఐ హాస్పిటల్, నిమ్స్, ఇమేజ్ హాస్పిటల్, బ్యాక్‌లైట్ హైలం, సింథోచెమ్ కార్మిక యూనియన్లకు నాయకుడిగా ఉంటూ సీఐటీయూ తరపున కార్మిక సమస్యలపై పోరాడారు. జనవిజ్ఞాన వేదిక సభ్యునిగా ఉంటూ సమాజంలోని మూఢనమ్మకాలను పారదోలే ప్రయత్నం చేశారు. సీపీఎం సనత్‌నగర్ డివిజన్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో ఏఎల్ఎస్ అనే మందులేని వ్యాధితో బాధపడుతూ చివరకు 2016 అక్టోబర్ 16న తుదిశ్వాస విడిచారు. చివరిశ్వాస..ఉచ్ఛ్వాస..నిశ్వాసలో కూడా నిత్యం ప్రజా సమస్యల్ని తన సమస్యగానే భావిస్తూ కుటుంబంతో ప్రయాణించిన డాక్టర్ చలం కమ్యూనిస్టుగానే ప్రాణాలు విడిచాడు. ఓ వైద్యుడిగా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ..అశాస్త్రీయ విధానాన్ని తూలనాడుతూ.. చాందస వాదాన్ని కడిగిపారేస్తూ..సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలకు డాక్టర్ చలం చికిత్స చేశారు. తన మరణానంతరం తన మృతదేహం మట్టిలో కలిసిపోకుండా..కట్టెల్లో కాలిపోకుండా సమాజ హితం కోసం ఈఎస్ఐసీ మెడికల్ కళాశాలకు బంధువులు డొనేట్ చేశారు. త్వరలో హైదరాబాద్ జిల్లాలో జరిగే జిల్లా మహాసభలకు డాక్టర్ చలం పేరు పెట్టనుండటం విశేషం. ప్రస్తుత కమ్యూనిస్టు కార్యకర్తలు చలం జీవితం నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు అనేకం వున్నాయి. ఈ తరం కమ్యూనిస్టు నేతలకూ, కార్యకర్తలకు చలం జీవితం ఆదర్శనీయం.





శాశ్వత సాగునీరు... కలేనా...!



అరణియార్ ప్రాజెక్టు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ఆదిలాబాద్, అనంతపురం జిల్లాల్లో కూడా కొద్దో గొప్పో శాశ్వత సాగునీటి వసతి వుంది. కానీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాత్రం సరైన శాశ్వత సాగునీటి వసతి లేదనే చెప్పాలి. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు నాలుగు మండలాల్లో తెలుగు గంగ ద్వారా శాశ్వత సాగునీటి వసతి ఏర్పడింది. అది కూడా చెన్నైకి తాగునీరు వదిలే సమయంలో తప్ప రైతులకు అవసరమైన సమయాల్లో సాగునీరు అందదు. పూర్తిగా భూగర్భ జలాలు, లేదా ఈశాన్య రుతుపవనాలు తప్ప వేరే గత్యంతరం లేదు.

అవశేష ఆంధ్ర ప్రదేశ్‌లో బాగా వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో తుంగభద్ర హంద్రీనీవాలకు కలుపుకొని 28.618 టియంసిలు నిల్వ చేయగల మధ్య తరహా జలాశయాలుంటే, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కేవలం 5.21 టియంసిలు నిల్వ చేయ గల మధ్య తరహా జలాశయాలున్నాయి. ఇందులో తిరుపతి తాగునీటికి మాత్రమే ఉద్దేశించిన 0.910 టియంసిలు సామర్థ్యం గల కళ్యాణి డ్యాం వుంది. ఎందుకూ కొరగాని (హంద్రీనీవా) 1.40 టియంసిలు సామర్థ్యం గల అడవి పల్లి జలాశయముంది. మిగిలిన కాళంగి, మల్లి మడుగు, కష్ణాపురం, ఆరణియార్ రిజర్వాయర్ లు వున్నా వీటికింద అయిదు వేల ఎకరాలు సాగు లేనందున సాంకేతికంగా మైనర్ ఇరిగేషన్ కిందనే లెక్క గడుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలో వ్యవసాయం కేవలం వర్షాధారంగా సాగుతోంది. రుతుపవనాల్లో ఏర్పడే డ్రై స్పెల్‌లు బట్టి వ్యవసాయం జూదంగా తయారయ్యింది. వ్యవసాయం గిట్టుబాటు కానందునే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పాడి పరిశ్రమ ఇతర జిల్లాల్తో పోల్చుకుంటే ఎక్కువగా అభివద్ధి చెందింది. ఎకరా రెండెకరాలు వుండే రైతులు సైతం వ్యవసాయం పక్కన బెట్టి వున్న కొద్ది పాటి భూగర్భ జలాలతో పశువుల మేత కోసం పచ్చి గడ్డి పెంచడం చూస్తున్నాము. ఒకప్పుడు రాష్ట్రంలో అగ్రగామిగా వుండిన చెరకు సాగు నేడు పూర్తిగా కొండెక్కింది. సహకార రంగంలోని ఫ్యాక్టరీలు మూత పడటం, కుంటి నడక సాగిస్తున్న ప్రైవేట్ చెరుకు ఫ్యాక్టరీకి డబ్బులు చెల్లించక పోవడం కూడా రైతులు పాల ఉత్పత్తిపై దష్టి పెట్టడానికి ఒక కారణమైంది.

ఉమ్మడి చిత్తూరు జిల్లా వైశాల్యం 37, 43, 566 ఎకరాలు. 30 శాతం అడవులున్నాయి. జిల్లాలో సాగయ్యే భూమి 9, 97, 726 (26.65 శాతం). ఎకరాలుంటే, చెరువులు భూగర్భ జలాలు ఆధారంగా 4, 33, 507(11.58 శాతం) ఎకరాల్లో మాత్రమే సాగు జరుగుతుండగా మిగిలిన భూమి మొత్తంగా వర్షాధారంగా సాగులో వుంది. జిల్లాలో వంద ఎకరాలకు ఆయకట్టు పైబడిన చెరువులు 668 వుండగా వీటి కింద 1, 69, 218 ఎకరాల సాగు జరుగుతుండగా వంద ఎకరాలకు లోబడిన ఆయకట్టు చెరువులు 7,398 వున్నాయి. వీటి కింద ఆయకట్టు 1, 36, 118 ఎకరాలుగా వుంది. చెరువుల కింద ఆయకట్టు 2, 95, 836 ఎకరాలుంటే మిగిలిన ఆయకట్టు 1, 37, 681 ఎకరాలు భూగర్భ జలాలపై ఆధార పడి వుంది. వాస్తవంలో ఈ గణాంకాలు కూడా సరికాదు. ఎక్కువ భాగం చెరువులు ఆక్రమించ బడ్డాయి. ప్రధానంగా పట్టణాల పక్కన చెరువులు శివారు నివాస ప్రాంతాలుగా తయారయ్యాయి.

జిల్లాలో భారీ ప్రాజెక్టులు లేకున్నా మధ్య తరహా ప్రాజెక్టులు కూడా దయనీయంగా వున్నాయి. బహుదా 1946 లో మొదలు పెడితే 1974 లో పూర్తి అయింది. ఇందులో ఎక్కువ కాలం నీళ్ల వుండవు. పశువుల మేత భూమిగా వుంటోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉద్దండులైన నాయకులకు రాజకీయ జన్మ ఇచ్చినా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వీరు పట్టించుకున్న దాఖలాలు లేవు. రెండు సందర్భాల్లో మాత్రమే కొంత కషి జరిగింది.1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు అనంతపురం లో ఓడి పోయిన నీలం సంజీవరెడ్డి శ్రీ కాళహస్తిలో ఉప ఎన్నిక తెప్పించి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయంలో ఆయన చొరవతో మల్లి మడుగు, స్వర్ణ ముఖి ఆనకట్ట, కాళంగి తదితర జలాశయాల నిర్మాణానికి శ్రీకారం చుట్ట బడింది. ఆ తర్వాత 1983 లో ఎన్టీఆర్ అధికారంలోనికి వచ్చిన తర్వాత తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా ప్రతిపాదించ బడ్డాయి. జిల్లా తూర్పు ప్రాంతానికి తెలుగు గంగ గాలేరు నగరి రెండవ దశ ఉద్దేశించితే పశ్చిమ ప్రాంతానికీ హంద్రీనీవా ప్రతి పాదించ బడింది. గాలేరు నగరి రెండవ దశ పథకానికి 2004 లో నగరి వద్ద అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి శంఖు స్థాపన చేసిన సమయంలో ఇర్రిగేషన్ శాఖ అధికార యుతంగా ప్రకటించిన బ్రోచర్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లా కు 11 టియంసిల నీరు డిపిఆర్ లో కేటాయించినట్లు తెలిపారు. ఇందులో మూడు టిఎంసిలతో బాలాజీ రిజర్వాయర్ వుంది. ఇందులో నుండి ఒక టియంసి నీరు తిరుమల శాశ్వత తాగునీటి కోసం కేటాయించారు.

వర్షాభావం ఏర్పడిన రోజుల్లో తిరుపతితో పాటు తిరుమలకు శాశ్వత పరిష్కారంగా ఈ పథకం రూపు దిద్దుకొన్నది. . వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో జల యజ్ఞం కింది చేపట్టిన పథకాల్లో గాలేరు నగరి రెండవ దశ ఒకటి. దురదష్టమేమంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే గాలేరు నగరి రెండవ దశ లోని పథకాలతోపాటు బాలాజీ రిజర్వాయర్ టెండర్ కూడా రద్దు చేశారు. ఇప్పటి వరకు అటు టిటిడి గాని ప్రభుత్వం గాని పట్టించుకోలేదు. మూడు టిఎంసిల సామర్థ్యంతో నిర్మించే బాలాజీ జలాశయంలో మిగిలిన రెండు టియంసిల నీళ్ల మల్లిమడుకు తరలించి అచ్చట నుండి కైలాసగిరి కెనాల్ కాళంగి రిజర్వాయర్ నుండి ఆరణియార్ రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఆఖరు అవునట్లు ప్రతి పాదించారు. ప్రస్తుతం ఇదంతా ఒక ఊహా చిత్రంగా మిగిలి పోయింది బాలాజీ రిజర్వాయర్ తో పాటు గాలేరు నగరి రెండవ దశకు చెందిన రిజర్వాయర్ పనులు కొంత మేరకు జరిగి ఆగి పోయాయి. నాలుగేళ్ల గడుస్తున్నా పాత కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లులు చెల్లించ లేదు. గాలేరు నగరి రెండవ దశ భాగంలో మల్లిమడుగు జలాశయం 2.858 టియంసిలతో విస్తరణ చేపట్టారు. . గాలేరు నగరి రెండవ దశ పథకంలో భాగంగా బాలాజీ రిజర్వాయర్ మల్లిమడుగు రిజర్వాయర్ లు కలుపుకొని ఏడు రిజర్వాయర్ లు ప్రతి పాదించ బడితే ఇవన్నీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వున్నాయి. మరో విశేషమేమంటే మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్ లు దాదాపు అయిదు టియంసిలు సామర్థ్యంతో అప్పట్లో గాలి ముద్దు కష్ణమ నాయుడు పొందు పర్చారు. కాని మంత్రి పదవి పొందినా రోజా ఈ ప్రాజెక్టుల అంశంలో పూచిక పుల్లంత కషి చేయలేదు. తుదకు కడప జిల్లా నుండి ఈ పథకం మెయిన్ కాలువ అలైన్ మెంట్ కూడా ఖరారు కాలేదు. కడప జిల్లా సర్వారాయ సాగర్ వరకు వచ్చి ఆగి పోయింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా తూర్పు ప్రాంతానికి చెందిన సోమశిల స్వర్ణముఖి లింకు కెనాల్ పురోగతి కూడా అంగలార్చుతూవుంది. టిడిపి హయాంలో బొజ్జల గోపాల కష్ణా రెడ్డి మంత్రిగా వున్న సమయంలో గోదావరి కావేరి అనుసంధానం సర్వే చేస్తున్నప్పుడు ఆయన చొరవతో దాదాపు అదే అలైన్ మెంట్ తో ఈ పథకం రూపు దిద్దు కొన్నది. టిడిపి హయాంలో కుంటి నడక నడుస్తున్న ఈ పథకం వైకాపా పాలనలో కట్టగట్టి అటకెక్కించారు. సోమశిల నుండి అయిదు టియంసిలు నీళ్ల గ్రావెటీ ద్వారా తీసుకు వస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉమ్మడి చిత్తూరు జిల్లా తూర్పు ప్రాంతానికీ నీళ్ల ఇచ్చి ఈ కాలువ తొండమనాడు చెరువు లో ఆఖరు అవునట్లు రూపొందించారు. ఇప్పుడు ఈ పథకం గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.

ఇక ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి హంద్రీనీవా ప్రతి పాదించ బడింది. ఉమ్మడి జిల్లా తూర్పు ప్రాంతంతో పోల్చుకొంటే పశ్చిమ ప్రాంతానికి సాగు నీటి వసతి చాలా తక్కువ. నైరుతి రుతుపవనాలు ఆధారంగా ఎక్కువ భాగం మెట్ట పంటలు సాగు చేస్తారు. ఇప్పుడిప్పుడే డ్రిప్ ఇరిగేషన్ ఆధునిక పద్ధతులు వచ్చిన తర్వాత భూగర్భ జలాలతో వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారు. హంద్రీనీవా పథకం 40 టియంసిలు సామర్థ్యంతో వుండగా (గత నాలుగేళ్ల లో లిఫ్ట్ చేయ లేదు) ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొంత భాగానికి 14 టియంసిలు పోగా మిగిలిన 26 టియంసిలు ఉమ్మడి అనంతపురం ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి కేటాయింపులున్నాయి. ఇందులో దాదాపు పది టీఎంసీలు చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి కేటాయింపులున్నాయి. వాస్తవంలో హంద్రీనీవా తొలి ఫేస్ పూర్తి కాలేదు. రెండవ ఫేస్ లో అనంతపురం జిల్లాలో కూడా పనులు అంతంత మాత్రంగానే వున్నాయి. ఇక చిత్తూరు పశ్చిమ ప్రాంతం గురించి చెప్ప పని లేదు. టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు కుప్పంకు హంద్రీనీవా ద్వారా కష్ణా జలాలను తేవాలని విఫల యత్నం చేశారు. అసలు సమస్య ఏమంటే హంద్రీనీవా ఫేస్ రెండులోనే అనంత పురం జిల్లాకు సరిగ్గా నీళ్ల అందనందున వచ్చిన నీళ్ల ఎంత బందోబస్తు పెట్టినా అనంతపురం జిల్లా రైతులు చాటు మాటుగా అడ్డగించారు. నామ మాత్రంగా కొద్ది నీళ్ల మాత్రమే వచ్చాయి. ముందుగా అనంతపురం జిల్లాలో డిపిఆర్ మేరకు పనులు పూర్తి చేసి నీళ్ల ఇవ్వనిదే చిత్తూరు జిల్లాకు నీళ్ల రావు. కొసమెరుపు ఏమంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత టెండర్లలో గోల్ మాల్ జరిగిందని అన్ని టెండర్లు రద్దు చేశారు. తిరిగి ఇప్పటి వరకు టెండర్లు పిలవ లేదు. అచ్చటచ్చట కొన్ని పనులు జరుగుతున్నా వెంటనే బిల్లులు మంజూరు కావని కాంట్రాక్టు నత్తనడకన వున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ పరిశ్రమలు లేవు. కొద్దోగొప్పో చదువుకున్న యువత కూడా వ్యయ సాయంపై ఆధార పడ వలసి వుంది. పోనీ వ్యవసాయ విస్తీర్ణం పెరగ లేదు. దీనికి తోడు శాశ్వత సాగునీటి వసతి లేదు. మరీ గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరంలో ఎక్కువ రోజులు ఉపాధి కల్పన లేని దుస్థితి నెల కొని వుంది.

(వి. శంకరయ్య విశ్రాంత పాత్రికేయులు 9848394013)

శ్రీకాళహస్తి



కళ్యాణి డ్యామ్



సుజల స్రవంతి ప్రాజెక్టు



రాహు - కేతు సర్పదోష పరిహారం
'శ్రీ-కాళ-హస్తి'

● కృతయుగం నుంచి కలియుగం వరకు ● భక్తజన బాంధవుడు.. శ్రీకాళహస్తీశ్వరుడు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గాలి నుంచి అగ్ని, అగ్నినుంచి నిప్పు, నిప్పు నుంచి జలం, జలం నుంచి పృథ్వి ఆవిర్భవించాయి. తదనంతరం పృథ్విపై ఓషధులు, జీవరాసులు మొదలగునవి కాలక్రమేణా ఆవిర్భవించాయని సృష్టిక్రమం చెబుతోంది. ఒకదాని తరువాత ఇంకొకటిగా ఆవిర్భవించిన ఈ ఆకాశం, గాలి, నిప్పు, నీరు, నేల... పంచభూతాలు. ఈ పంచభూతాలలోనూ శివలింగాలు వెలిశాయి. పంచభూతాలకు పృథ్వీలింగం, జలలింగం, జ్యోతిర్లింగం, వాయులింగం, ఆకాశలింగం అనే పేర్లు. పృథ్వీలింగం శివకంచి, జలలింగం జంబుకేశ్వరం, జ్యోతిర్లింగం అరుణాచలం, వాయులింగం శ్రీకాళహస్తి, ఆకాశలింగం చిదంబరంలో వెలిశాయి. కర్పూర కాంతి కలిగి వాయులింగమనే ఈ శ్రీకాళహస్తీశ్వరుని ప్రభావం ఇంత అని చెప్పలేనంతగా ఉంది.

మూఢభక్తే శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయం సందర్శనం పరమ పుణ్యం. ఏ జీవరాశికైనా ఇక్కడ మోక్షం లభిస్తుందనడానికి నిదర్శనం శ్రీ-కాళ-హస్తి. ఊర్ణనాభుడనే సాలిపురుగు శివునికి సాలిగూడు రూపంలో వస్త్రాన్ని ఇస్తూ..శివపూజ చేసి మోక్షం పొందింది. కాళము అనే నాగసర్పము నాగమణితో నిత్య పూజలు చేసి ముక్తి పొందింది. హస్తి అనే ఏనుగు తన తొండంతో పూజలు చేసి మోక్షం పొందింది. పాము, ఏనుగుకు వైరము ఏర్పడి ఆ రెండూ శివసాయిజ్యం పొందుతాయి. ఈ మూడు జీవరాసులు ఇక్కడ మోక్షాన్ని పొందడంతో ఈ ప్రాంతానికి శ్రీ-కాళ-హస్తి పేరు వచ్చింది.

శివుడు వాయులింగేశ్వరుడైన విధం

పృథ్వీ ఉదయించిన తొలిరోజుల్లో వాయుదేవుడి కర్పూర లింగాన్ని భక్తిశ్రద్ధలతో శివుని వేలాధి సంవత్సరాలు పూజించి ఆయన సాక్ష్యాత్కారం పొందాడు. చలనం కల్గినవాడై ఉండీ వాయుదేవుడు, శివుని చలనం లేని భక్తితో కొలిచినందుకు నీకు ఏ వరం కావాలో కోరుకో మంటాడు శివుడు. ఇందుకు సంతోషించిన వాయుదేవుడు ఈ ప్రపంచంలో నేనులేని స్థలం అంటూ లేకుండా ప్రతి జీవినందు నేనే ప్రధానమై ఉండులాగునా నీ ప్రతిరూపమై ఈ కర్పూర లింగం నాపేరున పిలవబడనట్లు వరమివ్వమని కోరుతాడు. ఇందుకు సంతోషించిన శివుడు ప్రపంచమంతా నీవు వ్యాపించి ఉంటావు, నీవులేక జీవరాసి బతుకజాలదు. నా ఈ లింగం నీపేరున వాయులింగమని పిలువబడుతుందని చెప్పడంతో పాటు ఈ వాయులింగం సమస్త సుర.. అశర.. గరుడ.. గంధర్వ.. కిన్నెర.. కింపురుషీ.. సిద్ధి.. సాధ్వి.. నర.. మునివరులచే పూజలందుకోనున్నట్లు శివుడు వాయుదేవుడికి వరమిచ్చినట్లు స్థల పురాణము చెబుతోంది.

కాటికాపరికి బంగారు నవగ్రహ కవచం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామికి అలంకరించే నవగ్రహ కవచానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఇదొక బంగారు కవచం. ఈ క్షేత్రంలో తప్ప మరెక్కడా శివాలయాల్లోనూ..శివలింగానికి స్వర్ణ కవచాలున్న దాఖలాలు లేవు. ఈ కవచం తొలగిస్తే తప్ప స్వామి వారి అసలు స్వరూపం కనపడదు. అంతేకాకుండా రాహు కాలాలకు అతీతాలయం. చంద్రగ్రహణం, సూర్యగ్రహణం రోజున దేశవ్యాప్తంగా ఆలయాలు మూతపడినా ముక్కంటి ఆలయం తెరిచే ఉంటుంది. ఇదీ శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రత్యేకత.

రాహు-కేతు, సర్పదోషాలకు నివారణ క్షేత్రం

దక్షిణ కైలాసంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు నిలయంగా మారింది. శ్రీకాళహస్తి రాహు-కేతులను నివారించే శక్తిగల క్షేత్రం. జాతక రీత్యా ఏ విధమైన దోషం లేకపోయినా, వివాహం కాని వారు, సంతానం లేనివారు, రోగ పీడితులు, మానసిక రోగులు రాహు-కేతు పూజలు ఈ క్షేత్రంలో చేయించుకుంటే సర్వదోషాలు పోయి అష్టైశ్వరాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. అందుకు నిత్యం భక్తులతో ముక్కంటి ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది.

జ్ఞానప్రసూనాంబికాదేవిగా పార్వతి



పార్వతీదేవి కఠోర తపస్సు చేసి శివానుగ్రహంతో జ్ఞానం పొందడంతో ఇక్కడ జ్ఞానప్రసూనాంభికాదేవిగా పిలవబడుతోంది. అమ్మవారి మూలవిరాట్టు నాట్యభంగిమలో ఉండటం ప్రత్యేకత. ఇంకా ఎన్నో ఎన్నెన్నో విశిష్టతలు..విశేషాలు, ప్రత్యేకతలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఉన్నాయి.

సేవా తత్పరుడు... డాక్టర్ పొన్నారావు

ప్రజాశక్తి-ఏర్పేడు

ఆయనది రాజకీయంలో అందె వేసిన చేయి. తెలుగుదేశం పార్టీకి నమ్మిన భంటు. ఎన్ని ఒడిదుడుకులెదురైనా పార్టీని వీడని ఏకైక సీనియర్ నేత. వృత్తి రాజకీయమే అయినా ప్రవృత్తి మాత్రం సమాజ సేవ చేయడం. ఓ వైపు రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూనే మరో పక్క సమాజ సేవలో తలమునకలవుతుంటారు. ఆయన చేసిన సమాజ సేవకు గాను జాతీయ స్థాయిలో అవార్డులూ అందుకున్నారు. ఆయనెవరో కాదు ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ నైనారు పొన్నారావు. అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు పొన్నారావు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. ఆయన సేవలను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సేవా బిరుదు ఇచ్చి సన్మానించడం విశేషం.

రాజకీయంగా దిట్ట:

ఏర్పేడు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన పొన్నారావు 1952 సెప్టెంబర్ 7వ తేదీన లక్ష్మమ్మ, రామచంద్రయ్య దంపతులకు జన్మించారు. ఏర్పేడు నుంచి శ్రీకాళహస్తి హాస్పిటల్‌కు డెలివరీ నిమిత్తం లక్ష్మమ్మను తీసుకెళుతుండగా పొన్నాలమ్మ ఆలయంలో జన్మించినందుకుగాను ఆయనకు పొన్నారావు అని పేరుపెట్టారు. బికాం డిగ్రీ వరకు చదివిన పొన్నారావు 1976లో బాలాజీ నల్లగాజుల కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాల నుంచి నల్లరాయి తెచ్చి నల్లగాజులు తయారు చేయించి అనేక మందికి ఉపాధి కల్పించేవారు. 1983 లో టిడిపిలో చేరి 1985 లో పాగాలి గ్రామ పంచాయితీ



టిడిపి అధ్యక్షులుగా పనిచేశారు. 1986 నుంచి టిడిపి ఏర్పేడు మండల కార్యదర్శిగా, 1994 నుంచి 96 వరకు మండల ఉపాధ్యక్షులుగా పనిచేశారు. 1996నుంచి నేటి వరకు ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. జంగాలపల్లి నీటి సంఘం అధ్యక్షులుగానూ, జిల్లా బలిజ సంఘం గౌరవ సలహాదారుగాను వ్యవహరించారు. గాజుల బలిజ కులమునకు రాష్ట్ర కార్యదర్శిగానూ విధులు నిర్వహించారు. వివిధ ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు తనవంతు సాయంగా స్పందించి బట్టలు, ధాన్యం, ధనం ఇవ్వడం ఆనవాయితీ. కష్టాల్లో ఉన్న టీడీపీ కార్యకర్తల పిల్లలను ఎన్‌టిఆర్ ట్రస్ట్‌భవన్‌లో చేర్చి వారి అభివృద్ధికి కృషిచేస్తున్నారు. టీడీపీ మండలాధ్యక్షుడిగా 13 పర్యాయాలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయన రాజకీయంగా ఎంత దిట్టో అవగతమవుతుంది.

చదువుకు గ్యారంటీ.. భవిష్యత్తుకు వారంటీ

ఇంటర్ విద్యలో 'రాయలసీమే' రారాజు





ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఇంటర్ కాలేజీలు ఎన్ని ఉన్నా రారాజు మాత్రం తానేనని నిరూపిస్తోంది పట్టణంలోని పెద్దమసీదు వీధిలో ఉన్న రాయలసీమ జూనియర్ కాలేజీ..ఇంటర్ ఫలితాలు విడుదలైన ప్రతిసారీ సంచలన ఫలితాలు సాధిస్తూ విజయబావుటా ఎగుర వేస్తూ..చదువుకు గ్యారెంటీ..భవిష్యత్తుకు వారెంటీనిస్తోంది ఆ కళాశాల. అత్యుత్తమ విద్యా ప్రమాణాలు, అపార అనుభవం కల్గిన అధ్యాపకులచే బోధన, గుణాత్మక విద్య, క్రమ శిక్షణ రాయలసీమ సొంతం. చదువులో వెనకబడ్డ విద్యార్థి సైతం మినిమమ్ పాస్ మార్కులతోనైనా గట్టెక్కిరావడం కళాశాల ప్రత్యేకత. ఇక్కడ చదివిన ప్రతివిద్యార్థీ ఎంసెట్‌లో ఉత్తీర్ణత సాధించడం మరో ప్రత్యేకత. అంతేకాకుండా జేఈఈ, నీట్‌లో సైతం విద్యార్థులు తమ సత్తా చాటుతుండటం గమనార్హం.

రాయలసీమ జూనియర్ కాలేజీ పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో 2001లో లాంఛనంగా ప్రారంభించారు. కరెస్పాండెంట్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయభారత్‌రెడ్డి సారథ్యంలో జూనియర్ కళాశాల అప్రహితంగా తన జైత్రయాత్రను కొనసాగిస్తుంది. ప్రతి ఏటా విడుదలవుతున్న ఇంటర్ ఫలితాల్లో 90 శాతం పైగా ఉత్తీర్ణత ఇక్కడ నమోదవుతుండటం గమనార్హం. పట్టణంలో పేరెన్నికైన కార్పోరేట్ స్థాయి జూనియర్ కాలేజీలున్నా రాయలసీమ కాలేజీ ర్యాంకుల పరంగా, ఉత్తీర్ణత పరంగా నెం.1గా నిలుస్తుండటం గొప్ప విషయం. ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తున్నరాయలసీమ జూనియర్ కాలేజీ త్వరలో విశాలమైన సొంత క్యాంపస్‌లో అడుగుపెట్టనుంది.

కాలేజీ ప్రత్యేకతలు:

■ సైన్స్, ఆర్ట్ గ్రూపులన్న తేడా లేకుండా అన్ని గ్రూపులకు అడ్మిషన్లు కలవు. ■ విశాలమైన తరగతి గదులు, ఫైర్ సేఫ్టీ, వెలుతురు సౌకర్యం కలదు. ■ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాలకు ల్యాబ్ సౌకర్యం కలదు. ■ నీట్, జేఈఈ మెయిన్స్, ఎంసెట్‌లో ప్రత్యేక శిక్షణ. ■ అనుభవజ్ఞులైన అధ్యాపకులు ■ నిరుపేద విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ. ■ ఎన్ఎస్ఎస్ విభాగం ■ ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు.



గ్రామీణ రోడ్లకు మహర్దశ

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలో సుమారు రూ.6.71 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి మహర్దశ కలిగింది. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో మండలానికి రోడ్డు సౌకర్యం ఏర్పడింది. ఏళ్ల తరబడి మట్టి కొట్టుకుపోతున్న రోడ్ల సైతం తారు రోడ్లుగా మారాయి. మరి కొన్ని గ్రామాలకు సీసీ రోడ్లు వేసి డ్రైనేజీ కాలువలు కూడా పూర్తిచేసి కొన్ని గ్రామాలను మండలానికి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దారు. ఏళ్ల తరబడి బురదమయంగా ఉన్న రాంబాట్లపల్లి, గుట్టిపూడి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గాన్ని తారు రోడ్డు వేశారు. ఈ రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా వెంకటగిరి చుట్టుపక్కల గ్రామాల వారు సునాయాసంగా వెళుతున్నారు. పొయ్యి పంచాయతీ, పోయి కొత్తూరు గ్రామానికి బురదమయంగా ఉన్న రోడ్డును తారు రోడ్డు వేయించారు. ఈ రోడ్డు వేయడంతో చుట్టుపక్కల గ్రామాల వారు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వెంటే మేముంటాం అంటూ ముందుకు వస్తున్నారు.

ప్రగతి పథంలో మహిళా సంఘాలు

వెలుగు సంఘాలతో సభ్యులు ప్రగతి పథంలో పనిచేస్తున్నారు. 27 పంచాయతీలలో 1049 మంది జనరల్ మహిళా సంఘాలు ఉన్నాయి. 11,000 వేలమంది మహిళా సభ్యులు ఉన్నారు. మండలానికి శ్రీనిధి పథకం కింద గత సంవత్సరం రూ.5 కోట్లు మంజూరు చేశారు. ఈ ఏడాది రూ.6 కోట్లు మంజూరు కాగా.. ప్రస్తుతం రూ.2.5 కోటి సంఘ సభ్యులకు అందించారని అధికారులు తెలిపారు.బ్యాంకు లింకేజీ కింద సంఘ సభ్యులకు రూ.38 కోట్లు మంజూరు చేశారు. మహిళలకు ఉపాధి కల్పించడం కోసం చిన్నచిన్న దుకాణాలు పెట్టించి వారిని అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో 80 మందికి మంజూరు చేశామన్నారు .ఒక్కొక్కరికి రూ.40 వేలు చొప్పున అందజేశామన్నారు. ఆసరా పథకం కింద మండలంలో 937 గ్రూపులకు రూ.24 కోట్లు మంజూరైంది. ఇది మూడు విడతలుగా వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద జిల్లాలో మొదటి స్థానం తొట్టంబేడు మండలానికి దక్కిందని ఏపీఎం గురుమూర్తి తెలిపారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చొరవతో మహిళా సంఘాలకు ఆర్థిక సాయం అందుతోంది.









బహుముఖ ప్రజ్ఞాశాలి 'కరాటే వెంకటయ్య'

● కరాటే, టైక్వాండో, జిమ్నాస్టిక్స్, నాన్‌చాక్‌లో ప్రావీణ్యం ● పర్వతారోహకుడిగానూ రాణింపు ● విద్యార్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పేదరికంలో పుట్టినా కఠినమైన కరాటే, టెక్వాండో, జిమ్నాస్టిక్స్, నాన్‌చాక్‌లో ప్రావీణ్యత సాధించాడు.. అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఆర్థిక అవరోధాలు చుట్టుముట్టడంతో చివరకు కరాటే మాస్టర్‌గా మిగిలిపోయాడు. అయితే తాను ప్రావీణ్యత సాధించిన విభాగాల్లో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనలేకపోయానన్న కోరికను శిష్యుల ద్వారా సాధించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ క్రమంలో సఫలీకృతం కూడా అయ్యారు. ఆయన సానబెట్టిన కొందరు విద్యార్థులు టెక్వాండో విభాగంలో అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటి శ్రీకాళహస్తికి ఖ్యాతిని తెచ్చి పెట్టారు. ఆయనే పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ వెంకటయ్య. తాను ప్రావీణ్యం పొందిన విద్యలను విద్యార్థులకు ఉచితంగా నేర్పిస్తూ వారిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. అంతేకాకుండా పర్వతారోహకుడిగా నేటితరం యువతకు ట్రెక్కింగ్ మార్గాలను సైతం చూపిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నాడు. కరాటే వెంకటయ్యపై చిన్న కథనం...

పేదరికంలో పుట్టి..కరాటే బెల్టు పట్టి

తొట్టంబేడు మండలం చిన్నసింగమాల గ్రామా నికి చెందిన మీరమ్మ, బత్తెయ్య దంపతులకు నాల్గో సంతానంగా వెంకటయ్య జన్మించారు. ఆర్థిక స్థోమత లేక పదోతరగతి వరకే చదువు ముగించాడు. దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేశారు. భార్య, ముగ్గురు పిల్లలు సంతానం. చదువుకునే రోజుల్లోనే వెంకటయ్య కరాటే మక్కువ పెంచు కుని అన్ని విభాగాల బెల్టులు సాధించాడు. గురు వు గోపీనాయుడు శిక్షణలో కరాటే, టెక్వాండో, జిమ్నాస్టిక్స్, నాన్ చాక్ విభాగల్లో ప్రావీణ్యత సా ధించాడు. ఆర్థిక స్థోమత లేకున్నా కేవలం కరాటే, టెక్వాండోపై ఉన్న మక్కువతో రాష్ట్ర స్థాయిలో టోర్నీల్లో ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించారు. ఆర్థిక అవరోధాలు చుట్టుముట్టేయ డంతో జాతీయ స్థాయికి వెళ్లకుండా ఆగిపోయా డు. అంతటితో ఆగిపోకుండా కోచ్‌గా మారి శిష్యుల్లో తనను తాను చూసుకుంటున్నారు.

కరాటే వెంకటయ్యగా గుర్తింపు

జిల్లాలో కరాటే వెంకటయ్య అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. అంతగా ఆయన సమాజంతో మమేకమయ్యారు. తన అవసరం ఉన్న ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యా ర్థులకు కరాటే, టెక్వాండో, జిమ్నాస్టిక్స్, నాన్‌చాక్ విభాగాల్లో తర్ఫీదునిస్తున్నారు. ఈ క్రమంలో ఆ యన విద్యార్థులనుంచి ఎలాంటి ఫీజు తీసుకోకుండా శిక్షణ ఇవ్వడం గమనార్హం. పాటశా లలు, కళాశాలలు వేదిక ఎక్కడైనా ఆయన ఉచి తంగా శిక్షణ ఇచ్చేందుకు ముందుంటారు. ము ఖ్యంగా మహిళలకు స్వీయరక్షణ విద్య నేర్పా లంటే ముందుగా గుర్తొచ్చేది కరాటే వెంకట య్యనే. అందుకే ఆయన్ను కరాటే వెంకటయ్యగా అంతా పిలుస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కాలేజీల్లో కరాటే, టెక్వాండో, జిమ్నాస్టిక్స్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్న వెంకట య్యను పలకరిస్తే తన సామాజిక బాధ్యతని అంటుంటారు.

పర్వతారోహకుడిగానూ రాణింపు

కరాటే, టెక్వాండో, జిమ్నాస్టిక్స్, నాన్‌చాక్‌లోనే కాకుండా పర్వతారోహకుడిగానూ వెంకటయ్య రాణిస్తున్నారు. వ ం న



రాష్ట్రంలోని పలు ఎత్తైన కొండలను ఆయన అధిరోహించారు. తనతో పాటు విద్యార్థులను సైతం తీసుకెళ్లి ట్రెక్కింగ్ ట్రిక్కులను చూపిస్తుంటారు. పెద్దదుర్గం, గండికోట, అర్ధగిరి, రాక్‌బండలను ఆయన అధిరోహించారు. ఇటీవలే అరకులోని అతిపెద్ద కొండ కటిక వాటర్ పాల్స్‌ను అధిరోహించి అవురా అనిపించారు. ప్రభుత్వ సహకారముంటే ఎవరెస్టును సైతం అధిరోహించగల మనోధైర్యం తనకుందని వెంకటయ్య అంటుండటం గమనార్హం.





ఒలింపిక్ పతకమే లక్ష్యం

సాన బెడితే ఒలింపిక్ పతకాలు తెచ్చే సామర్థ్యం మన ప్రాంత విద్యార్థు లకు ఉంది. శ్రీకాళహస్తి లోని గిరిజన బాలికల పాఠశాల విద్యార్థినులు టెక్వాండోలో అంతర్జా తీయ వేదికపై రాణించా రు. కాస్త ప్రభుత్వం నుంచి ఆర్థిక ప్రోత్సాహకం ఉంటే పతకాలు అవంతటవే వస్తాయి. నా ఆధ్వర్యంలో ఒలింపిక్ పతక సాధించడమే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నా

- కరాటే మాస్టర్ వెంకటయ్య





కలంకారీ బ్రాండ్ అంబాసిడర్ 'ఎమ్మెల్యే బియ్యపు

■ ప్రపంచ ఖ్యాతి తెచ్చేందుకు కంకణం ■ పరిశ్రమలు పెట్టి ఉపాధి చూపుతున్న శిష్యగణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

దక్షిణ కైలాసంగా, సద్యోముక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తికి కళల కాణాచిగా పేరుంది. పురాతన కాలం నుంచి ఇక్కడ సాంప్రదాయ కళలను వత్తిగా ఎంచుకొని ఎందరో మహానుభావులు ఆ వత్తికే వన్నె తీసుకొచ్చారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు వారి వారసులు సాంప్రదాయ కళలను కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే కాలక్రమేణా, పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలాన సాంప్రదాయ కళలు మరుగున పడే ప్రమాదం ఏర్పడింది. ఈ తరుణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పురాతన సాంప్రదాయ కళలకు తిరిగి ప్రాణం పోసేందుకు నడుం కట్టారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తికి ఖ్యాతి తీసుకొచ్చిన కలంకారీ, కొయ్యబొమ్మల తయారీ, చేనేత వస్త్ర రంగంపై ప్రత్యేక దష్టి సారించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ప్రమోట్ చేస్తూ ఖ్యాతిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యే పిలుపునందుకున్న ఆయన శిష్యగణం కలంకారీ పరిశ్రమలు పెట్టి వందలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు. మహిళలు కుటీర పరిశ్రమలు పెట్టుకునేందుకు సహకారాలందిస్తున్నారు. వారిలో ముఖ్యుడుగా ఉన్నారు షేక్.సలీమ్.

" ఎప్పుడొచ్చాం కాదన్నా..బుల్లెట్టు దిగిందా..! లేదా.." అన్న పోకిరి సినిమా డైలాగు మాదిరిగానే ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందిన మర్నాడు నుంచే శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా కలంకారి, చేనేత వస్త్రాలపై, కొయ్యబొమ్మలపై కళాఖండాలు వేయించి ముక్కంటి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసే ప్రముఖులకు వాటిని బహుకరిస్తూ, వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ముందుకు పోతున్నారు. ఈ నేపథ్యంలోనే కలంకారి, చేనేత, కొయ్య బొమ్మల ఉత్పత్తులకు దేశీయంగానే కాకుండా విదేశాల నుంచి కూడా ఆఫర్లు వస్తుండడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆయా రంగంలో పనిచేస్తున్న కళాకారులకు చేతినిండా పని దొరుకుతోంది.

ఎమ్మెల్యే చొరవతో 'హ్యాండీక్రాఫ్ట్ విలేజ్ '

శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రమాణం చేసిన మర్నాడు నుంచే శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేందుకు ముందడుగు వేశారు. ఇందులో మొదటిది స్వర్ణముఖి నది సుందరీకరణ. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా కరకట్టకు ఇరువైపులా హ్యాండీక్రాఫ్ట్ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి స్థానిక కళాకారులు ఉత్పత్తి చేసిన కళాఖండాలను అమ్ముకునే అవకాశం కల్పించారు. ప్రస్తుతం నది సుందరీకరణ పనులు మధ్య దశలో ఉన్నాయి. పనులు పూర్తయితే ముక్కంటి దర్శనార్థం విచ్చేసే భక్తులు కరకట్ట వెంబడి ఏర్పాటుచేసిన హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్ లో వారికి నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. తద్వారా స్థానిక కళాకారులకు మార్కెటింగ్, ఆదాయం రెండూ లభించనున్నాయి. అదేవిధంగా ప్రాచీన సంప్రదాయ కళలను కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి పలమనేరు తరలిపోతున్న హ్యాండ్ క్రాఫ్ట్ విలేజిని ఏర్పేడులో ఏర్పాటు చేసేందుకు గట్టి ప్రయత్నమే చేసి విజయవంతమయ్యారు. ప్రస్తుతం హ్యాండీ



క్రాప్ విలేజ్‌కు స్థల సమీకరణ పనులు పూర్తికాగా స్టాల్స్ ఏర్పాట్లు ఇకపై జరగనున్నాయి. సాంప్రదాయ కళలను ప్రమోట్ చేయడంలో భాగంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తికి విచ్చేసే ప్రముఖుల ముందుకు కలంకారి, చేనేత వస్త్రాలు ధరించి, కొయ్య బొమ్మల ఉత్పత్తులతో వస్తుండటం గమనార్హం.

ఊరూరా ఎమ్మెస్సార్ కలంకారి కార్మికులు

స్థానిక ఎమ్మెల్యే చొరవతో కలంకారి విద్యకు ప్రాధాన్యత పెరుగుతుండడం, ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుండడంతో కలంకారీని ఉపాధిగా ఎంచుకొని, ఎంతో మంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎమ్మెల్యే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోచనలో కొందరు కార్యకర్తలు ఊరూరా ఎమ్మెస్సార్ కలంకారీ పేరిట షాపులు ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారిలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన షేక్ సలీం ఒకరు. సలీం శ్రీకాళహస్తి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో కలంకారి షాపులు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 500 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను తానే స్వయంగా కొనుగోలు చేసి బాసటగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు ఎమ్మెస్సార్ కలంకారి విద్యను పరిచయం చేసి యువతి, యువకులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు కషి చేస్తున్నారు.



ప్రపంచ ఖ్యాతి కోసం కృషి

శ్రీకాళహస్తి క్షేత్రానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. పురాతన, ప్రాచీన కళలకు శ్రీకాళహస్తి పుట్టినిల్లు. ఆ కళలకు ప్రాణం పోయాలన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆలోచన గొప్పది. అందుకు తగ్గట్టుగానే ఆయన సాంప్రదాయ కళలకు ప్రాధాన్యత తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. శ్రీకాళహస్తికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చేందుకు కంకణం కట్టుకున్నారు. ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు నా వంతు కృషి చేస్తున్నా. ప్రస్తుతం శ్రీకాళహస్తి పట్టణంతోపాటు కొన్ని గ్రామాల్లో ఎమ్మెస్సార్ కలంకారి వర్క్ జరుగుతోంది. భవిష్యత్తులో గ్రామాలకు విస్తరిస్తా .

- షేక్ సలీం, ఎమ్మెస్సార్ కలంకారి నిర్వాహకుడు



అభివృద్ధి పథంలో శ్రీకాళహస్తి పీఏసీఎస్

■ రైతులకు విరివిగా రుణాలు
■ పాడి రైతులకూ బాసట

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రాథమిక సహకార పరపతి సంఘం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతోంది. గతంలో నష్టాల్లో కూరుకుపోయిన ఈ సహకార పరపతి సంఘం నేడు రూ.70 లక్షల నికరాదాయంతో నడుస్తుండటం గమనార్హం. సంఘంలో సభ్యులకు విరివిగా రుణాలిప్పిండమేకాకుండా వాటిని సకాలంలో కట్టించడంలో ఆ సంఘం ఛైర్మన్ చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అధికారులు అహర్నిశలు కృషి చేస్తుండటంతో ఈ తరహా ఫలితాలు వస్తున్నాయి. ఇంతింతై..వటుడింతై అన్న చందాన శ్రీకాళహస్తి సహకార పరపతి సంఘం ఎదుగుతున్న తీరు తోటి పీఏసీలకు ఆదర్శప్రాయం. ప్రస్తుతం శ్రీకాళహస్తి పీఏసీఎస్‌గా పిలవబడుతున్న పరపతి సంఘం గతంలో కాపుగున్నేరి పీఏసీఎస్‌గా ఉండేది. అద్దె భవనంలో నడిచేది. నష్టాల్లో నడిచేది. అయితే చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఛైర్మన్ అయ్యాక కాపుగున్నేరి పీఏసీఎస్‌ను కాస్త శ్రీకాళహస్తి పీఏఎస్‌గా పేరు మార్చారు. గతేడాదే అధునాతన హంగులతో నిర్మించిన నూతన భవనంలోకి కార్యాలయాన్ని మార్చారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి ప్రాథమిక సహకార పరపతి సంఘం పరిధిలో మొత్తం 6500 మంది సభ్యులుగా ఉన్నారు. సభ్యులుగా చేరాలంటే ఒక్కొక్కరు రూ.350 చెల్లించాల్సి ఉంటుంది.



రూ.4.44 కోట్ల పంట రుణాలు

చిన్న సన్నకారు రైతుల క్షేమం కోరి ఏర్పడ్డ పరపతి సంఘాలు రైతుల అభ్యున్నతికే మొదటి పీట వేస్తున్నాయనడంలో సందేహం లేదు. అదే తరహాలోనే శ్రీకాళహస్తి పీఏఎస్ నడుస్తోంది. ఈ మూడేళ్లలో శ్రీకాళహస్తి పీఏసీఎస్ నుంచి 4.44 కోట్ల పంట రుణాలను రైతులకు అందజేశారు. మొత్తం 1834 మంది రైతులు పంట రుణాలు పొందడం గమనార్హం. పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, బంగారంపై రుణాలు, పాడి సంపదపై రుణాలు కూడా అందజేస్తూ సంఘం సభ్యులకు బాసటగా నిలుస్తున్నారు.



7 శాతం వడ్డీతో రుణాలు

శ్రీకాళహస్తి పీఏసీఎస్‌లో జాతీయ బ్యాంకులతో సమానంగా 7 శాతంతో వడ్డీతోనే పంట రుణాలు అందిస్తున్నారు. అదేవిధంగా వ్యవసాయ అనుబంధంగా బంగారు రుణాలకు 7శాతం వడ్డీనే అమలు చేస్తున్నారు. నాన్ అగ్రికల్చర్ కింద అయితే 11 శాతం వడ్డీతో రుణాలు అందిస్తుండటం గమనార్హం. జాతీయ బ్యాంకులతో పోల్చితే సమయం ఆదా కావడంతో పాటు ప్రాసెసింగ్ ఫీజు కూడా అతితక్కువగానే ఉండటం పీపీఎస్‌లో వెసులుబాటు. జాతీయ బ్యాంకుల మాదిరిగానే బంగారంపై గ్రాముకు రూ.4200 ఇస్తుండటం గమనార్హం.

రైతుకు అండగా నిలబడుతున్నాం



పంట సాయం కోసం వచ్చే ప్రతి రైతుకు అండగా నిలబడుతున్నాం. తక్కువ వడ్డీతో రుణసాయం చేస్తున్నాం. రైతులపై ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా రైతుల నుంచి రుణాలు వసూలు చేస్తున్నాం. రుణాలివ్వడంలోనూ, వసూళ్లు చేయడంలోనూ సమతుల్యత సాధించడం వల్ల పీఏసీఎస్ లాభాలలో ఉంది- **సుబ్రమణ్యం, సీఈవో**

ఆదర్శ పీఏసీఎస్‌గా తీర్చిదిద్దుతా



నా హయాంలో నష్టాల్లో ఉ న్న పరపతి సంఘం లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సహకారం లో కార్యాలయానికి సొంత భవనాన్ని నిర్మించుకోగలిగాం. దాదాపు 7 వేల మంది సభ్యులు ఉండటం సంతోషదాయకం. ఆ సంఖ్యను మరింత పెంచుతాం. విరివిగా రుణాలిస్తాం. పీఏసీఎస్‌ను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం **-చెవిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఛైర్మన్**

పత్రికారంగం... సుందరయ్య



విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ద్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు. సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేను గానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు–అనుభవాలు'లో పేర్కొన్నారు.

ఫేస్‌బుక్, ట్విట్టర్

సోషల్ మీడియా భిన్నధోరణులు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచు కోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగించుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద మూకలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విషప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది.





నిజాం ఆంక్షలను అధిగమించి... 'గోల్కొండ' పత్రిక ప్రారంభం

తెలంగాణ ప్రాంతంలో తొలి దినపత్రికను స్థాపించి, నిర్వ హించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిదే. ఈనాటి పరిశోధకులకు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే ఆధార గ్రంథాన్ని రచించిన ప్రముఖ చరిత్రకారు డాయన. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటికలపూడి గ్రా మంలో 1896లో ఆయన జన్మించారు. కర్నూలు, మద్రాసులో విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఆనాటి నిజాం ప్రభు త్వం పెట్టిన ఆంక్షలను అధిగమించి 1929 మే 10వ తేదీన గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తొలుత ఆయన 'ఆంధ్ర' అనే పేరుతో పత్రిక ను స్థాపించడానికి ప్రయత్నించగా నిజాం ప్రభుత్వం నిరాకరించింది. విధిలేక 'గోల్కొండ' పేరుతో పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికద్వారా ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజలను చైతన్యం చేయ డానికి కృషి చేశారు. వారానికి రెండుసార్లు వె లువడే 'గోల్కొండ' పత్రిక కొంతకాలానికి దిన పత్రికగా మారింది. తన పత్రికద్వారా ప్రతా పరెడ్డి నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమ ఉద్ధృతికి జీవితాన్ని అర్పించారు. అంతకుముందున్న 'ఆంధ్ర జనసంఘం"కు "ఆంధ్ర మహాసభ" అ నే పేరును పెట్టింది ఆయనే. 1930 మార్చి 3 వ తేదీన మెదక్‌జిల్లాలోని జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభకు ప్రతాపరెడ్డి గారు అధ్యక్షత వహించారు. గోల్కొండ పత్రికను 1948 వరకు నిర్వహించారు.













శ్రీకాళహస్తి సాంబ



- శ్రీకాళహస్తి నుంచి వెండితెరకు గుర్తింపు
- సీరియల్స్, షార్ట్‌ఫిల్మ్‌లలో యువతకు తర్ఫీదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆయనది మధ్య తరగతి కుటుంబం, సినిమాలంటే మహా ఇష్టం. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు ఆయన అభిమాన నాయకులు. వారి సినిమాలు చూసి తానూ సినిమాల్లో నటించాలనే ఆసక్తితో చదువును ఇంటర్మీడియట్‌తోనే ముగించాడు. సినిమాల్లో పాత్ర కోసం హైదరాబాదు బాట పట్టాడు. అనతికాలంలోనే తన నటనా కౌశలంతో అందరి అభిమానం చూరగొన్నాడు. కట్ చేస్తే వెండితెరపై సినిమాలు, బుల్లితెరపై సీరియల్స్, టెలిఫిల్మ్‌లు, డాక్యుమెంటరీలు, లఘు చిత్రాల్లో బిజీగా నటిస్తున్నారు. శ్రీకాళహస్తి లాంటి చిన్నపట్టణం నుంచి వెండితెర, బుల్లితెరపై రాణిస్తున్న అతికొద్దిమందిలో నిలిచారు. ఆయనే శ్రీకాళహస్తి సాంబ.....

శ్రీకాళహస్తి 'సాంబ' అసలు పేరు మొహమ్మద్ రషీద్ అహ్మద్. శ్రీకాళహస్తి పట్టణంలోని పెద్దమసీదు వాసి. ఈయన తండ్రి మహబూబ్బాషా, విశ్రాంత ఆర్అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్. తల్లి గౌనున్నీసా బేగం. వీరిది మధ్య తరగతి కుటుంబం. రషీద్‌కు బాల్యం నుంచి సినిమాలంటే మహా మక్కువ. సినిమాలపై మక్కువతో ఇంటర్మీడియట్‌లోనే చదువుకు పుల్‌స్టాప్ పెట్టేశాడు. శ్రీకాళహస్తి నుంచి హైదరా బాదుకు వెళ్లాడు. అక్కడ సినీ పరిశ్రమతో సం బంధం ఉన్న వారితో పరిచయం ఏర్పరచుకున్నాడు. వారి సాయంతో మెల్లిగా సినిమాల్లోకి అడుగు పెట్టాడు. నట సామ్రాట్ డాక్టర్ మోహన్‌బాబు నటించిన సోగ్గా డి పెళ్ళాంలో మొదట నటించే అవకాశం దక్కించుకున్నారు. మొదటి అవకాశంలోనే రషీద్ తన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆ తరువాత ఆయనకు పలు సినిమాల్లో నటించే అవకాశం లభిం చింది. ఇప్పటివరకు రషీద్ తెలుగులో అమ్మా నాగమ్మ, కలెక్టరుగారు, అడవిలో అన్న, అది రింది అల్లుడు, ఒసేయ్ రాములమ్మ, శుభాకాంక్షలు, రథయాత్ర, కుచ్చి కుచ్చి కూన మ్మ, స్టూడెంట్ నెంబరు1. తారకరా ముడు, అస్త్రం, ఇద్దరం, సింధూరి, సాంబ, రాయుడుగారు నాయుడు గారు, ఖలేజా, పోలీస్ రక్షణ, జగ న్నాయకుడు, చామంతి సినిమాల్లో నటించాడు. ఇక తమిళంలో ఒరు ఊరిలే రెండ్ రాజులో నటించాడు. జూనియర్ ఎన్టీఆర్ కథానాయకునిగా ఉన్న 'సాంబ' సినిమాలో రషీద్ నటించిన పాత్రకు మంచి గుర్తింపు లభించడంతో ఈయన సాంబ రషీద్‌గా మారిపోయాడు. ఇపుడు ఈయన్ను శ్రీకాళహస్తిలో అందరూ సాంబా రషీద్ అంటూ పిలుస్తుండటం గమనార్హం. రషీద్ అహ్మద్‌కు పలు పర్యాయాలు సన్మానాలు, సత్కారా లు జరిగాయి. 2005 నవంబరు 2వ తేదీన తిరుపతి మహతి ఆడిటోరియంలో "సురక్షిత ప్రయాణం' అనే టెలీఫిలింలో నటించినందుకు అప్పటి జిల్లా ఎస్పీ గోపాలకష్ణ నుండి ప్రభుత్వం తరపున ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇక 2010లో గురుమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈయనకు ఉగాది పురస్కారం బహూకరించారు. సాంబా రషీద్‌లో టాలెంట్ ఉన్నా గుర్తింపు ఉన్న పాత్రలను దర్శకులు ఇవ్వకపోవ డంపై శ్రీకాళహస్తి వాసులు పెదవి విరుస్తున్నారు. వెండితెరలో ఉన్న రాజకీయాలు ఆయనకు అవకాశాలు రానీయకుండా చేశాయని పలువురు చర్చించుకుంటున్నారు.





యువతను సానబెట్టడంలో బిజీబిజీ

సాంబ రషీద్ వృత్తి రీత్యా ప్రస్తుతం ఓ అధికారి వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్నా కూడా నటనపై తనకున్న మక్కువను చంపుకోలేదు. ఓ వైపు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూనే మరో వైపు లఘుచిత్రాల్లో నటిస్తున్నారు. అంతేకాకుండా షార్ట్ ఫిలింలు తీయడంలో యువతకు తర్ఫీదినిస్తున్నారు. ఆయన తర్ఫీదులో కార్తీక్, రాజ్ బాషాలాంటి యువదర్శకులు తయారయ్యారు. కార్తీక్, రాజ్‌బాషా తీసిన లఘు చిత్రాలు నెట్టింట వైరల్ కూడా అయ్యాయి. అంతేకాకుండా రషీద్ కన్సెల్టెన్సీ ద్వారా పలువురు వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేసి తన సేవా గుణాన్ని, మానవత్వం చాటుతున్నారు.

అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ శ్రీ విద్యాజ్యోతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీవిద్యాజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. పదోతరగతి ఫలితాల్లో ఎవ రికీ దక్కని అప్రహిత విజయాలతో అగ్రగామిగా ని లుస్తోంది. తల్లిదండ్రుల బంగారు కలలను సాకారం చేస్తూ..విద్యార్థుల భవిష్యత్తుకు ఆశాజ్యోతిగా నిలు స్తోంది. అత్యున్నత విద్యాప్రమాణాలే తమ పాఠశా లకు ఇంతటి ఘనకీర్తిని తెచ్చిపెడుతునా న్నయని ఆ పాఠశాల కరెస్పాండెంట్ సంయుక్తారెడ్డి, ప్రధానోపా ధ్యాయుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు ఉండాలనే ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు వారి పిల్లలను విద్యాజ్యోతి స్కూల్‌కు పంపుతున్నారని చెప్పారు. వారి కలలను నెర వేర్చేలా మా పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ దూసుకుపోతోందని వివరించారు. ప్రతి ఏడాది పది ఫలితాల్లో విద్యాజ్యో తిదే ప్రథమస్థానమని, ర్యాంకుల పంట పండించడం ఒక్క విద్యా జ్యోతికే సాధ్యమని హర్షం వ్యక్తం చేశారు. విశాలమైన గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, వెంటిలేషన్ సౌకర్యం, క్రమశిక్షణ, గుణాత్మక విద్య తమ పాఠశాలకు ఉత్తమ ఫలితాలను అందించేలా చేస్తున్నాయని వివరించా రు. విలువలతో కూడిన విద్యను అందించడం వల్లే పదిలో అత్యుత్తమ ఫలితా లు సాధ్యపడ్డాయని చెప్పుకొచ్చారు. విద్యారం గంలో తాము చేస్తున్న కృషికి గాను గురుబ్ర హ్మ అవార్డును కూడా వరించిందని ఆనందం వ్యక్తం చేశారు. బస్సు, హాస్టల్ సౌకర్యం పాఠ శాలకు కల్పించామని, ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు సెల్: 9966391914 నంబరును సంప్రదించాల్సిందిగా కోరారు. మన స్కూల్ ఖ్యాతిని మనం చెప్పుకోవడం కాదు.. ఫలి తాలే పదిమంది చేత చెప్పించాలనే నినాదంతో పాఠశాల నడుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రు లు వారి పిల్లలను విద్యాజ్యోతిలో చేర్పించి బంగారు కలలకు బాటలు వేసుకోవాల్సిందిగా కోరారు.







విద్యతో పాటు వృత్తి నైపుణ్యం

■ ప్రముఖ పరిశ్రమలతో 'నెప్' ఒప్పందాలు ■ క్రీడలకూ అధిక ప్రాధాన్యం ■ అభివృద్ధి దిశగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అక్కరకు రాని చదువు వ్యర్థం అంటారు పెద్దలు..!! సాదా సీదా చదువులు..బట్టీ మస్తిష్కాలతో ఏమీ సాధించలేమన్నది అక్షర సత్యం..ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే భిన్నంగా ఆలోచించే శక్తి, సృజనాత్మకత, కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తి నైపుణ్యాలను ప్రతి విద్యార్థీ కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. అందుకు తగ్గట్లుగానే పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తి నైపుణ్యతలో తర్ఫీదునిచ్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది. క్రీడలకూ అధిక ప్రాధాన్యతినిస్తూ దేశానికి ప్రాతినిధ్యం వహించేలా క్రీడాకారిణులను తయారు చేస్తోంది. ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్, జేకేసీ కో-ఆర్డినేటర్, ఫిజికల్ డైరక్టర్ నరసింహారావు పర్యవేక్షణలో దినదినాభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గూర్చి క్లుప్తంగా 'ప్రజాశక్తి' పాఠకుల కోసం...

మహిళలు ఉన్నత విద్యనభ్యసించాలన్న సంకల్పంతో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణానికి 2.5 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. 1988లో మహిళా డిగ్రీ కళాశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా మహిళా డిగ్రీ కళాశాల జిల్లాలోనే టాప్ కాలేజీల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది. కళాశాల సాధిస్తున్న ఫలితాలు, నిర్వహణను చూసి హెచ్‌వైఎం సంస్థ 'ఐఎస్‌వో' గుర్తింపు కూడా ఇచ్చింది. 26 మంది అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఇక్కడ విద్యార్థులకు బోధన చేస్తున్నారు. ప్రస్తుతం 350 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఏటా విడుదలవుతున్న డిగ్రీ ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత ఇక్కడ నమోదవుతోంది. ఈ ఏడాది కూడా 90 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం గమనార్హం.

వృత్తి నైపుణ్యతకు బాటలు

పారిశ్రామిక అవసరాలకు అనుగుణమైన విద్యా వ్యవస్థ లేకపోవడంతోనే దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇస్తేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని నిరుద్యోగ సమస్యను అధిగమించొచ్చని చెబుతున్నారు. అయితే ఈ దిశగానే అడుగులు వేస్తోందీ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల. జేకేసీ(జవహర్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో విద్యార్థినుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, వృత్తి నైపుణ్యతను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా విద్యార్థినుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. జేకేసీ కో-ఆర్డినేటర్ మాలతీ గేబ్రియేల్ సమక్షంలో విద్యార్థినులు చదువు, వృత్తి నైపుణ్యతలోనూ తర్ఫీదు పొందుతున్నారు.

ప్రముఖ పరిశ్రమలతో 'నెప్' ఒప్పందాలు

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(నెప్)లో భాగంగా ప్రముఖ పరిశ్రమలతో డిగ్రీ కళాశాల యాజమాన్యం ఒప్పందాలు చేసుకుంటోంది. డిగ్రీ చదివేందుకు కళాశాలలో చేరుతున్న ప్రతి విద్యార్థిని నెప్ ఒప్పందానికి లోబడి నడుచుకోవాల్సి ఉంటుంది. అందులో భాగంగా ప్రతి సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు అన్ని గ్రూపుల వారికి కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా మొదటి ఏడాది విద్యార్థినులు 2 నెలల పాటు కమ్యూనిటీ ప్రాజెక్టు సర్వీసుపై అధ్యయనం చేయాల్సి ఉంటుంది. రెండో ఏడాది పరిశ్రమల ప్రతినిధులతో ఒప్పందాలు కుదుర్చుకోవాల్సి ఉంటుంది. మూడో ఏడాది ఆర్నెళ్ల పాటు అప్రెంటీస్ విధానంలో కొలువులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇలా విద్యార్థినుల ఉద్యోగ, ఉపాధికి యాజమాన్యం భరోసా కల్పిస్తోంది. ప్రస్తుతం 160 మంది విద్యార్థినులు ప్రముఖ డిక్సన్ కంపెనీలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకుని ఉద్యోగాలు పొందేందుకు సిద్ధంగా ఉండటం గమనార్హం.





క్రీడలకూ అధిక ప్రాధాన్యత

విద్యార్థికి చదువులెంత ముఖ్యమో..ఆటలూ అంతే ముఖ్యం క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక ధారుఢ్యాన్ని పెంపొందిస్తాయి. ఇందులో భాగంగా ఫిజికల్ డైరక్టర్ నరసింహారావు ఆధ్వర్యంలో మెరికల్లాంటి క్రీడాకారిణిలు తయారవుతున్నారు. ప్రతి ఏటా కనీసం 30 మంది క్రీడాకారిణులను జాతీయ స్థాయిలో ఆడించాలన్నది ఆయన కల. అందుకు తగ్గట్లుగానే బాల్ బ్యాడ్మింటన్‌లో మెరుగ్గా శిక్షణ ఇస్తూ క్రీడాకారిణుల ప్రతిభను వెలికి తీస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో గతేడాది నలుగురు విద్యార్థినులు జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనడం గమనార్హం. అదేవిధంగా అథ్లెటిక్స్‌లోనూ విద్యార్థినులు ప్రావీణ్యత సాధించేలా ఆయన శిక్షణ ఇస్తున్నారు. అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో ఫిజికల్ డైరక్టర్ నరసింహారావు మూడు బంగారు సాధించడం ఇందుకు నిదర్శనం.

మౌలిక వసతులు కల్పిస్తే మరింత ముందుకు

సుమారు 350 మంది విద్యార్థినులు చదువుకుంటున్న మహిళా డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కొరత కూడా కొంత మేర వేధిస్తోంది. ఇంకా ఏడు అదనపు గదులు, రెండు ల్యాబుల అవసరం ఉంది. టాయిలెట్లు, ప్రహరీ మరమ్మతులు పూర్తి కావాల్సి ఉంది. కళాశాల స్థలం ఇంకా తెలుగు గంగ ప్రాజెక్టు అధికారుల పేరిటే ఉండటంతో అదనపు భవనాల నిర్మాణ సమస్య తలెత్తుతోంది. ఫలితంగానే నాడు-నేడుకు కళాశాల ఎంపిక కానట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని కళాశాల అభివృద్ధికవసరమైన తోడ్పాటునందించాల్సిన అవసరం ఎంతైనాఉంది.

వృత్తి నైపుణ్యమూ అవసరమే

పోటీ ప్రపంచంలో రాణించాలన్నా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలన్నా చదువుతో పాటు వృత్తి నైపుణ్యత కూడా అవసరమే. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధిస్తే ఇంటర్వ్యూల్లో రాణించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో విద్యార్థినులకు ముందస్తుగా ఇంటర్న్‌షిప్ ఇవ్వడం ద్వారా వారి భవితకు భరోసా వస్తుంది. ఆ దిశగా కళాశాల ముందుకు వెళ్తుండటం సంతోషాన్నిస్తోంది. కళాశాలకవసరమైన మౌళిక వసతులు కల్పిస్తే మరింత మంది పేద విద్యార్థినులు చదువుకునే అవకాశం ఉంటుంది **- రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్**

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి
నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
తొట్టంబేడు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల
అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ,
ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు

పి. ఆనందరావు,
ఎ.ఎస్.డబ్ల్యు.ఓ, శ్రీకాళహస్తి.

హేమలత,
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,
ప్రభుత్వ బాలికల హాస్టల్ -1, 2, శ్రీకాళహస్తి

సందిగ్ధంలో మన్నవరం

■ బడ్జెట్ కేటాయింపుల్లో దక్కని చోటు

■ ఉద్యోగం, ఉపాధి హుళక్కే..!

■ దుకాణం సర్దుకున్న సంస్థలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

"ఆరు వేల కోట్లు..పదిహేను వేల ఉద్యోగాలు..ఏడొందల యాభై ఎకరాలు" ఇవీ మన్నవరం విద్యుత్ ఉపకరణాల తయారీ పరిశ్రమ విశేషాలు. రాయలసీమ ప్రాంత కరువు జిల్లాల వరమని భావించిన మన్నవరం పరిశ్రమ కోసం కేటాయించిన నిధులు, భూములు ఇవీ. వస్తాయనుకున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడానూ. అయితే అందరి ఆశలను అడియాశలు చేస్తూ..మన్నవరం భెల్ పరిశ్రమ మూసివేత దిశగా అడుగులు వేస్తోంది. పరిశ్రమ అనుబంధంగా పనిచేస్తున్న కొన్ని సంస్థలు ఇప్పటికే ఎన్‌బీపీపీఎల్‌తో తమ ఒప్పందాలను రద్దు చేసుకుని తిరోగమన బాట పట్టేశాయి. ఆ సంస్థల్లో ఒప్పంద ఉద్యోగులు, కార్మికులుగా ఉపాధి పొందుతున్న అందర్నీ తొలగించేశారు.

మన్నవరమిక మూతేనా..!!

నాలుగు రాష్ట్రాలతో పోటీపడి మరీ మన్నవరం భెల్ పరిశ్రమను ఏపీకి వచ్చేలా చేశారు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. మొదట్లో కడపలో పెట్టాలని డిమాండ్లు వచ్చినా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి-వెంకటగిరి మార్గంలోని మన్నవరం అనుకూలంగా ఉండటంతో ఇక్కడికి తరలించారు. ఈ నేపథ్యంలో 2010 సెప్టెంబర్ 1వ తేదీన చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద భారీ విద్యుత్ ఉపకరణాల తయారీ పరిశ్రమ బెల్‌కు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. రెండు దశల్లో పరిశ్రమను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.6 వేల కోట్లు నిధులు కేటాయించింది. పరిశ్రమ స్థాపన కోసం మన్నవరం, కల్వకుంట, కాలంపల్లి తదితర గ్రామాల పరిధిలో సుమారు 750 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించారు. పరిశ్రమలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా 6 వేలు, పరోక్షంగా 10 వేల ఉద్యోగాలను వస్తాయని, అయితే ఆరంభంలో పనులు కాస్త జోరుగానే సాగినా..'రాను రాను రాజుగారి గుర్రం గాడిదైనట్లు' పనులు అటకెక్కేశాయి. అయితే పదేళ్ల గడుస్తున్నా ప్రారంభంలో నెలకొల్పిన భవనాలు, రోడ్లు మాత్రమే ఇప్పటికీ దర్శనమిస్తుండటం గమనార్హం. పరిశ్రమకు పూర్తి స్థాయిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం, 2014లో బీజేపీ అధికారం చేపట్టాక నిధుల రాక మరింత జాప్యం కావడంతో మన్నవరం పరిశ్రమపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి. ఒకానొక దశలో మన్నవరాన్ని రాజస్థాన్‌కు తరలిస్తున్నట్లు పుకార్లు షికార్లు చేశాయి. దీంతో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, నిరుద్యోగ యువత కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగారు. మన్నవరాన్ని ఎక్కడికీ తరలించేది లేదని కేంద్రం స్పష్టం చేయడంతో ఆందోళనలు తగ్గాయి.

అయితే చాపకింద నీరులా మన్నవరం మూసివేత పనులు ఊపందుకుంటున్నాయడానికి ఇటీవల అక్కడ జరుగుతున్న కొన్ని సంఘటనలు ఉదాహరణగా నిలుస్తున్నాయి. అరకొరగా సాగుతున్న విద్యుత్ ఉపకరణాల తయారీకి మ్యాన్ పవర్‌ను అందిస్తున్న కొన్ని సంస్థలు తమ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను దశలవారీగా తొలగిస్తూ దుకాణాలు సర్దుకున్నాయి. ఆ సంస్థ కాంట్రాక్టులను కూడా రద్దు చేసుకుని సెటిల్మెంట్లు కూడా చేసుకుంటున్నట్లు సమాచారం. దీంతో పరిశ్రమలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు సైతం వేరే ఉద్యోగాల వేటలో ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. పరిశ్రమలోని భారీ యంత్రాలను సైతం వేరే చోటుకు తరలిస్తున్నారని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది చెబుతుండటం గమనార్హం. భెల్ పరిశ్రమను ఇప్పటికే గుజరాత్ తరలించినట్లు ఊహాగానాలున్నాయి.

ఉద్యోగం, ఉపాధి హుళక్కే..!

మన్నవరం పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 6 వేల ఉద్యోగాలు, పరోక్షంగా 15 వేల మందికి ఉపాధి కల్పించాలన్న కేంద్రం లక్ష్యం హుళక్కేనని తేలిపోయింది. పరిశ్రమను నెలకొల్పి పదేళ్లైనా ఇప్పటి వరకు కనీసం 500 మందికి కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదు. పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం మాటే మరిచారు. మొత్తంగా పరిశ్రమలో ఉద్యోగాలు చేసింది కేవలం 150 మందికి మాత్రమే. అందులో 14 మంది రెగ్యులర్ ఉద్యోగులు కాగా, తక్కిన వారంతా కాంట్రాక్టు పరిధిలో పనిచేసిన వారే. యుటిలిటీ పవర్ టెక్ లిమిటెడ్ ప్రైవేటు సంస్థ పరిశ్రమకు మ్యాన్ పవర్‌ను అందించింది. అయితే పరిశ్రమను మూసేసే పరిస్థితికి తేవడంతో ఆ సంస్థ అందులో పనిచేసి కాంట్రాక్టు కార్మికులను ఎలాంటి కారణాలు చూపకుండానే తొలగించేసింది. దీంతో ఆ సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులంతా రోడ్డునపడ్డారు. ఇందులో స్థానికంగా ఉపాధి పొందుతున్నవారు 36 మంది ఉన్నారు. మన్నవరంను నమ్ముకునే తమ భూములను అమ్ముకున్నామనీ, ఇంటికో ఉద్యోగం ఆశచూపి చివరకు రోడ్డునపడేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మన్నవరం పరిశ్రమను చూసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసిన వ్యక్తులకు గట్టి దెబ్బే తగిలింది. మన్నవరం చుట్టుపక్కల రూ.కోట్లు కుమ్మ రించి వెంచర్లు వేశారు. అయితే పరిశ్రమ మందగమనం పాలవడంతో రియల్ ఎస్టేట్‌పై దెబ్బపడిపోయింది. రైతులకు మాత్రం లాభం చేకూరింది.

దగా చేశారు



మన్నవరం పరిశ్రమను రాయలసీమకే తలమానికమన్నారు. 20 వేల ఉద్యోగాలు ఇస్తామన్నారు. స్థానికులకే అధిక భాగమన్నారు. ఉద్యోగాలు, రియల్ ఎస్టేట్‌ను నమ్ముకుని ఉన్న భూములు అమ్ముకున్నాం. కట్ చేస్తే మన్నవరం వచ్చింది. కానీ ఉత్పత్తే జరగలేదు. ఉద్యోగాలిచ్చారు...ఉన్నఫళంగా తీసేశారు. నమ్మించి ధగా చేశారు. ఇప్పటికైనా వైసీపీ, టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో మన్నవరంపై పెద్ద ఎత్తున పోరాటం చేసి తిరిగి సాధించుకోవాలి

జగన్, మన్నవరం.

మన్నవరం వైపు చూడండి ఎంపీ, ఎమ్మెల్యే గారూ...

ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు 2016 మార్చిలో మన్నవరం పూర్వవైభవానికి పెద్ద ఎత్తున పోరాటం చేశారు. శ్రీకా ళహస్తి పట్టణం నుంచి మన్నవరం వరకు సుమారు 28 కిలో మీటర్ల దూరం పాదయాత్ర చేపట్టారు. పరిశ్రమ వద్ద ఆందోళన చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మానసపుత్రికైన మన్నవరంను టీడీపీ, బీజేపీలు మూసివేసే ప్రయత్నాలు చేస్తున్నాయంటూ ఆరోపించారు. అయితే ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. మధుసూదన్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేగా గెలిచారు. కేంద్రంతో వైసీపీ ప్రభుత్వం సఖ్యతతో వ్యవహరిస్తోంది. అయినా మన్నవరం ప్రాజెక్టుకోసం కేంద్రం బడ్జెట్‌లో నయాపైసా కూడా రాల్చలేదు. దీంతో మన్నవరంపై మరోమారు నీలినీడలు అలముకుంటున్నాయి. అదేవిధంగా శ్రీకాళహస్తి నివాసే అయిన తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి సైతం మన్నవరంపై నోరు మెదపకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆయన ఎంపీ అయ్యి మూడేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు మన్నవరం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి. ప్రతిపక్ష నేతగా మన్నవరంపై పోరాటం చేసిన బియ్యపు మధుసూదన్‌రెడ్డి శాసన సభలో, ఎంపీ గురుమూర్తి పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు.



భూముల 'రీ సర్వే' చారిత్రాత్మకం

■ పైసా ఖర్చు లేకుండా రైతుకు 'ఎల్పీఎం' ■ శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమం ఓ చారిత్రాత్మక ఘట్ట మనీ, పైసా ఖర్చు లేకుండా రైతుకు ఎల్పీఎం(ల్యాండ్ పార్శల్ మ్యాప్) అందివ్వబడుతుందని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కేఎస్ రామారావు అన్నారు. బ్రిటిష్ పాలన తర్వాత రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భూముల రీసర్వే కార్యక్రమం దేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టడం సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. వందేళ్ళకు మునుపు బ్రిటిష్ కాలంలో భూముల రీసర్వే కార్యక్రమం చేపట్టినట్లుగా చరిత్ర చెబుతోందనీ, స్వాతంత్రం వచ్చాక అక్కడక్కడ భూముల రీ సర్వే జరిగినా నామమాత్రంగానే ముగించారని వెల్లడించారు. అయితే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మేలు చేకూర్చేలా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో తొలివిడతగా భూముల రీ సర్వే కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. దాదాపు 90 శాతం సర్వే పూర్తయిందని అన్నారు. భూముల రీ సర్వే వల్ల రైతుకు పైసా ఖర్చు లేకుండా ల్యాండ్ పార్సల్మ్యాప్(ఎల్పీఎం) నంబర్లు అందజేయనున్నట్లు తెలిపారు. సంవత్సరాలు గడిచే కొద్దీ భూముల సారూప్యత, సర్వే నంబర్లు మారిపోయాయనీ, ఒకే సర్వే నంబర్ పై ఇద్దరు, ముగ్గురికి పట్టాలు జారీ చేసిన సందర్భాలు అనేకం చోటు చేసుకున్నాయని వివరించారు. వీటన్నింటికీ భూముల రీ సర్వే ద్వారా చెక్ పెడుతున్నట్లు విశధీకరించారు. తొలుత డ్రోన్ సాయంతో ఫీల్డ్ ఇమేజ్లు తీయడం జరుగుతుందనీ, వాటిని గూగుల్ మ్యాప్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. చివరగా సర్వేయర్లు నేరుగా పొలాలను పరిశీలించి హద్దుల నిర్ధారణ(గ్రౌండ్ ట్రూతింగ్) చేస్తారని చెప్పారు. హద్దుల నిర్ధారణలో రైతుల నుంచి ఎలాంటి ఆక్షేపణలు లేకుంటే వారికి ఎల్పిఎం నెంబర్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రంలో భూముల రి సర్వే కార్యక్రమం పూర్తయిన తదనంతరం సర్వే నంబర్లన్న మాటే వినపడదనీ, ఎల్పిఎం నంబర్లతోటే భూలావాదేవీలు జరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రిసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పరిశ్రమలకు నెలవు తొట్టంబేడు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లాలోని తొట్టంబేడు మండలం పరిశ్రమల ఏర్పాటుకు నెలవుగా ఉంది. ఇక్కడ వాతావరణం పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉండడంతో పరిశ్రమల యాజమాన్యాలు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే మండ లంలోని తాటిపర్తి గ్రామంలో కజారియా ఫ్లోరా టైల్స్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు కాగా, మండ లంలోనే ఉన్న రౌతుసూరమాల గ్రామం సమీపం లో సుమారు 758.15కోట్ల పెట్టుబడితో ఇం టీరియర్ వర్క్స్, ఫర్నిచర్ తయారీ రంగంలో పేరుపొందిన గ్రీన్ప్లై పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు కానుంది. మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు తయారీప్లాంటు ఏ ర్పాటుచేయడంద్వారా పలువురికి ఉపాధి అవకా శాలు కలగనున్నాయి. దేశంలోని గుజరాత్, నాగా లాండ్, ఉత్తరాఖండ్ తదితర చోట్ల తమ ఉత్పత్తుల తయారీ యూనిట్లు కలిగి ఉన్న ఈ సంస్థ తన రెండవ మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు ఏప్రిల్లో ప్రభు త్వానికి నివేదిక అందించింది.

నిజాం ఆంక్షలను అధిగమించి...

'గోల్కొండ' పత్రిక ప్రారంభం

తెలంగాణా ప్రాంతంలో తొలి దినపత్రికను స్థాపించి, నిర్వ హించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిదే. ఈనాటి పరిశోధకులకు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే ఆధార గ్రంథాన్ని రచించిన ప్రముఖ చరిత్రకారుడాయన. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటికల పూడి గ్రామంలో 1896లో ఆయన జన్మించారు. కర్నూలు, మద్రాసులో విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఆనాటి నిజాం ప్రభుత్వం పెట్టిన ఆంక్షలను అధిగమించి 1929 మే 10వ తేదీన గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తొలుత ఆయన 'ఆంధ్ర' అనే పేరుతో పత్రికను స్థాపించడానికి ప్రయత్నించగా నిజాం ప్రభుత్వం నిరాకరించింది. విధిలేక 'గోల్కొండ' పేరుతో పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికద్వారా ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజలను చైతన్యం చేయడానికి కృషి చేశారు. వారానికి రెండుసార్లు వెలువడే 'గోల్కొండ' పత్రిక కొంతకాలానికి దినపత్రికగా మారింది. తన పత్రికద్వారా ప్రతాపరెడ్డి నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమ ఉధృతికి జీవితాన్ని అర్పించారు. అంతకుముందున్న 'ఆంధ్ర జనసంఘం"కు "ఆంధ్ర మహాసభ" అనే పేరును పెట్టింది ఆయనే. 1930 మార్చి 3వ తేదీన మెదక్‌జిల్లాలోని జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభకు ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆయనకు అండగా రాజాబహదూర్ వెంకటరామారావు గారు తోడ్పడేవారు. గోల్కొండ పత్రికను 1948 వరకు నిర్వహించారు. ఆ తర్వాత కొంతకాలం నూకల నరోత్తమరెడ్డి సంపాదకత్వం వహించారు. ఆంధ్రోద్యమ ఆరంభం, విజయసాధనకు పరిపూర్ణ సాక్షి అయిన 'గోల్కొండ' పత్రిక 41 ఏళ్ల అనంతరం 1966లో ఆగిపోయింది.















నేడు ముక్కంటి సన్నిధిలో 'భక్త కన్నప్ప-2' ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం భక్త కన్నప్ప-2 సినిమా ప్రారంభోత్సవాన్ని నిర్వహించనున్నారు. 24 ప్రేమ్స్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మంచు అవరామ్ భక్త, మంచు ఐరా సమర్పణలో భక్త కన్నప్ప-2 చిత్రం రూపుదిద్దుకోనుంది. ముక్కంటి సన్నిధిలో జరగనున్న సినిమా ముహూర్తపు సన్నివేశానికి విలక్షణ నటుడు డాక్టర్ మంచు మోహన్ బాబు, ప్రముఖ హీరో మంచు విష్ణు, ఆ చిత్ర బృందం పాల్గొంటారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర ప్రాసస్త్యమ్ పై జరిగే ఈ సినిమా ప్రారంభోత్సవ ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. భక్తకన్నప్ప-2 చిత్ర ప్రారంభోత్సవానికి ప్రజల ఆశీస్సులు కావాలని ఆనంద్ కోరారు.

నిజానికి నిలువుటద్దం 'ప్రజాశక్తి'

ఘనంగా 'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'నిజానికి నిలువుటద్దం 'ప్రజాశక్తి' అని పలువురు వక్తలు కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఒక్కో పత్రికది ఒక్కో అజెండాగా సాగుతున్న నేపథ్యంలో 'ప్రజాశక్తి'ది మాత్రం ప్రజల పక్షమేనంటూ కొనియాడారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గురువారం ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ సభను నిర్వహించారు. సభకు ప్రజాశక్తి జిల్లా మేనేజర్ సీఎస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి మాట్లాడుతూ వాస్తవాలకు అద్దం పట్టేలా ప్రజాశక్తి కథనాలుంటాయని చెప్పారు. తన తండ్రి గెలుపుకోసం చదువుకు స్వస్తి పలికి పాదయాత్ర చేస్తూ చెమటోడ్చుతున్న క్రమంలో తనను తొట్టతొలిగా రాజకీయంగా వెలుగులోకి తెచ్చినదీ, మంచి గుర్తింపు వచ్చేలా చేసినది 'ప్రజాశక్తి' దినపత్రికేనంటూ కొనియాడారు. ప్రజాశక్తి దినపత్రిక వాస్తవాలను నిర్భయంగా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా రాస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై తాము నిలబడేలా ఉన్నత చదువులు చదవాలన్నారు. కుటుంబం మనకిస్తున్న స్వేచ్ఛను దుర్వినియోగపర్చకుండా ఉన్నతంగా ఎదిగేందుకు బాటలు వేసుకోవాలని సూచించారు. మహిళల్లో విద్యార్థి దశ నుంచే చైతన్యం వస్తే సొంతకాళ్లపై నిలబడగలికే శక్తిని కూడగట్టుకోగలరని అన్నారు. అనంతరం ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు. ప్రజాశక్తి బ్యూరో ఇన్‌ఛార్జి వళిగళం గోపి, డివిజన్ ఇన్‌ఛార్జి కిషోర్, సురేష్, పాత్రికేయులు కామేష్, ధనశేఖర్, వెంకటేష్, సీపీఎం నాయకులు పెనగడం గురవయ్య, కుమార్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ప్రజలే ఓనర్లు: సీఎస్ ప్రసాద్, ప్రజాశక్తి మేనేజర్



ప్రజాశక్తి దినపత్రికకు ఓనర్లు లేరు. ప్రజలే ఈ పత్రికకు ఓనర్లు. ప్రతి అక్షరం-ప్రజల పక్షం అన్న ప్రజాశక్తి నినాదం అక్షర సత్యం. కార్పొరేట్లు రాజ్యమేలుతున్న భారతదేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు మార్గదర్శకం చేస్తోన్న ఏకైక పత్రిక ప్రజాశక్తి. విశ్వ విజ్ఞానాన్ని, శాస్త్ర పరిజ్ఞానాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, బతికే ధైర్యాన్ని ప్రజకలకందిస్తున్న ఏకైక పత్రికను అందరూ ఆదరించాలి. అప్పుడే భవిష్యత్‌కు భరోసా ఉంటుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వెలుగెత్తి చూపే ప్రజాశక్తి దినపత్రికను అందరూ చదవాలి.

ప్రలోభాలకు అమ్ముడు పోని పత్రిక - ఉన్నం వాసుదేవ నాయుడు, వైసీపీ కన్వీనర్, తొట్టంబేడు




నిజాలను నిర్భయంగా రాస్తూ.. వాస్తవాలకు దర్పణం పడుతూ ప్రలోభాలకు అమ్ముడు పోని ఏకైక పత్రిక ప్రజాశక్తి. ఓర్పు, నేర్పు, పరిణిత సాధించడం వల్లే ప్రజా శక్తి యాజమాన్యం పోటీని తట్టుకుని నెట్టుకు రాగల్గుతున్నారు. అదేవిధంగా విద్యార్థినులు చదువులను ఓర్పుతో నేర్పుగా నేర్చుకుని క్రమశిక్షణతో పైకి రావాలి. రాజకీయాల్లో సైతం రాణించాలి. రాజకీయాలతో పాటు యువత, మహిళలకవసరమైన సందేశాత్మక కథనాలు ప్రజాశక్తిలో రావాలని కోరుకుంటున్నాం.

నిజాన్ని బతికిస్తున్న పత్రిక: శ్రీనివాసులు, ప్రజాశక్తి , జిల్లా ఇన్‌ఛార్జి



దేశంలో నిజాన్ని బతికిస్తున్న పత్రిక ఏదైనా ఉందంటే అది ప్రజాశక్తి మాత్రమే. రాజకీయాలకు, బంధుప్రీతికి, అస్పృశ్యతకు దూరంగా ఉంటూ బడుగు బలహీన వర్గాలు, పీడిత, బాధిత అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజాశక్తి దినపత్రిక నిలుస్తోంది. తక్కిన పత్రికలు దాదాపు కార్పోరేట్లకు అండగా నిలుస్తున్నాయి. నిజం మీ నేస్తంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రజాశక్తిని చదవాలి. పుట్టిన ప్రతి వ్యక్తి జీవితం రాజకీయంతో ముడి పడి ఉంటుంది. దేశ రాజకీయాలను, ప్రజల భవిష్యత్తును కళ్లముందుంచే ప్రజాశక్తి దినపత్రికను ప్రతి ఒక్కరూ చదవాలి. మహిళలు ఈ పత్రికను చదవడం ఎంతో అవసరం.

ప్రజాశక్తి వార్తా కోణం భిన్నం: గంధం మణి, సీపీఎం పట్టణ బాధ్యులు



వార్తను నిజరూపంలో రాయడంలో ప్రజాశక్తి దినపత్రిక ఓ ప్రత్యేకం. చాలా పత్రికలు వారి సొంత అజెండాలతో వార్తలోని నిజాలను వక్రీకరించి రాస్తుంటాయి. అదే ప్రజాశక్తిలో వాస్తవాలు అద్దం పట్టేలా అక్షరాలుంటాయి. ఉదాహరణకు మణిపూర్ ఘటనలో కుకీలపై హిందూత్వ వాదుల పైశాచికత్వాన్ని సభ్య సమాజానికి తెలియజేయడంలో చాలా పత్రికలు విఫలమయ్యాయి. పైగా వాస్తవాలను వక్రీకరించి రాసాయి. అయితే ప్రజాశక్తి మణిపూర్‌లో కుకీలపై హిందూత్వ వాదులు చేస్తున్న ఘోరాలను, ఆకృత్యాలను కళ్లకుకట్టినట్లు సభ్య సమాజానికి తెలియజేసింది. నిజానికి మణిపూర్ అల్లర్ల వెనక దాగున్న పకృతి వనరులను కొల్లగొట్టే రహస్యాన్ని బయటపెట్టింది.

'డీఏ' వైపు రాజకీయ పార్టీలు

'ఆనందనిలయం' మద్దతు దిశగా శ్రీనివాస్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' తన తండ్రి కోరికని, అది తీర్చే షరతుతో ఏ పార్టీ నుంచి అయినా ఎంఎల్ఏగా పోటీచేసేందుకు డిఏ శ్రీనివాస్ సమాయత్తం అవుతున్నారు. అయితే చిత్తూరు నుంచి పోటీ చేస్తారా? తిరుపతి ఎంఎల్ఏ అభ్యర్థిగా బరిలో దిగుతారా అన్నది 2024 ఎన్నికల నాటికి ఏ పార్టీ అతని డిమాండ్ దిశగా దగ్గరవుతుందో వేచి చూడాల్సిందే.

రాజకీయ దిగ్గజం, ప్రముఖ వ్యాపారవేత్త డికె ఆదికేశవులునాయుడు తనయుడు డిఏ శ్రీనివాస్. జిల్లాలో రాజకీయంగా కీలకపాత్ర పోషించాలని చూస్తున్నారు. అయితే తన తండ్రి ఆదికేశవులునాయుడు చిరకాల కోరిక తీర్చేందుకు ఏ పార్టీ సిద్ధమయితే అటువైపు మొగ్గుచూపేందుకు సిద్ధమవుతున్నారు. 2019లో తిరుమల ఆలయంలో ఆనందనిలయం అనంత స్వర్ణమయం అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తిరుమలలో కలిశారు. సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రాజెక్టు అంధకారంలో పడింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో తనను ఎంఎల్ఏ అభ్యర్థిగా ఎంపిక చేయాలని తనను సంప్రదించే రాజకీయ పార్టీల ముందు తన డిమాండ్‌ను తీసుకెళుతున్నారు.

వైఎస్ఆర్‌సిపి తరపునే పోటీ చేసేందుకు డిఏ శ్రీనివాస్ ఆసక్తి కనబరుస్తున్నారని అనుచరులు చెబుతున్నారు. తన తల్లి డిఏ సత్యప్రభ టిడిపిలో ప్రాతినిధ్యం వహిస్తున్నపుడు ఆ పార్టీ నేతలు ఆమెను అవమానించారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరి టిడిపి, వైసిపి అధినేతల ఆలోచనలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

ముడుపుల కోసమే మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు: మధు

తిరుపతి(మంగళం): ముడుపుల కోసమే రాష్ట్ర అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై బోడె రామచంద్ర యాదవ్ అనవసర విమర్శలు చేస్తున్నారని వైసిపి ఎస్సి విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు విమర్శించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి హవాను తగ్గించడానికి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకటస్వామి, ఈసా డైరెక్టర్ బాల, జిలాని భాష పాల్గొన్నారు.

మోహిత్‌రెడ్డిని సన్మానించిన శివాలయ ఛైర్మన్

తిరుచానూరు : తుడా నూతన ఛైర్మన్‌గా నియమితులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని యోగిమల్లవరంలోని శ్రీ పరాశరేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వేదపండితులు మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించారు. శివాలయ తీర్థప్రసాదాలను అందజేశారు.





గూడూరులో పారిశుధ్య కార్మికుల మానవహారం

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సీఐటీయూ మానవహారాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్, సూళ్లూరుపేట

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మాయాబజార్‌లోని సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి వివేకానందరోడ్డు మీదుగా టవర్‌క్లాక్ సెంటర్‌కు చేరుకున్నారు. నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా తాను సిఎం అయిన ఆరు నెలల్లోపు మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేస్తానని, సిపిఎస్ రద్దు చేస్తానని, ఒపిఎస్ అమలు చేస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్‌రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతం 18,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఈనెల 21న మోటార్ సైకిల్ ర్యాలీ, 24న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీనాథ్, సి.ఐ.టి.యు నాయకులు జోగి.శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, పామంజి మణి, బి.చంద్రయ్య, మున్సిపల్ సంఘం పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, కోశాధికారి డి.మహేంద్ర పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో.. ఆర్టీసీ బస్టాండ్‌లో మానవహారం నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, టూల్స్, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు సుంకర అల్లెయ్య, బి.పద్మనాభయ్య సిఐటియు అధ్యక్షులు కార్యదర్శులు రమణయ్య, లక్ష్మయ్య సుబ్బారావు, రామయ్య, వెంకటలక్ష్మి, శ్రీదేవి, చిన్నయ్య, బాబు, శశి, వేణు తదితరులు పాల్గొన్నారు.



సూచించండి..విమర్శలొద్దు..!

సోషల్ మీడియా ప్రచారంపై టీటీడీ ఛైర్మన్

50 రోజుల 'ఆపరేషన్'లో మూడు చిరుతలు పట్టివేత

ప్రజాశక్తి - తిరుమల

శేషాచలం అడవుల్లో తిరుమల నడకదారి సమీపంలో చిరుతలు సంచరించి ఓ చిన్నారిని బలి తీసుకోవడంతో గత కొన్ని రోజుల నుంచి భక్తుల్లో భయాందోళన నెలకొంది. ఈ నేపథ్యంలోనే టిటిడి ఫారెస్టు అధికారులు చిరుతలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను గుర్తించి బోనులు అమర్చడంతో తాజాగా తిరుమలలో మరో చిరుత బోనులో చిక్కింది. అలిపిరి నడక దారిలో లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దగ్గర అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో లక్షిత ఘటన జరిగిన రెండు రోజులకు చిక్కింది. నరసింహ స్వామి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన బోన్‌లోనే మరో చిరుత చిక్కింది. గతంలో బాలిక పై దాడి చేసిన ప్రదేశానికి సమీపంలోనే బోనులో చిరుత చిక్కడం గమనార్హం. చిన్నారి లక్షితపై చిరుత దాడి చేసి చంపేసిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం అనుమానాస్పద ప్రదేశాల్లో బోన్‌లను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా చిరుతను బంధించేందుకు మూడు ప్రాంతాల్లో బోనులను ఏర్పాటు చేశారు. మోకాలి మిట్ట, లక్షీనరసింహస్వామి ఆలయం, 35వ మలుపు వద్ద బోనులను ఏర్పాటు చేయడం జరిగింది. 50 రోజుల వ్యవధిలో చేపట్టిన 'ఆపరేషన్ చిరుత'లో మూడు చిరుతలను అధికారులు బంధించారు.

తిరుమలలో చిన్నారి లక్షితను చిరుత చంపేసిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. బాలికను చంపేసిన రెండు రోజుల్లోనే ఆ చిరుతను అటవీ అధికారులు పట్టుకున్నారు. తిరుమల కాలిబాట మార్గానికి సమీపంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. బాలికపై దాడి చేసిన ప్రదేశానికి సమీపంలోనే బోనులో చిరుత దొరికింది. బోనులో పడిన చిరుత ఆడదిగా అధికారులు గుర్తించారు. ఆ చిరుత చిక్కిన ప్రదేశానికి దగ్గరలోనే మరో చిరుత చిక్కడం గమనార్హం. చిరుతను ఎస్వీ జూ పార్క్ తరలించనున్నట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

సీసీ కెమెరాలతో నిఘా : టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

శేషాచల అడవుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా వన్య మగాల కదలికలను ఎప్పటికప్పుడు కనిపెట్టి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి అన్నమయ్య సర్కిల్లోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులులు చిరుతలు వంటి వన్యమగాల వ్యవహార శైలిపై నిపుణులతో చర్చించామన్నారు. 15 సంవత్సరాల పైబడిన వారిపై అవి దాడి చేయబోవని తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా ఇప్పటికే అనేక చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, టపాకాయలు వంటి శబ్దాలు వినిపించేలా చర్యలు తీసుకున్నామని, నడకదారి మార్గంలో ఇరుపక్కల ఫ్లడ్‌లైట్లు కాంతులను వెదజల్లేలా ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు చిరుతపులులను బంధించామని, ఒక దానిని పరిశీలించి అడవుల్లో విడిచి పెట్టామని, మరో రెండిటిని జూ పార్కులో నిపుణుల పర్యవేక్షణలో ఉంచామని, వాటికి సంబంధించిన పలు పరీక్షలు నిర్వహించామని, ఫారెస్ట్ అధికారులు, అందుకు సంబంధించిన అధికారుల సూచనలు సలహాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కొన్ని వేల సంవత్సరాల నుంచే తిరుమలకు నడక మార్గం ఉందని, అక్కడ ఎలాంటి కంచె ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. రిస్క్ జోన్ అనేది రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా పరిధిలో ఉందన్నారు. అక్కడ కంచే ఏర్పాటు విషయమై ఫారెస్ట్ అధికారులకు విన్నవించామన్నారు, వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే 15 సంవత్సరాలు లోపు పిల్లలు ఉన్న వారిని మధ్యాహ్నం రెండు గంటల లోపు వరకు మాత్రమే అనుమతిస్తున్నామన్నారు. భక్తుల్లో కాస్త భయాన్ని తొలగించే ధైర్యాన్ని ఇచ్చేందుకే తోడుగా కర్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇది పులుల నుంచి రక్షణ కల్పించక పోయిన భక్తులకు ధైర్యాన్ని కలిగిస్తుందన్నారు. కానీ దీనిపైన సోషల్ మీడియాలో ఎగతాళి చేయడం సరైనది కాదని హితవు పలికారు. వన్య మగాల దాడులు బాధాకరమని, వాటి నుంచి భక్తులను కాపాడేందుకు సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ, ఎద్దేవా చేయడం మంచి పరిణామం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ టిటిడి కి సహకరించి భక్తులకు రక్షణ కల్పించేందుకు సహకరించాలన్నారు.



టిటిడి ఛైర్మన్ సమక్షంలో పట్టుబడిన చిరుతను జూపార్కుకు తరలిస్తూ...

పులుల దాడి వెనుక గుట్టు విప్పాలి

ఎర్రస్మగ్లర్ల వ్యవహారం తేల్చాలి : ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుమలలో చిరుత పులుల దాడుల వెనుక మర్మాన్ని అధికారులు వెల్లడించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తారు. మూడు రోజుల క్రితం ఆరేళ్ళ బాలికను పొట్టన పెట్టుకున్న పులి బోనులో చిక్కిందని అధికారులు చెప్పడంలో నిజం లేదన్నారు. శేషాచలం అడవుల్లో ఎర్ర చందనం స్మగ్లర్లు పేలుళ్ల సష్టించి పులులను భయ పెట్టడం వల్లనే అవి ప్రజల మధ్యకు వస్తున్నాయన్న ఆరోపణలపై అధికారులు నోరు విప్పాలని డిమాండ్ చేశారు. స్మగ్లర్ల వెనుక అధికార పార్టీకి చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారుల హస్తం ఉన్నందు వల్లే అధికారులు ఎవరూ మాట్లాడటం లేదని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి, అటవీశాఖ అధికారులు ఈ వ్యవహారంపై నిజాలు మాట్లాడటానికి భయపడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జోక్యం చేసుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు.

స్మగ్లర్ల అలజడితోనే చిరుతలు : బిజెపి

శేషాచలం అడవుల్లో మాత్రమే దొరికే ఎర్రచందనం అక్రమ రవాణాలో అధికార పార్టీ నాయకులకు వాటాలు అందుతున్నాయని, అడవిలో వందల వేల సంఖ్యలో స్మగ్లర్లు ఉన్నారని పర్యవసానమే అడవిలో ఉండాల్సిన మగజాతులు బాహ్య ప్రపంచంలోకి వచ్చి దాడులకు తెగబడుతూ ప్రాణ నష్టం కలిగిస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిటిడి, అటవీ శాఖ అధికారులు మధ్య సమన్వయం కొరవడిందని, దీని పర్యవసానమే భక్తులపై చిరుతలు దాడి చేస్తున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఓవైపు చిరుతల సంచారంతో శ్రీవారి భక్తులు బిక్కుబిక్కుమంటూ శాశ్వత పరిష్కారం కోసం ఎదురు చూస్తుంటే, చేతికి కర్ర కూడా ఓ పరిష్కారమే అనడం ఎంతవరకు సమంజసమో టీటీడీ ఆలోచించుకోవాలన్నారు.

చేతి కర్రిచ్చి చేతులు దులుపుకున్నారు

శ్రీకాళహస్తి : ఎన్నడూ లేని విధంగా తిరుమల నడక దారుల్లో చిరుతలు సంచరిస్తున్నాయని, చిన్నారులపై దాడులు చేస్తున్నాయని జనసేన జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ విమర్శించారు. కేంద్ర అటవీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నారి లక్షిత మృతి బాధాకరమని, టిటిడినే బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎనిమిది మంది ఎస్ఐలకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న ఎనిమిది మంది ఎస్ఐలకు సీఐలుగా పదోన్నతి కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 41 మంది ఎస్ఐలను సిఐలుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐలుగా పదోన్నతి పొందినవారు తిరుపతి స్పెషల్ బ్రాంచ్ లో పని చేస్తున్న ఎస్ఐ డి.గోపి, శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎం .తిమ్మయ్య, శ్రీ సిటీలో పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎన్ ప్రవీణ్ కుమార్, నాగలాపురం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ హనుమంతప్ప, చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ వంశీధర్, బి ఎన్ కండ్రిగ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎం మంజునాథ్ రెడ్డి, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఆర్ వినోద్ కుమార్, భాకరాపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న జి ప్రకాష్ కుమార్ ఉన్నారు. వీరు రెండు మూడు రోజుల్లో కర్నూల్ డిఐజి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు.











యువ ఓటర్ల నమోదు పూర్తవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎన్నికల కమిషన్ రేషియో ప్రకారం యువ ఓటర్ల నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. బిఎల్ఓలు తమ విధుల్లో అధిక ప్రాధాన్యత ఎన్నికల విధులకు ఇవ్వాలని, ఈనెల 21 లోపు ప్రత్యేక ఓటర్ల సవరణ, సర్వే పూర్తి చేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఇఆర్ఓ, ఎఇఆర్ఓలతో ప్రత్యేక ఓటర్ల సవరణ-2024పై నాలుగోసారి సమావేశమయ్యారు. జిల్లాల్లో ఏడు నియోజకవర్గాల్లో ఆన్‌లైన్ నమోదు ప్రకారం 6,68,526 గృహాలకు గాను 4,92,681 కుటుంబాలకు సర్వే పూర్తయ్యిందన్నారు. రాతపూర్వకంగా అందించిన ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. యాప్ పనిచేయడం లేదని సాకులు వద్దని, తప్పనిసరిగా మాన్యువల్‌గా ఫామ్స్ సేకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు కాలేజీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి జిల్లాలో తేడా ఉన్న 0.8 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ హరిత, డిఆర్ఓ కోదండ రామిరెడ్డి, ఇఆర్ఓలు కిరణ్‌కుమార్, రామారావు, చంద్రముని, కనక నరసారెడ్డి పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో దండియాత్ర చిత్రపటం ఆవిష్కరణ

తిరుపతి టౌన్ : భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన ఘట్టాలు మన భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై వుందని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆజాదీ కా అమత్ మహోత్సవ్ లో భాగంగా గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లో దండి మార్చ్ లో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాన్ని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి, జెసి డి.కె.బాలజీ తో కలిసి ఆవిష్కరించారు. ఉప్పు సత్యాగ్రహం (దండియాత్ర) మార్చి 12 నుండి ఏప్రిల్ 6 వరకు సబర్మతి ఆశ్రమం, అహ్మదాబాద్ నుండి దండి వరకు సుమారు 385 కి.మీ. పాదయాత్ర స్వాతంత్ర్య పోరాటంలో ఒక మహా ఉద్యమమని, వాటిని భావితరాలకు తెలిసేలా చేయడం మన బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి విజయభాస్కర్ పాల్గొన్నారు.

త్వరలోనే ఆడిటోరియం ప్రారంభిస్తాం : కమిషనర్

తిరుపతి టౌన్ : స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో నిర్మిస్తున్న ఆడిటోరియం నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని త్వరలోనే ప్రారంభించి నగరవాసులకు అందుబాటులోనికి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. గురువారం ఉదయం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆడిటోరియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంలో భాగంగా స్మార్ట్ సిటీ నిధులతో పలు అభివద్ధి పనులు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే సుమారు 40 కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో తుడా కార్యాలయం సమీపంలో 600మంది కూర్చుని కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా ఆడిటోరియం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఆర్ట్ స్టూడియో, డిజైన్ స్టూడియో ను నిర్మిస్తున్నామని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. దేవిక, ఏఈకాం ప్రతినిదులు బాలాజీ, అనిల్, తదితరులు ఉన్నారు.



'మిషన్ ఈ వేస్ట్'ప్రారంభం

ప్రజాశక్తి తిరుపతి సిటీ



ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణ, రీసైక్లింగ్‌లో దేశంలో తొలిసారిగా మిషన్ ఈవేస్ట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి మల్టీ బ్రాండ్ మొబైల్స్ రిటైల్ చైన్ సెలెక్ట్ మొబైల్స్ శ్రీకారం చుట్టింది. స్థానిక అన్నమయ్య సర్కిల్ లోని సెలెక్ట్ షోరూమ్ వద్ద జరిగిన కార్యక్రమానికి టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ వేస్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా సెలెక్ట్, సెల్కాన్ మొబైల్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, ఎలక్ట్రానిక్ వేస్ట్ లను ఈ వేస్ట్ లో వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సెలెక్ట్ మొబైల్స్ సిఎండి వై.గురు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పెరుగుతున్న ఎలక్ట్రానిక్స్ వినియోగం ద్వారా పర్యావరణం ఆరోగ్యం పై ఈ వేస్ట్ ప్రభావం చాలా తీవ్రంగా ఉందన్నారు. ఈ వేస్ట్ గాలి నీరు మట్టిని కలుషితం చేస్తున్నాయని, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది అన్నారు. దీన్ని దష్టిలో ఉంచుకొని సెలెక్ట్ మొబైల్స్ మిషన్ ఈ వేస్ట్ కు శ్రీకారం చుట్టిందన్నారు. పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువును సెలెక్ట్ రిటర్న్ స్టోర్ తీసుకువస్తే, కస్టమర్లకు 10వేల వరకు డిస్కౌంట్ పోను అందుకోవచ్చు. షోరూమ్ వద్ద ఈ వేస్ట్ బిన్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

విద్యార్థులకు ఐరన్ మాత్రల పంపిణీ



ప్రజాశక్తి -దొరవారిసత్రం: ప్రభుత్వం తలపెట్టిన అనీమియా ముక్తిభారత్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత నిర్మూలనకై అందరికీ ఐరన్‌ఫోలిక్ యాసిడ్ మాత్రల ద్వారా హిమోగ్లోబిన్ శాతం వద్ధి చెందే కార్యక్రమం తలపెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగానే విఫ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి కళాశాల విద్యార్థుల వరకు ఐరన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ చేశారు. గురువారం ఎంజేపీ గురుకుల కళాశాలలో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ పిల్లలకు భోజనానంతరం మాత్రలు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీసిటీ ఆర్థిక సాయం



ప్రజాశక్తి-సత్యవేడు: రాచపాలెం గ్రామానికి చెందిన వేలు కుటుంబానికి శ్రీసిటిచే ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా గురువారం ఆర్థిక సహాయం అందించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వేలు ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. దీంతో స్పందించిన శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి బాధిత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పెద్దఈటిపాకం సర్పంచ్ రూబెన్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: రానున్న ఎన్నికల్లో అల్లర్లు సష్టిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ టి.డి.యశ్వంత్ సూచించారు. గురువారం యర్రావారిపాలంలో టిడిపి, వైసిపి తదితర రాజకీయ నాయకులతో పోలీస్ స్టేషన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకులు ఎవరైనా ఎన్నికల ప్రచార సమయంలో అల్లర్లు సష్టించి ప్రజలకు శాంతి భద్రతలకు భంగం కలిగించినా.. చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కూలిన ఇంటి గోడలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రామకష్ణాపురం పంచాయతీ సదాశివ ఎస్టీ కాలనీలో శివయ్య, సుబ్రహ్మణ్యం, లింగయ్య, ధనమ్మ, పద్మలకు చెందిన ఇంటి గోడలు కొంతవరకు కూలిపోయాయి. గురువారం రామకష్ణాపురం గ్రామ సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి, వైస్ సర్పంచ్ పద్మ బాధితులను పరామర్శించారు. మంత్రి ఆర్‌కే రోజా దష్టికి తీసుకెళ్లి సాయం చేస్తామని తెలిపారు.

రైతు ఉత్పత్తిదారుల కంపెనీ బలోపేతం

ప్రజాశక్తి-సత్యవేడు: నిర్మాణాత్మక సంస్థల ద్వారానే రైతు ఉత్పత్తిదారుల కంపెనీ బలోపేతం అవుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సత్యవేడులోనిపల్లపు వీధిలో జాతీయ వ్యవసాయ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మరియామార్గరెట్ ఆధ్వర్యంలో సత్యవేడు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ సలహా సంఘం ఛైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంఈవో ఉష తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్థిరమైన వనరుల వినియోగంతో వ్యవసాయ ఉత్పత్తులను పెంచవచ్చన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడానికి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సత్యవేడు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సీఈవో ప్రీతి, అకౌంటెంట్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటెన్షిప్ కీలకం



ప్రజాశక్తి-బాలాయపల్లి: బీటెక్ విద్యార్థులకు ఇంటెన్షిప్ కీలకమని తహశీల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఎన్.బి.కె ఇంజినీరింగ్ కళాశాల సివిల్ బ్రాంచ్ విద్యార్థులకు ఇంటెన్షిప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ట్రైనింగ్ ఫీల్డ్ చాలా కీలకమన్నారు. పై తరగతులకు వెళ్లాలన్నా.. ఇంటెన్షిప్ తప్పనిసరిగా చేసి ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణ, సర్వీస్ శరత్, డిప్యూటీ తహశీల్దార్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-క్యాంపస్: వెంకటగిరిలోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించబడును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో వెంకటగిరిలోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో పదో తరగతి పాస్/ఫెయిల్ నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత సాధించిన యువతీ, యువకులకు 18వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నారు. జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన 14 బహుళ జాతీయ కంపెనీలలో దాదాపు 800 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించబడును. ఈ జాబ్ మేళాలో అర్హత సాధించిన యువతీ యువకులకు నెలకు కనీస జీతం రూ.13 వేలు నుంచి రూ.30 వేల వరకు వివిధ రకాల కంపెనీలలో ఉద్యోగ నియామకాలు కల్పించబడును. హాజరయ్యే యువతీ,యువకులు ఆధార్ కార్డ్ జిరాక్స్, 5 బయోడేటా, జిరాక్స్ సర్టిఫికేట్స్ తో తప్పని సరిగా తీసుకొని రావాలి మరిన్ని వివరాల కోసం క్రింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో తప్పనిసరిగా నమోదు చేసుకోవలెను అని జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి ఎన్ శ్యామ్ మోహన్, గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ రాణి సంయుక్తంగా తెలిపారు. వివరాల ఫోన్‌నంబరు 9491458910, 9177508279 ను సంప్రదించాలని కోరారు.

ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహాసభలకు ఆహ్వానం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఈనెల 21, 22వ తేదీన విజయవాడలోని ఇందిరా మైదానంలో జరిగే ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహాసభలకు హాజరు కావాల్సిందిగా స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఏపీఎన్జీవో నాయకులు గురువారం ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే ను శ్రీకాళహస్తీశ్వరుని కండువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా నాయకులు సి. చెంచు రత్నం యాదవ్ మాట్లాడుతూ విజయవాడలో జరిగే రాష్ట్ర మహాసభలకు తప్పక హాజరు కావాలని శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారిని కోరారు. ఈనెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం శ్రీ కాళహస్తి మార్కెట్ యార్డ్ నుంచి సాయంత్రం 5:30 నిమిషాలకు ఎన్జీవో నాయకులు అందరూ అక్కడకు చేరుకొని విజయవాడకు బయలుదేరుతారన్నారు. అనంతరం ఎమ్మెల్యే హాజరై మహాసభలకు పచ్చ జెండా ఊపి బస్సులను సాగనంపాలని ఎన్జీవో నాయకులు కోరారు. మహాసభలకు ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎన్జీవో శ్రీ కాళహస్తి తాలూకా యూనిట్ అధ్యక్షులు మరియు ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంచరత్నం, కార్యదర్శి నాగరాజు, అసోసియేట్ సభ్యులు పివి. నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు జనార్ధన్, భాస్కర్, చిరంజీవి, హరిబాబు యాదవ్ పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యులుగా ఆశావాహుల వెల్లువ

- రెండురోజుల్లో వెలువడనున్న ప్రకటన



ప్రజాశక్తి-తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి కూర్పు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. మొత్తం 24 మంది సభ్యులతో టీటీడీ పాలక మండలిని ప్రభుత్వం ప్రకటిస్తుందని పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. పాలకమండలిలో ఎమ్మెల్యేల కోటాలో పొన్నాడ సతీష్, తిప్పే స్వామి, కరణం ధర్మశ్రీలకు చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ఈ ముగ్గురి పేర్లను ఎమ్మెల్యే కోటాలో ఖరారు చేసినట్లు తెలుస్తోంది. వీరితో పాటు మేకా శేషుబాబు, ఆనంద్ రెడ్డి, సనత్ రెడ్డి, పోకల అశోక్ కుమార్‌లకు పాలకమండలిలో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు రంపచోడవరం నుంచి ఎస్టీ మహిళకు టీటీడీ పాలక మండలిలో అవకాశం దక్కనుంది. ఈ కోటాలో దాట్ల రమణమ్మ పేరును ఖరారు చేసే అవకాశం ఉంది.మహారాష్ట్ర నుంచి అమూల్ కాలే, మిలింధర్, సౌరబ్ పేర్లు జాబితాలో ఉండనున్నాయి. కర్ణాటక నుంచి దేశ్‌పాండే, విశ్వనాథ్‌లకు చోటు దక్కనుంది. తమిళనాడు నుంచి తిరుపూర్ బాల పేరు పాలక మండలిలో ఉండొచ్చని చెబుతున్నారు. తెలంగాణ నుంచి రామేశ్వరరావు కుటుంబం నుంచి ఒకరికి అవకాశం దక్కుతుందని చెబుతున్నారు.

నకిలీ పత్రాలతో భూకబ్జాకు తెగబడుతున్నారు



తిరుపతి(మంగళం): తమకు అనాదిగా వచ్చిన ఆస్తిని నకిలీ పత్రాలు సష్టించి కాజేయాలని చూస్తున్నారని రామచంద్రాపురం మండలం బలిజపల్లి, పి.వి.పురం పంచాయతీ సంజయరాయపురం నివాసి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పివిపురం పంచాయతీ సంజయరాయపురం గ్రామ లెక్క దాఖలా సర్వేనెంబర్ 1/7లో గల రెండు ఎకరాల 10 సెంట్లు భూమి తన తండ్రి ఎం.రామయ్య తల్లి చంద్రగిరి కష్ణమ్మకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే సదరు భూమిని రామచంద్రపురం మండలం రామాపురానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి అలియాస్ చిన్నా, రమేష్ కొందరు వ్యక్తులతో కలిసి 16వ తేదీ గడ్డపారతో స్థలంలోకి ప్రవేశించి హతమార్చుతామని వెంటనే స్థలాన్ని ఖాళీ చేయాలని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. వారి దాడిని ఎదుర్కొని పోలీస్ స్టేషన్‌లోనూ, తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులైన కబ్జాదారుల నుండి తమ పొలాన్ని కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మమ్మ, హరి, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి: టిడిపి




ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో గత 20రోజులుగా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఈఎల్ఆర్ పేరుతో సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయడంపై టిడిపి నాయకులు మండిపడ్డారు. 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిచి విద్యుత్ సరఫరా సక్రమంగా చేయక పోవడం. అధికార వైఎస్ఆర్ పార్టీ అసమర్ధ పాలనకు నిలువుటద్దంగా నిలోస్తోందని గురువారం నిరసన తెలిపారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో కరెంటు తీసివేయడం వల్ల వినియోగ దారులు చాలా సమస్యలకు గురవుతున్నారని వాపోయారు. ఈ విషయమై విద్యుత్ ఏఈని వివరణ కోరగా తమ సబ్‌స్టేషన్ పరిధిలో సరిపడా సిబ్బంది లేరని, రెండేళ్లుగా ప్రభుత్వం వారు బిల్లులు చెల్లించని కారణంగా కాంట్రాక్టు పనులు ఆగిపోయాయని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు ఎం.సుధాకర్‌నాయుడు, జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్ టి.కన్నయ్యనాయుడు, శ్రీనివాసులు, ధనంజయయాదవ్, రమణయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో ముగిసిన జాతీయ సదస్సు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ' డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ', ఎస్విసిఈ సంయుక్త ఆధ్వర్యంలో ' మెకానికల్- ఏరోస్పేస్ ఇంజినీరింగ్ కోసం సంకలిత తయారీలో(ఆడిటివ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్), ఇటీవల పురోగతులు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐఐటి ఖరగ్పూర్ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ వి. వాసుదేవరావు, రిసోర్స్ పర్సన్ గా డిఆర్డిఓ బెంగళూరు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.రామ్ ప్రభు, అమరరాజా బ్యాటరీస్ అసిస్టెంట్ మేనేజర్ డాక్టర్ డి. శ్రీధర్ నాయుడు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ పి. వెంకటరామయ్య, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ మామిళ్ళ రవిశంకర్, వేలూరు విఐటి ప్రొఫెసర్ డాక్టర్ రాజలక్ష్మి, పాల్గొని విద్యార్థులకు ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ అంశాన్ని వివరించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ను విస్తరించడానికి ఈ సదస్సు ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ అప్లికేషన్లు పరిశోధకులకు, అధ్యాపకులకు పరిశ్రమల ఉత్పత్తిదారుల మధ్య పరస్పర సహకారానికి అవకాశం ఏర్పరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ డి హెచ్ డాక్టర్ సి.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజల్లో పేరు తెచ్చుకుని తుడా ఛైర్మన్ గా నియమింపబడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి గురువారం మంగళం పరిధిలోని రణధీరపురం, సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీల ఇన్ చార్జిలు పీఎం లక్ష్మీనారాయణ, వసంతు అశోక్ కుమార్ రెడ్డి, రణధరపురం వైసిపి పార్టీ అధ్యక్షులు షేక్ రజాక్, సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ వైసీపీ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసింలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రణధరపురం, సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీల వార్డు సభ్యులు మురుగేష్, సతీష్, మురళి, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లెలనాగరాజు, కయ్యాల భాస్కర్ యాదవ్, సురేంద్ర రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మణి, సుధాకర్ రెడ్డి, దేవరాజులు, మునికష్ణ, వాసు, రాజేష్ పాల్గొన్నారు.

అక్రమాలపై విచారించాలి

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండలంలో ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నారని.. అక్రమాలను నిగ్గు తేల్చాలని సీపీఎం రమేష్ మండిపట్టారు. అధికార యంత్రాంగం కూలీల కడుపు కొట్టి చేసిన పనులకు మస్టర్ వేయకపోవడం దారుణమన్నారు. ఆంబాకం పంచాయతీలో మొత్తం 35 గ్రూపులు ఉన్నాయని.. ఇక్కడ పనుల్లో అవినీతి జరుగుతోందని తెలిపారు. ఆంబాకం పంచాయతీలో పేద ప్రజలు ఉపాధి కోల్పోవడం అన్యాయమన్నారు. సామాజిక తనిఖీ సక్రమంగా నిర్వహించి అవినీతి సొమ్మును బయటపెట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రయ్య, లక్ష్మమ్మ, సుశీల, కృష్టయ్య తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE Xth Addl. District Judge: Tirupati

I.A.No. 135/2022, O.S.No.70/2022

Y.Balakrishna ...Petitioner/Plaintiff

Vs

Y.Koteswar Rao ...Respondent/Defendant

Notice and Summon to Defendant/ Respondent

Y.Keteswar Rao s/o Late Yaram Chengarayulu, D.No.19-8-115/2, Hathiramji Colony, Bairagi patteda, Tirupati Town & District.

You are hereby required to appear in the court on 08.09.2023 at 10.30 AM in person or by pleader duly instructed and able to answer all the moterial questions related to the above **I.A.No.135 of 2022** and the suit in **O.S.No.70 of 2022** and in default of your appearance on the aforesaid day, the issue will be settled and the petitions/suit heard and determined in your absence.

Pulikonda Balaji
ADVOCATE FOR PETITIONER/PLAINTIFF
Tirupati. Cell: 9440419362

In The Court of the 10th Additional District Judge: Tirupati

O.E.P.No: 65/2019,
O.S.No. 49/2010

Vooka Vijaya Kumar ...D.Hr

V/s

B.Satyanarayana ...J.Dr

Notice to J.Dr

B.Satyanarayana, S/o B.Rachaiah, D.No.542, Tilak Road, Tirupati.

Please take Notice that the D.Hr filed the above petition to bring the property for sale and same stands posted to 25.08.2023 for your appearance. If you fail to appear in person or through an advocate and file your objections if any on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of the Additional Senior Civil Judge: Tirupati

E.A.No.274/2022 in E.P.No.79/2010

G.Sreeramulu ...Petitioner

V/s

K.Munaswamy (died) and others ...Respondents

Notice to Respondent No:6

R6) Bullet Naidu @ P.Venkatarathnam S/o Siddaiah, D.No: 20-5-685, Sanjay Gandhi Colony, Tirupati.

Please take Notice that the petitioner filed the above petition under order 21, rule 97 CPC and it stands posted to 06.09.2023 for your appearance. If you fail to appear in person or through an advocate and file your objections if any on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO. 107 / 2021

షేక్ సుభాన్ సాహెబ్ ....వాది

Vs

ఐతా హరి ప్రసాద్ ....ప్రతివాది

టు, ఐతా హరి ప్రసాద్,
తండ్రి వన్నూరు శెట్టి,
బి.సి.హాస్టల్ దగ్గర, చింతవరం గ్రామం,
చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.

నోటీసు

పై నెంబరు దావాలో వాది మీపై దావా దాఖలు చేసియున్నారు. పైదావాలో మీ యొక్క నోటీసు నిమిత్తం తేది.08-09-2023న వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టునందు ఉదయం గం॥10.30 ని.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసింది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
పి. గోపాల్ రెడ్డి, బి.కాం, బి.ఎల్.,
పి. నరేంద్ర, బి.ఎస్.సి, ఎల్.ఎల్.బి.,
వాది తరపున న్యాయవాదులు, గూడూరు.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati

E.A.No.275/2022 in E.P.No.79/2010

G.Sreeramulu ...Petitioner

V/s

K.Munaswamy (died) and others ...Respondents

Notice to Respondent No:6

R6) Bullet Naidu @ P.Venkatarathnam S/o Siddaiah, D.No: 20-5-685, Sanjay Gandhi Colony, Tirupati.

Please take Notice that the petitioner filed the above petition to stay to the proceedings of the EP and it stands posted to 06.09.2023 for your appearance. If you fail to appear in person or through an advocate and file your objections if any on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of the 1st Additional Junior Civil Judge: Tirupati

I.A.No.907/2022, O.S.No.600/2016

G.S.Absul Salam (Died) and others ...Petitioners

V/s

S.Akbar Basha ...Respondent

Notice to Respondent

S.Akbar Basha S/o S.Mahaboob Saheb, D.No: 20-2-608, 609, Korlagunta, Maruthi Nagar, Tirupati

Please take Notice that the petitioners filed the above petition under Section 5 Limitation act and it stands posted to 20.09.2023 for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of the 1st Additional Junior Civil Judge: Tirupati

I.A.No.908/2022, O.S.No.600/2016

G.S.Absul Salam (Died) and others ...Petitioners

V/s

S.Akbar Basha ...Respondent

Notice to Respondent

S.Akbar Basha S/o S.Mahaboob Saheb, D.No: 20-2-608, 609, Korlagunta, Maruthi Nagar, Tirupati

Please take Notice that the petitioners filed the above petition under Section 22, rule 9 of CPC and it stands posted to 20.09.2023 for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

S.O.P. No. 147 / 2023

In the matter of the estable of
The Decreased siddareddy Janardhan Reddy,
Son of Chenchurami Reddy,
Resident of Varadanagar, Gudur Town,
1. Siddareddy Indrasenamma @ Indrasena Reddy, Wife of Late Janardhan Reddy, Hindu, Property Holder, aged about 71 Years
2. Siddareddy Venkata Sudheer Reddy Son of Late Janardhan Reddy, Hindu Property Holder, aged about 53 Years Both are residing at D.No. 15/329, Varadanagar, Gudur Town, Nellore District. ......Petitioners

Vs

Nill ....Respondent

పై నెంబరున పిటిషనర్లు లేట్ సిద్దారెడ్డి జనార్ధన్‌రెడ్డి గారి ఎస్టేటును గురించి తనకు రావలసిన అడపాల శ్రీనివాసులు రెడ్డి తేది.14-11-2019న ప్రొనోటు బాకీని రాబట్టుట కొరకు తమ పేర్లతో వారసత్వ సర్టిఫికేటును మంజూరు చేయమని పై కోర్టు వారిని కోరియున్నారు. సదరు పిటిషను గురించి విచారన కొరకు తేది. 30-08-2023 నాడు వాయిదా వేసియున్నారు. కావున యిందు విషయమై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల సదరు తేది నాడు పై కోర్టు వారి యెదుట తెలుపుకోనవలసినది. లేనిచో కేసులో తదుపరి నిర్ణయం తీసుకొనబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
ఎన్. వెంగళరెడ్డి,
అడ్వకేట్, గూడూరు, సెల్ : 9849609176

In The Court of the 1st Additional Junior Civil Judge: Tirupati

I.A.No.909/2022, O.S.No.600/2016

G.S.Absul Salam (Died) and others ...Petitioners

V/s

S.Akbar Basha ...Respondent

Notice to Respondent

S.Akbar Basha S/o S.Mahaboob Saheb, D.No: 20-2-608, 609, Korlagunta, Maruthi Nagar, Tirupati

Please take Notice that the petitioners filed the above petition under order 22, rule 3 of CPC and it stands posted to 20.09.2023 for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of the 10th Additional District Judge: Tirupati

O.S.No.73/2022

V.Kavitha and another ...Plaintiffs

V/s

Vunnam Subbarama Naidu and Others ...Defendants

Suit Summons to Defendant No: 3

D3) Y.Mohanamma W/o Y.Munaswamy Naidu, D.No: 20-7-27/101, 1st Floor, Vasavisri Towers, Srinivasmarg, D.B.R.Hospital Road, Maruthi Nagar, Korlagunta, Tirupati, Tirupati District.

Please take Notice that the plaintiff filed the above suit for partition and it stands posted to 06.09.2023 for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of the 10th Additional District Judge: Tirupati

I.A.No.147/2022 in O.S.No.73/2022

V.Kavitha and another ...Petitioners/Plaintiffs

V/s

Vunnam Subbarama Naidu and Others ...Respondents/Defendants

Notice to Respondent No: 3

D3) Y.Mohanamma W/o Y.Munaswamy Naidu, D.No: 20-7-27/ 101, 1st Floor, Vasavisri Towers, Srinivasmarg, D.B.R.Hospital Road, Maruthi Nagar, Korlagunta, Tirupati, Tirupati District.

Please take Notice that the petitioners filed the above petition under order 39, rule 1 and 2 of CPC and it stands posted to 06.09.2023 for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

ఆక్షేపణ నోటీసు

తిరుపతి జిల్లా, గూడూరు మండలం, గూడూరు టౌన్‌లో చేరిన కోనేటిమిట్ట, డోర్ నెం.14/56 నందు నివాసం ఉంటున్న గుమ్మడి సుధాకర్ కుమారుడు గుమ్మడి శశిధర్ అను నా క్లయింట్ యావన్మందికి తెలియజేయడమేమనగా,
నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో 20 అంకణముల ఇంటిని లేట్ తిరుమలశెట్టి కృష్ణయ్య కుమారుడు తిరుమలశెట్టి నారాయణ వద్ద కొనుగోలు చేయదలచివున్నాడు. ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గాని, నాక్లయింట్‌కి గాని తెలియజేయవలసినది.

షెడ్యూలు

తిరుపతి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా –గూడూరు సబ్ –రిజిస్ట్రేషన్ పరిధిలో చేరిన గూడూరు మండలం, గూడూరు మునిసిపాలిటీ ఏరియా, తూర్పు గూడూరు గ్రామం, సర్వే నెం.1752/1సి1బిరు, వార్డు నెం. 15రు, ఐ.సి.యస్.రోడ్డు, వరదానగర్ ఏరియా, డోరు నెం.340 –1రు అసెస్‌మెంట్ నెం.1029001530రుగా కలిగిన యంటిసి కట్టుబడి గల మిద్దె ఇల్లు, ఖాళీ స్థలము గల ఆస్తిలో ఫ్లై ఓవర్ కొరకు ప్రభుత్వము వారు అక్వైర్ చేసినది పోను మిలిగిన 71 అంకణములా 67 చదరపు అడుగులు స్థలములో తిరుమలశెట్టి నారాయణకు సెటిల్‌మెంట్ చేసిన 40 అంకణములు లేక 320 చదరపు గజములు స్థలమున్నూ, సదరు స్థలములో నిర్మించి ఉన్న యంటిసి కట్టుబడి గల మిద్దె ఇల్లు, ఖాళీ స్థలము వగైరాలకు హద్దులు :
తూర్పు : నా తాలూకు (యల్లాప్రగడ సత్యనారాయణ రావు) ఖాళీ స్థలము
దక్షిణం : ఈ ఆస్థి తాలూకు ప్రహరీగోడ వెంబడి జయరాం వాసు గారి స్థలము
పడమర : ఐ.సి.యస్.రోడ్డు
ఉత్తరం : నా తాలూకు (యల్లాప్రగడ సత్యనారాయణ రావు) ఖాళీ స్థలము

ఇట్లు,
పి. గోపాల్ రెడ్డి, బి.కాం, బి.ఎల్.,
అడ్వొకేట్, గూడూరు.